GREATER HYDERABAD
సాక్షి
గురువారం 24-8-2017
24|7 హైదరాబాద్

ఓం గణేశాయనమః

మట్టికి పట్టం

గ్రేటర్‌లో పెరిగిన పర్యావరణ స్పృహ

నవరాత్రులకు నగరం ముస్తాబు

- కొనుగోళ్లతో సందడే సందడి
- మట్టి విగ్రహాలకే సిటీజనుల జై...
- జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, పీసీబీ ఆధ్వర్యంలో రెండు లక్షల మట్టి విగ్రహాల పంపిణీ
- పంథా మార్చిన కాలనీ సంఘాలు.. మట్టి గణపతుల ప్రతిష్ఠకే మొగ్గు
- పాఠశాలలు, కళాశాలల్లోనూ విస్తృత ప్రచారం..
- సిద్ధమైన ఖైరతాబాద్ గణేశుడు...
- గ్రేటర్ నలుచెరుగులా పదిహేను నిమజ్జన కొలనులు
- నిమజ్జన ఏర్పాట్లపై మేయర్ సమీక్ష
- వన్నె తరగని ధూల్‌పేట్ విగ్రహాలు
- భారీ విగ్రహాలకు మహా క్రేజ్
- జీఎస్టీ ప్రభావంతో పెరిగిన ధరలు
- ఉత్సవాల నేపథ్యంలో పోలీసుల డేగకన్ను
- పలుచోట్ల వాచ్‌టవర్లు, పెట్రోలింగ్
- రంగంలోకి కేంద్ర, రాష్ట్ర, సిటీ బలగాలు

మట్టి గణపతికి జై అంటున్నారు సిటీజనులు. పర్యావరణ హితమైన విగ్రహాలనే పూజించాలని భావిస్తున్నారు. పర్యావరణ స్పృహ పెరగడం... ప్రభుత్వం, వివిధ సంస్థల విస్తృత ప్రచారం వల్ల నగరవాసులు ఈసారి ఎక్కువ మంది మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు మొగ్గు చూపుతున్నారు. నగరవ్యాప్తంగా దాదాపు 60 వేల విగ్రహాలు ప్రతిష్టించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా..వీటిలో 25 నుంచి 30 వేల వరకు మట్టి విగ్రహాలు ఉండే అవకాశం ఉంది.

– సాక్షి, సిటీబ్యూరో

- కథనాలు, చిత్రాలు సెంటర్‌స్ప్రెడ్‌లో...



పద్మారావునగర్‌లో 'ఎకో ఫ్రెండ్లీ గణేశ్' కార్యక్రమంలో చిట్టి మట్టి గణపతులు తయారు చేసిన పాఠశాల చిన్నారులు

ఫొటో: పి.మోహనాచారి

చూడముచ్చటగా..

సాక్షి, సిటీబ్యూరో: భెల్‌లోని బీవీబీ స్కూల్ విద్యార్థులు బుధవారం మట్టి వినాయకుడి విగ్రహాలు తయారుచేసి సందడి చేశారు. తాము సేకరించి తెచ్చిన మట్టితో విగ్రహాలను చూడముచ్చటగా తయారు చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ఇందులో భాగంగా మట్టి వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.



మట్టి గణపతులనే పూజిద్దాం



విగ్రహాలు పంపిణీ చేస్తున్న ప్రెస్‌క్లబ్ సెక్రెటరీ విజయ్ కుమార్ రెడ్డి, చిత్రంలో అధ్యక్షుడు రాజమౌళిచారి

పంజగుట్ట: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ఇందులో భాగంగా మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించాలని ప్రెస్‌క్లబ్ పాలకవర్గం సూచించింది. బుధవారం ప్రెస్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్‌లో క్లబ్ అధ్యక్షులు రాజమౌళి చారి, ప్రధానకార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డిలు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు పర్యావరణానికి హానికరమన్నారు.



మట్టి వినాయక విగ్రహాలతో హ్యుండయ్ మోటార్స్ సిబ్బంది

మట్టి ప్రతిమల పంపిణీ

సాక్షి, సిటీబ్యూరో: విదేశీకార్ల సంస్థ 'హ్యుండయ్ మోటార్స్' పర్యావరణ పరిరక్షణలో భాగంగా హైదరాబాద్‌లోని తమ సంస్థలో పని చేస్తున్న సుమారు 800 మంది ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసింది. కాలుష్య నివారణ కోసం తమవంతు సహకారం అందజేయనున్నట్లు ప్రకటించింది.

శిల్పారామంలో సిద్ధం..

మాదాపూర్ : మాదాపూర్‌లోని శిల్పారామంలో చిత్రకారుడు జి. సుధాకర్ మదనపల్లి నుంచి మట్టిని తీసుకొచ్చి ఒక అడుగు విగ్రహం నుండి ఏడడుగుల వినాయక విగ్రహాలను వివిధ రూపాలలో తయారు చేసి అందిస్తున్నాడు. గతంలో కంటే ఈ ఏడాది మట్టి విగ్రహాలకు ఆదరణ ఎక్కువగా ఉందన్నారు. మట్టి విగ్రహాలు కావాల్సి వస్తే 9652469539 నెంబరుకు ఫోన్ చేయవచ్చన్నారు.



అసెంబ్లీ సిబ్బందికి మట్టి విగ్రహాల పంపిణీ



సాక్షి, సిటీబ్యూరో: దిల్‌సుఖ్‌నగర్‌లోని లోటస్‌ల్యాప్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తాము తయారుచేసిన వినాయక మట్టి ప్రతిమలను అసెంబ్లీ సిబ్బందికి అందజేశారు. అసెంబ్లీ సెక్రటరీ డాక్టర్ సదారం, డిప్యూటీ సెక్రటరీలతో పాటు సిబ్బందికి అందజేశారు. పాఠశాల చైర్మెన్ లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



గణపతి దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

ఖైరతాబాద్: ఖైరతాబాద్ మహాగణపతి దీక్ష పోస్టర్‌ను ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి ఆవిష్కరించారు. బుధవారం మహాగణపతి వేదిక వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఆగస్టు 6వ తేదీ వరకు దీక్షలో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సింగరి సుదర్శన్, శిల్పి రాజేంద్రన్, మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫీ విత్ ఎకోగణేశా

మట్టి గణపతిని పూజించండి.. బంగారం గెలవండి



మట్టి వినాయక విగ్రహాల్ని పూజిద్దాం. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మట్టి గణేశునికి జేజేలు పలుకుదాం. మీ వీధిలో లేదా మీ అపార్ట్‌మెంట్‌లో లేదా మీ కాలనీలో మట్టిగణపతిని ప్రతిష్ఠించండి. 'ఆలివ్ మిఠాయి–సాక్షి' అందించే బంగారాన్ని గెలుచుకోండి. మీ ఎకోగణేశాతో సెల్ఫీ దిగి

97050 12000

వాట్సప్ నంబర్‌కు పంపండి. ఫొటోల్ని పబ్లిష్ చేస్తాం. అయితే ఫొటోల ఎంపికలో పూర్తి నిర్ణయాధికారం 'సాక్షి'దే. ఫొటోతో పాటు మీ చిరునామా, సెల్ నంబర్ పంపడం మరిచిపోకండి. గణేశ్ నిమజ్జనం తర్వాత లక్కీడిప్ ద్వారా విజేతల్ని ప్రకటించి బహుమతులు అందజేస్తాం.

మట్టి మేలు తలపెట్టవోయ్

మూసీని సుందరంగా తీర్చిదిద్దుతాం


బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రేమ్‌సింగ్ రాథోడ్, చిత్రంలో మంత్రి నాయిని నర్సింహారెడ్డి తదితరులు

కలెక్టరేట్: చరిత్రలో నిలిచిపోయేలా మూసీని సుందరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయాన్ని బుధవారం సైఫాబాద్‌లోని హైదరాబాద్ మెట్రో రైల్ భవన్‌లో ప్రారంభించారు. అనంతరం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ.... పవిత్రమైన మూసీనది సీమాంధ్ర పాలకుల హయాంలో మురికికూపంగా మారిందన్నారు. దీనిని తిరిగి పవిత్ర నదిగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మూసీ ప్రక్షాళన కోసం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారన్నారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రేమ్‌సింగ్ రాథోడ్ మాట్లాడుతూ... మూసీ సుందరీకరణతో చరిత్ర సష్టిస్తామన్నారు. టీఎస్ ఎంఐడీసీ చైర్మన్ పరియాద కష్ణమూర్తి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, క్రీడాకారిణి సైనాజైస్వాల్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

లాభాల్లో ఆర్టీసీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న సోమారపు సత్యనారాయణ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: లాభాలలో ఏ పరిశ్రమకూ ఆర్టీసీ తీసిపోదని తెలంగాణ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆర్టీసీ కళ్యాణ మండపంలో టీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో అశోక్ లేలాండ్ హై మైలేజ్ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా సోమారపు మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సును ప్రజలు ఎంచుకుంటే రద్దీ తగ్గడంతో పాటు సురక్షితంగా ఉంటుందన్నారు. గతంలో 5డిపోలలో మాత్రమే లాభాలు ఉండేవని ఇపుడు 34డిపోలు లాభాల బాటలో పయణిస్తున్నాయన్నారు. వచ్చే ఏడాది నుండి ఎన్ని నిమిషాల్లో బస్సు వస్తుందో చెప్పే టెక్నాలజీని రూపొందించనున్నామని అన్నారు. ఆర్టీసీ ఎండీ జీవి రమణారావు, అశోక్ లేలాండ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ జలాజ్‌గుప్తా, జోనల్ మేనేజర్ కె. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి


వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న హెచ్‌ఎండీఏ కమిషనర్ చిరంజీవులు

సాక్షి, సిటీబ్యూరో: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని హెచ్ఎండీఏ కమిషనర్ చిరంజీవులు పేర్కొన్నారు. వినాయకచవితి సందర్భంగా బుధవారం సిబ్బందికి మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. తార్నాకలోని హెచ్ఎండీఏ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి అరుణ కుమారి, మెంబర్ ఎస్టేట్స్ రాజేశం పాల్గొన్నారు.

గ్రేస్‌సుధీర్‌కు మదర్ థెరిస్సా అవార్డు



కాచిగూడ: మహిళల విద్యాభివృద్ధితో పాటు సమాజ సేవలో కృషి చేస్తున్న రాజా బహద్దూర్ వెంకట రామారెడ్డి మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. గ్రేస్ సుధీర్ అత్యంత ప్రతిష్టాత్మకమైన మదర్ థెరిస్సా అవార్డుకు ఎంపికయ్యారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈనెల 26న బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఈ అవార్డును అందజేయనున్నట్లు కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పి.రాజ్‌నారాయణ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం బర్కత్‌పురలోని కళాశాలలో ఆమె మాట్లాడుతూ..ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.

అనాథ బాలల బడి భూములను కాపాడండి


పోస్ట్ కార్డ్‌లను చూపుతున్న వీఎం హోమ్ విద్యార్థులు

హుడాకాంప్లెక్స్: విక్టోరియా మెమోరియల్ భూములను రాచకొండ పోలీస్ కమిషనరేట్‌కు అప్పగించవద్దని, అనాథ బాలల పాఠశాల భూములను కాపాడాలంటూ విద్యార్థులు పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టారు. సరూర్‌నగర్‌లోని వీఎం హోమ్‌కు చెందిన పది ఎకరాల భూమిని రాచకొండ కమిషనర్ కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేస్తూ విడుదల చేసిన జీవో 48ని వెంటనే రద్దు చేయాలని అనాథ విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం తెలంగాణ విద్యార్థి వేదిక ఆధ్వర్యంలో హైకోర్ట్ న్యాయమూర్తికి బడి భూములు కాపాడాలని లేఖలు రాశారు. తెలంగాణ విద్యార్థి వేదిక సభ్యులు గోపి, నవీన్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అనాథలకు ఉన్న ఏకైక విద్యాలయాన్ని నిర్వీర్యం చేయకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. వెంకటేశ్, దేవేందర్, మజీద్, పాల్గొన్నారు.

తెగిపడిన చేయిని అతికించిన వైద్యులు

బీహార్ కార్మికునికి యశోద ఆస్పత్రిలో చికిత్స



సాక్షి, సిటీబ్యూరో: ప్రమాదవశాత్తు తెగిపడిన చేయిని యశోద ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా అతికించారు. బీహార్‌కు చెందిన అఖిలేష్‌కుమార్(18) నల్లగొండ జిల్లా చౌటుప్పల్‌లోని ఓ ప్రైవేటు రబ్బర్ కంపెనీలో పని చేస్తున్నాడు. ఈనెల మూడో తేదీన ప్రమాదవశాత్తు ఆయన ఎడమ చేయి మణికట్టు వరకు తెగిపడింది. చికిత్స కోసం బాధితుడితో పాటు తెగిపడిపోయిన చేయిని వెంటనే ఐస్‌బాక్స్‌లో భద్రపరిచి ఆస్పత్రికి తీసుకొచ్చారు. డాక్టర్ శశికాంత్, డాక్టర్ దేవేందర్‌సింగ్, డాక్టర్ సునీల్, డాక్టర్ శశికిరణ్, డాక్టర్ చంద్రశేఖర్‌ల నేతృత్వంలోని వైద్య బృందం సుమారు పది గంటల పాటు శ్రమించి తెగిపడిన చేయి సహా వేళ్లను విజయవంతంగా అతికించారు. చికిత్స జరిగిన 48 గంటల్లోనే రోగి చేతి వేళ్లను కదలించినట్లు డాక్టర్ శశికాంత్ తెలిపారు. ప్రస్తుతం ఆయన కోలుకోవడంతో బుధవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.

గ్రూప్-2 అవకతవకలపై విచారణ జరపాలి


నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

గన్‌ఫౌండ్రీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్–2 పరీక్షలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, శాసనసభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. గ్రూప్–2 పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాంపల్లిలోని ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం ఎదుట బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఇటీవల ఏపీలో గ్రూప్–2 పరీక్ష నిర్వహించిన పలు కేంద్రాలలో మాస్ కాపీయింగ్ జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారుల అక్రమాలపై తర్వలో రాష్ట్రపతి, ప్రధానమంత్రికి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. శాంతియుతంగా ధర్నాకు వస్తున్న నిరుద్యోగులను అరెస్టుచేయడమేంటని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. అంతకుముందు ఏపీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి వస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులను, నిరుద్యోగులను అరెస్ట్ చేసి బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీసీ సంక్షేమసంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నిరుద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

Education

■ లెక్చరర్స్‌కు శిక్షణ: నీట్, జెఇఇ – మెయిన్స్ లెక్చరర్స్‌కు & ఐఐటి ఫౌండేషన్ టీచర్స్ & ప్రిన్స్‌పాల్స్‌కు శిక్షణ ఇవ్వబడును. బలరాం: 9885526890, facultypoint@gmail.com [H-691460]

■ SSC/Inter Pass/Fail Join Degree, BA, B.Com, B.Sc, PG (All) Open 10th/Inter one sitting PRR College, Koti. 9246162339 DSNR 9848389369. [H-785088]

SPOKEN ENGLISH

■ 30 Days Free Spoken English Course by Faculty Factory Balaram Consultancy Services facultypoint@gmail.com. 9885526890. [HA-2333]

■ English Fluency Trining & Job Interview Training 100% Assurance @ Vega's. Ph: 9248481331. Just 2900/- only. Dilsukhnagar & Nallakunta. [H-691022]

TUITIONS

■ Sai Ram Home Tuitions Offer Exp, I-XII SSC, CBSC, ICSC, Inter, Eamcet, AIEE, IIT, B.Tech, Deg Welcome M/F. Ph: 8328099273, 9247315777 [H-004]

Real Estate

BUILDING CONSTRUCTION

■ HMDA/ GHMC/ DTCP... Building Plans & Designs, Layout Permis sions, online Submissions/ Approvals, LRS Shortfalls. 9030745554. [H-693240]

FLAT FOR SALE

■ SFT 3,300/లకే VJA బందర్‌రోడ్డు దగ్గరలో తాడిగడపలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్ హౌస్, జిమ్, హోం థియేటర్, RO వాటర్, సోలార్ వాటర్ తదితర సౌకర్యాలతో 2 & 3 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధం గా కలవు. ✆ 73372 43565, 94401 20033 [B-1105]

HOUSE FOR SALE

■ Indp. Duplex హౌస్ HMDA Lay out 25L to 50L. 5 KM from ఆదిబట్ల, IT కపంపెనీస్, Nr. ORR, లోన్స్ B.భీమ్ రెడ్డి. 9700974808, 8885060742 [H-691020]

■ Indp. 2 BHK 19,90,000/- Nr. Hayath nagar Gated Comm. with all Developments Loans. HMDA LRS R.Laxma Reddy. 9290009902, 9441091936, 8019622225. [H-691027]

■ Shamirpet 2 BHK House for Sale Prajay Water. Front Rate: 18 lakhs, Plot Area 140 Sq.Yds, Builtup Area- 835, Sft. Site Visit Ph: 9505666778, 9010453456. [H-693348]

LAND FOR SALE

■ ఉచితం. వినాయక చవితి సందర్భంగా AVM వెంచర్స్ వారి సువర్ణావకాశం. Hyd. లో న్యూ ఫార్మాసిటికి దగ్గరలో 1 ఎకరం కేవలం 10 లక్షలు. ఇది తీసుకున్న వారికి 200 గ॥ ప్లాటు సైదరాబాద్ లిమిట్స్‌లో ఉచితంగా ఇవ్వబడును. 9493166709, 8897495566. [HA-2076]

PLOT FOR SALE

■ సిద్దిపేట్ జిల్లా పరిధిలో కోమరవెళ్ళి 1st కమాన్ హైవే నుండి దేవస్థానం వెళ్ళే రోడ్‌లో ప్లాటింగ్ చేసిన స్థలం సౌత్/ ఈస్ట్ ఫేస్ 2 రోడ్స్‌లో 2250 గ॥ మొత్తం అమ్మబడును. ఫోన్: 9908315760, 7702510312. [H-693934]

■ 99,000/–లకే 100 చ॥గ॥ల ఇంటి స్థలం శంషాబాద్‌కు అతి దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు డైరెక్ట్ కంపెనీ ఆఫర్. స్పాట్ రిజి॥ ఫ్రీ. సైట్ విజిట్. సంప్ర: 9949695027. [HA-6894]

■ యాదాద్రి టెంపుల్‌కి 1 KM లో DTCP అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో విత్ ఆల్ డెవలప్‌మెంట్స్ ప్లాట్లు కలవు. లాంచింగ్ ఆఫర్ 10గ్రా॥ గోల్డ్ ఫ్రీ. ఫోన్:9951662211. [H-693928]

■ ఇల్లు కట్టుకోవడానికి 150 గం॥ 1.49 వేలకే షాద్‌నగర్, మోమీన్‌పేట్, వికారాబాద్, సంగారెడ్డి, యాదగిరిగుట్ట, చౌటుప్పల్, 7 వేలకే బుకింగ్ & 7000X20 నె॥. 9542671999 [HA-5827]

■ రాజేంద్రనగర్‌కు శంషాబాద్‌కు దగ్గరలో రంగారెడ్డి జిల్లానందు లోకల్ బస్సుల 100 గ॥ 1,50,000/– మాత్రమే EMI, ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ, @ Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టార్‌బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్. Ph: 9849973149, 23739969. [HA-6892]

■ Adibatla HMDA అప్రూవ్డ్ All డెవలప్‌డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-1550]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గ॥ 1,50,000/– EMI (నెలకు 5 వేలు మాత్రమే) ఫ్రీ రిజి॥, సైట్ విజిట్ ఫ్రీ, సంప్ర: Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టార్ బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్, Ph: 8185936389, 040-40246023. [HA-6893]

■ గండి మైసమ్మ 'X' రోడ్ వద్ద, ORR లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఇంటి స్థలాలు with LP No: 0046/HMDA/ 2017. చ॥గ॥ రూ. 13,700/– లకే. బ్యాంక్ లోన్స్ & స్పాట్ రిజి॥. 9951381533. [H-691358]

■ ఇల్లు కట్టు కోవడానికి 100 గం॥ 95 వేలకే బుకింగ్ 9 వేలకే & 9000x10 నె॥ Nr. ఎయిర్ పోర్ట్ @ షాద్‌నగర్, నీయర్ సువర్ణ భూమి. ఫోన్: 9553877779 [HA-5832]

■ అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

■ 150 గ॥ 15 వేలకే, రిజి॥ & మిగత 6500x16 నె॥ వాయిదాలు, Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణ భూమి. 9505289998 [HA-5831]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/–, 8200/– మీ సొంతం. ✆ 92464 60822 [B-400]

■ N/E Corner Plot 1783 Sq.Yds. with 3 Sided 40 Ft. Road for Sale at Gandi Maisamma Before ORR Suites for Apts. Cont. 9866568999. [H-691453]

Services

FOR SALE

■ శ్రీ ఎలక్ట్రానిక్స్ LED, TV's, Laptops, Smart Phones, AC, Brand New అమ్మబడును, కొనబడును. ఫోన్: 9581957182. [H-691363]

■ ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవైనా అమ్మబడును/ కొనబడును. వివరాలకై సంప్రదించండి: 9985014638. [H-691359]

■ శ్రీ శక్తి గణపతి ఎలక్ట్రానిక్స్ LED T.V.లు మొబైల్ ఫోన్లు, A/C, ఫ్రిజ్‌లు, I ఫోన్లు, బ్రాండ్ న్యూ కొనబడును. సంప్ర: 7207607746. [HA-366]

■ శ్రీ సాయి ఎలక్ట్రానిక్స్ LED T.V లు మొబైల్ ఫోన్లు A/C, ఫ్రిజ్‌లు, i ఫోన్లు బ్రాండ్‌న్యూ కొనబడును. సంప్రదించండి. 9705490653, 7702779307. [HA-369]

SAREES

■ కంచిపట్టు, బెనారస్, ఉప్పాడ, ఏక్తా పట్టు, గద్వాల్, నారాయణపేట, కలకత్తా వర్క్ సారీస్, సూరత్ డిజైనర్ సారీస్, నైటీస్, పెట్టికోట్స్, లెగ్గింగ్స్, దుపట్టా & రేమండ్, సియారం, లెనిన్ అన్ని రకాల వస్త్రాలు మరియు చీరలు, తయారీ వ్యయం వద్ద లభిస్తాయి. Opp. మహంకాళి ఆలయం, Sec-bad. ఫోన్: 8498900930, Opp: అంజలి థియేటర్, జనరల్ బజార్. ఫోన్: 7416166752. [HA-963]

ASTROLOGY

■ బ్రహ్మనాడి 8,700 సంవత్సరాలు నాటి యోగుల భాష ఆధారంగా మీ బ్రొటనవేలు చూసి పరిష్కారాలు చెప్పబడును. ఆవుతు సోమశేఖర రెడ్డి, బసంత్‌నగర్, కాచిగూడ 'X'రోడ్. 9848372482 [HA-48324]

■ ఓం శక్తి జ్యోతిష్యం – సమ్మక్క పూజారి – ప్రేమ, పెళ్ళి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు, చెడు ప్రయోగాలు పరిష్కారం. ముఖం, చేయిచూసి జ్యోతిష్యం చెప్పును. టెంపుల్ బస్టాప్. KPHB. 9848163144. [HA-2125]

■ కేరళ మాంత్రిక జ్యోతిష్యం. మీ ఎటువంటి కఠిన సమస్యయైన 2 గంటలలో పరిష్కారం చూపబడును. స్త్రీ పురుష వశీకరణ 100% గ్యారంటీ. పండిట్ విశ్వనాధ్ భట్. 99637 51033. [V- 596944]

■ బాబా బషీర్ ఖాన్ వ్యాపారంలో నష్టం, ప్రేమ, వివాహం, విద్య, విదేశీయానం, సంతానం, ఆర్థిక సమస్యలు మొ॥ సమస్యలకై వెంటనే సంప్ర: 9989689194. [H-693865]

BEAUTY CARE

WANTED

■ Uni Sex బ్యూటీపార్లర్‌లో పని చేయుటకు (M/F) ఇద్దరు కావలెను. KPHB 7th Phase Contact: 9849395763, 9949149146 [H-616926]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ మీ బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబ డును. మరియు మీ బంగారం కొనబడు ను. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ బిజినెస్‌లో ఇన్‌వెస్ట్‌మెంట్ పెట్టాలని అనుకున్నవాళ్ళకు మంచి అవకాశం, ఖచ్చితమైన ఆదాయం, సురక్షితం సంప్రదించండి. 7799600099. [H-691073]

■ మా వ్యాపారానికి వృద్ధి కొరకు పెట్టుబడి దారులు కావలెను.ఒక ఎకరము భూమి సెక్యూరిటీగా అగ్రిమెంట్, పోస్ట్‌డెటెడ్ చెక్‌లు ఇవ్వబడును. 9948213456/ 9133558833 [H-693347]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడి సరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. సంప్ర॥ RJ ఎం॥ ప్రై॥ 95818 75105 [R-213]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9550961658. [H-693239]

■ Self Employment Training for UnEmployees & House Wives can Earn 10K to 20K per Month Balram Consultancy Services. 8977799840. [HA-2335]

■ Invest in our Business and Earn upto 15% Benefit per Month (Running 2nd year). Contact: 9705671867. [H-693680]

■ Unique life time Opportunity "Save ur Health Increase ur Lifes Pam" with wonder full Health Care product. Ph: 7993868172, 7993605976 [HA-48441]

CHITS & DEPOSITS


■ కపిల్ & శ్రీరామ్ చిట్స్ 1L-50L వరకు చిట్స్ న్యూ & వేకెంట్ చిట్స్. 5L-50L వరకు వేసిన వారికి 2000/– వర్త్ గిఫ్ట్ కలదు. & బిజినెస్, పర్సనల్ లోన్స్. 9948208005/8523823075 [H-691558]

HEALTH CARE



■ మీ ఇంట్లో మందు త్రాగుటకు బానిసై ఉన్నారా? త్రాగుట మానండి, త్రాగే వారికి తెలియకుండా మాన్పించండి. హోమియో మందు (ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు) సంప్ర: 8099380993. [HA-5830]

HOME NEEDS



PEST CONTROL

■ Reddorkyns Pest Control: కాక్రోచ్ జెల్ రూ.499/– చెదలు, ఫర్నీచర్ పౌడర్ రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనె టీగలు, దోమలు. 9989956152. [HA-48309]

PERSONAL CARE



CHANGE OF NAME

■ I, Siddaiah C S/o. Late Changala Rayulu, R/o. Sec-bad my Son Date of Birth Changed (C.S.VARAPRASAD) 14-10-2003 to 21-08-2003 [HA-48435]

■ I, Noori Ashok Kumar S/o. N. Krishna Murthy R/o. Sec-bad, my son Name Changed Noori Lakshman Sai to NOORI SRI LAKSHMANA SAI [HA-48440]

■ I, S.No. 15138887W Hav Noori Ashok Kumar, S/o. N. Krishna Murthy R/o. Sec-bad my Wife name Changed Radhika to NOORI RADHIKA [HA-48437]

■ I, Siddaiah C S/o. Late Changala Rayulu R/o. Tarband Sec-bad my Son name changed CS Raj Prasad to CS SAI PRASAD [HA-48436]

MARRIAGE SERVICES

■ Free Reg. only Few Days Local & Abroad, R.R. Reddy Marriage Bureau L.B.Nagar. Opp: Demart, New Takshsila School Line mail: mohan.voore @gmail.com 7702479512, 9650248369. [H-693860]

OLD AGE HOME

■ కల్వరి హోంకేర్ & ఓల్డేజ్‌హోం వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయడానికి వంటచేయడానికి, పిల్లల్ని చూసుకోవడానికి పనివారిని పంపగలం. 7093153555, 7032769777. [H-693622]

TOURS & TRAVELS



■ 11/9/17న కావేరి పుష్కర యాత్రతో కలిపి దక్షిణ దేశయాత్ర భవానీ, శ్రీరంగం, అరుణాచలం, కన్యా కుమారి, రామేశ్వరం, తిరుపతి 11 రో॥, 25 యా॥, రూ. 12,500/–. సంప్ర: భాస్కర్‌రావు, 9848486847 [H-693432]

Wanted

■ రియల్ ఎస్టేట్ కంపెనీలో అనుభవం ఉన్న లేడీ టెలీకాలర్స్. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, M/F కావలెను. Q: ఇంటర్ – డిగ్రీ, Sal: 8-20K, Cont: 9550621003, 9848882734. [H-693871]

■ వెంటనే కావలెను. సనత్‌నగర్‌లో D- మార్ట్ దగ్గర ఎలక్ట్రానిక్స్ కం॥లో పనిచేయుటకు హెల్పర్స్ అర్జెంట్‌గా కావలెను. జీతం: 8,000/– to 12,000/–+ ESI + PF. ఫోన్: 9550436067, 9704994918. [HA-7860]

■ ప్రముఖ కాల్‌సెంటర్‌కై M/F స్టాఫ్ కావలెను. ఆల్ ఏరియాస్. జీ: 14–20K. Q:10th-P.G., D/N. సంప్ర: 7337243721. [H-691029]

■ MNC బ్యాంక్స్ DSA & BPO లలో M/F స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. ఫోన్: 9000734626, 9951312464. [H-693238]

■ క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. ఫంక్షన్ హాల్స్ & స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు పార్ట్ టైం 270/–, ఫుల్ టైం: 550/– డైలీ స్పాట్ పేమెంట్స్ రూం+ ఫుడ్ ఫ్రీ. (కన్సల్టెన్సీ కాదు) 9154097615 [H-691074]

■ డైరెక్ట్ తెలుగు మాట్లాడే కాల్‌సెంటర్‌లకై M/F స్టాఫ్. Q:10th-P.G., జీ:10–18,000/– Exp. ఉప్పల్, KPHB, అ॥పేట్, సి॥బాద్, MP, ECIL, DSNR.:9525792337, 9912522479. [H-691410]

■ 5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600–1200/– బాయ్స్ 450–900. P/F టైం రూం+ మీల్స్ స్పాట్ పేమెంట్స్. 7997777254, 9666847563. [H-693980]

■ అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే కాల్ సెంటర్లకు M/F స్టాఫ్ LB నగర్, DSNR, ఉప్పల్, ECIL, సి॥బాద్, అ॥పేట్, KPHB, మె॥పట్నం, బ॥హిల్స్, హై॥సిటీ. Q: 10th-PG జీ॥ 8-18K P/F డే/నైట్. ఫోన్:8801237500 [H-693976]

■ అనుభవంగల సెక్యూరిటీ గార్డ్స్ మణికొండ, ఫిలిమ్‌నగర్, షేక్‌పేట్, జూబ్లిహిల్స్, ఏరియా లో కావలెను. చదువు SSC, జీతం: 11,000/–. ఫోన్:69996992, 7675980623, 7675980636 [HA-6101]

■ స్పాట్ జాయినింగ్ జీ॥ 18000 MNC & Pvt బ్యాంక్ ఏజెన్సీలలో 400 పోస్టులకై M/F స్టాఫ్ కావలెను. Q: 10th to PG. All ఏరియాస్ Age: 20-35. Ph: 9177282460, 9553374370. [HA-48390]

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 9666272265. [C-617247]

■ ప్రముఖ బ్యాంక్ (DSA) MNC కం॥లలో జాబ్స్ 10th (inter) B.Com/ M.Com/ B.Sc/ M.Sc, B.Tech, ITI, Diploma, All Jobs అన్ని ఏరియాలకు Fre/ Exp. జీ: 16వేలు పైన 9866687141/ 9676880208. [HA-368]

■ S.R. నగర్/ అమీర్‌పేట్ కాల్‌సెంటర్, టెలీకాలర్స్, కస్టమర్‌కేర్, కంప్యూటర్ ఆప॥, వ: 18–30, D/N షిఫ్ట్స్, M/F, మంచి జీతం, # 303, గ్రీన్ హౌస్, పాస్ పోర్ట్ ఆఫీస్ ప్రక్కన, మైత్రి వనమ్. 9391339848. [HA-16499]

■ ఇంట్లో ఉండి ఇంటి పని, వంట పని, వృద్ధులను చూసుకొనుటకు ఆడవాళ్ళు కావలెను. 4 hrs, 10 hrs, 24 hrs. హిందీ, తెలుగు వచ్చి ఉండాలి. జీ: 8,500/– 14,000/– ఫ్రీ వసతి+ భో॥. ఫోన్: 8712913051, 9849752330. [H-693437]

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/– తెలుగు కాల్‌సెంటర్ 350 ఖాళీ పోస్టులకు (only Female) స్టాఫ్ అర్జెంటుగా కావలెను. Q:10th-P.G., All ఏరియాస్. 9603525008, 8801828921. [H-691412]

■ మల్కాజ్‌గిరి ఆనంద్‌బాగ్‌లో గల JP Fasshions నందు Marketingగా పని చేయుటకు 16 మంది యువకులు కావలెను. జీతం: 7000 + 3000 +Insetives ద్విచక్ర వాహనం తప్పని సరిగా కలిగి యుండవలెను. అ:10th–డిగ్రీ. Ph: 86398 44648. [G-597459]

ఫొటోగ్రాఫర్ల సేవలు విలువ కట్టలేనివి





పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ మధుసూదనాచారి, ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న స్పీకర్

సాక్షి,సిటీబ్యూరో: సమాజానికి ఫొటోగ్రాఫర్లు చేస్తున్న సేవలు విలువ కట్టలేనివని స్పీకర్ మధుసూదనాచారి పేర్కొన్నారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్టేట్ ఫొటో జర్నలిస్ట్స్ అసోషియేషన్(టీఎస్‌పీఏ) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఉత్తమ వార్తా చిత్రం- 2016కి ప్రథమ బహుమతి జి. శ్రీనివాస్(నమస్తే తెలంగాణ), రెం డో బహుమతి డి. శ్రీనివాస్(నమస్తే తెలంగాణ), మూడో బహుమతి కె. దుర్గారావు (ఆంధ్రభూమి)లకు అందజేశారు. మరో 15 మందికి కన్సొలేషన్ ప్రైజ్‌లు అందజేశారు. 2017 గాను ప్రథమ బహుమతి ఎం. రమేష్(ఈనాడు), రెండో బహుమతి పి. శ్రీధర్ (ఆంధ్ర జ్యోతి), మూడో బహుమతి దశరథ్ రజువా(సాక్షి) పాటు మరో 15 మంది ఫొటో జర్నలిస్టులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఫొటో స్పాట్ పత్రికను ఆవిష్కరించారు. ఐజేయూ సెక్రెటరీజనరల్ దేవులపల్లి అమర్ మాట్లాడుతూ, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, టీఎస్‌పీఏ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగాధర్, హరి తదితరులు పాల్గొన్నారు. సాక్షి ఫొటోగ్రాఫర్ దశరథ్ రజువా 2016, 2017 సంవత్సరాలకు సంబంధించి పురస్కారాలను అందుకున్నారు. జి. వేణుగోపాల్(సాక్షి), ఆర్ లావణ్య కుమార్(సాక్షి), వరప్రసాద్(సాక్షి)లు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు.

27న వెన్నెముక, ఆర్థోపెడిక్స్ ఉచిత వైద్య శిబిరం

కాచిగూడ: ఈనెల 27న కాచిగూడలోని సాయి కృష్ణ సూపర్ స్పెషాలిటీ న్యూరో హాస్పిటల్‌లో ఉచిత వెన్నెముక, ఆర్థోపెడిక్ (కీళ్లు, ఎముకలు) శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ టీవీ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం ఉంటుందన్నారు. అవసరమైన వారికి మందులు కూడా సరఫరా చేస్తామని, వివరాలకు 040-44778899 నెంబరుకు ఫోన్‌చేయాలన్నారు.

ఖైదీలకు ఔషధ మొక్కల పెంపకంలో శిక్షణ



ఎంఓయూ పత్రాలు చూపుతున్న ఐజీ ఆకుల నర్సింహ

చంచల్‌గూడ: ఖైదీల సంస్కరణ హిమాలయ సంస్థతో కలిసి పనిచేయడం గర్వంగా ఉందని తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ ఆకుల నర్సింహ అన్నారు. బుధవారం చంచల్‌గూడలోని జైళ్ల శాఖ సీకా కార్యాలయం లో హిమాలయ సంస్థతో జైళ్ల శాఖ తరపున ఆయన ఎంఓ యూ సంతకం చేశారు. జైళ్లలో శిక్ష ముగిసిన ఖైదీలకు పునరావాసం కల్పించేందుకు హిమాలయ సంస్థ ఔషధ మూలికలను సాగుచేయడంలో ఖైదీలకు శిక్షణ ఇవ్వనుంది. ఔషధ మొక్కల పెంపకంతో ఖైదీలకు ఆదాయం రావడంతో పాటు విడుదల అనంతరం జీవనోపాధి దొరుకుతుందన్నారు. హిమాలయ ఆగ్రిటెక్ ఆపరేషన్స్ హెడ్ ఎస్‌వీజీ కృష్ణశాస్త్రి మాట్లాడుతూ ఖైదీలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేలా ప్రోత్సహించడమే సంస్థ ముఖ్య ఉద్దేశమన్నారు. చంచల్ గూడ, చర్లపల్లి, రంగారెడ్డిజిల్లా జైళ్లల్లో ఖైదీలకు శిక్షణ ఇచ్చి, వారి ద్వారా రెండు ఎకరాల్లో ఆల్ఫాల్ఫా (మెడికాగోసలైవా), 3 ఎకరాల్లో తులసి మొక్కల పెంపకం చేపడతామన్నారు. ఇంచార్జ్ డీఐజీ సైదయ్య, సూపరింటెండెంట్‌లు బషీరాబేగం, రాజేష్, సీకా ప్రిన్సిపల్ మురళీబాబు తదితరులున్నారు.

మాజీ సైనికోద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం

కంటోన్మెంట్ : మాజీ సైనికోద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాజ్య సభ్యుడు సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, తెలంగాణ-ఆంధ్రా సబ్ ఏరియా (టీఏసీఏ) జనరల్ ఆఫీసర్ కమాండింగ్ (జీఓసీ) మేజర్‌జనరల్ ఎన్ శ్రీనివాసరావును కోరారు. మాజీ సైనికోద్యోగుల 'గాడ్‌ఫాదర్'గా పేరు గాంచిన ఆయన తనతో పాటు ఆర్టిల్లరీ విభాగంలో పనిచేసిన జీఓసి మేజర్ జనరల్ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి వివిధ అంశాలపై చర్చించారు. టీఏసీఏ ఓఎస్‌డీ బ్రిగేడియర్ వి. వెంకటరెడ్డి, రాష్ట్ర సైనిక సంక్షేమ డైరెక్టర్, రిటైర్డ్ కల్నల్ పి. రమేశ్‌కుమార్‌లు ఈ భేటీలో పాల్గొన్నారు.

నిష్కళంక దేశభక్తుడు టంగుటూరి ప్రకాశం



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న కె. రోశయ్య

వివేక్‌నగర్: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు నిష్కళంక దేశభక్తుడని తమిళనాడు మాజీ గవర్నర్ కె. రోశయ్య అన్నారు. ఆయనతో కలసి పనిచేసే అదృష్టం తనకు కలిగిందని వివరించారు. టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి సందర్భంగా ప్రకాశం అభివృద్ధి ఆధ్యయన సంస్థ, ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కళాసుబ్బారావు కళావేదికలో పుస్తకాల ఆవిష్కరణ సభ జరిగింది. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం- ఎ ప్రొఫైల్ ఇన్ కరేజ్ ఆంగ్ల సంకలన పుస్తకము, గుంటూరు కేసరి నడింపల్లి నరసింహారావు జీవిత సంగ్రహం పుస్తకాలను రోశయ్య ఆవిష్కరించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ఐ.వై.ఆర్.కృష్ణారావు, రుద్రరాజు పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.

అనురాగ లక్ష్మణ్ సేవలు ప్రశంసనీయం



అనురాగ లక్ష్మణ్‌ను సత్కరిస్తున్న స్వామిగౌడ్

నాంపల్లి : తెలంగాణ సంస్కృతిని అమెరికా వీధుల్లో ప్రతిబింబింపజేస్తున్న తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షులు అనురాగ్ లక్ష్మణ్‌కు బుధవారం రాత్రి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ కళామందిరంలో కళా సేవారత్న పురస్కారాన్ని ప్రదానం చేశారు. నటరాజ్ అకాడమి ఆధ్వర్యంలో జరిగిన అభినందన సన్మానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కె. స్వామిగౌడ్ హాజరయ్యారు. అనంతరం స్వామిగౌడ్ మాట్లాడుతూ... భారతీయ సంస్కృతికోసం అనురాగ్ లక్ష్మణ్ ప్రతి ఏటా కొన్ని వందల డాలర్లు ఖర్చు చేస్తుంటారని అభినందించారు. కార్యక్రమంలో ఆస్ట్రేలియా తెలంగాణ అసోసియేషన్ వ్యవస్థాపకులు గాదె ఉపేందర్‌రెడ్డి, విద్యావేత్త కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నటరాజ్ అకాడమీ డైరెక్టర్ గిరి నల్లా, కన్వీనర్ కె. రవికుమార్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా పలువురికి ఉత్తమసేవా పురస్కారాలు ప్రధానం చేశారు.

జీవో 510ను రద్దు చేయాలి



నిరసన వ్యక్తంచేస్తున్న ఉద్యోగులు

నాంపల్లి : జీవో నెంబర్ 510ను రద్దు చేయాలని తెలంగాణ పే అండ్ అకౌంట్స్ ఆఫీస్ ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్షులు బి. రమణారావు డిమాండ్ చేశారు. నాంపల్లి మనోరంజన్ కాంప్లెక్స్‌లో పే అండ్ అకౌంట్స్ ఆఫీస్ ఎదుట ఉద్యోగులు ఆందోళనకు దిగారు. జీవోతో అసిస్టెంట్ పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్స్‌కు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని కోరారు. ప్రస్తుత డైరెక్టర్ స్థానంలో అఖిల భారత సర్వీస్ అధికారిని నియమించాలని కోరారు. పదోన్నతుల శాతాన్ని 20 నుంచి 60 శాతానికి సవరించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక మంత్రి అసిస్టెంట్ పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్స్ ఉద్యోగాల పదోన్నతుల ఫైలుపై సంతకాలు చేసినప్పటికీ డైరెక్టర్ తొక్కిపెడుతున్నారని వారు విమర్శించారు. కార్యక్రమంలో టీపీఏవో ఉద్యోగుల సంఘం కార్యదర్శి ప్రదీప్‌కుమార్, నేతలు రాగి శ్రీనివాస్, బి. శంకర్, ఆనంద్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాయింట్ డైరెక్టర్ దయాదేవికి వినతి పత్రం అందజేశారు.

జనం మెచ్చితేనే...



పోలీసు స్పందన, సేవలపై థర్డ్‌పార్టీ కాల్ సెంటర్ ఆరా

- ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నగర పోలీసు కమిషనర్
- ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సిబ్బందికి అవసరమైన కౌన్సిలింగ్
- తీవ్ర అసంతృప్తి వ్యక్తమైన వారికి శ్రీముఖాలు
- భవిష్యత్‌లో 'నాన్-కాంటాక్ట్' విధానాలూ అమలు

సాక్షి, సిటీబ్యూరో: నగర పోలీసులు సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాలు అవలంబిస్తున్నారు. పలకరింపు నుంచి పనితీరు వరకు ప్రతి అంశం ప్రజలకు నచ్చేలా, ప్రజలు మెచ్చేలా ఉండాలని కమిషనర్ మహేందర్ రెడ్డి అధికారులు, సిబ్బందికి పదేపదే స్పష్టం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో దీని అమలు తీరును పర్యవేక్షించేందుకు థర్డ్‌పార్టీ కాల్ సెంటర్ ఏర్పాటు చేశారు. వీరు అందిస్తున్న ఫీడ్‌బ్యాక్ ఆధారంగా అవసరమైన వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. నిర్దేశించిన 'మార్క్' చేరుకోని అధికారులు, సిబ్బందికి శ్రీముఖాలు సైతం జారీ చేస్తున్నారు. ఇప్పటి వరకు 'కాంటాక్ట్' విధానంలోనే ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్న కాల్ సెంటర్ పరిధిని 'నాన్-కాంటాక్ట్' విధానాలకూ విస్తరించాలని పోలీసు కమిషనర్ నిర్ణయించారు.

ఎంపిక చేసేది కంప్యూటరే...

సిటీ పోలీసు కమిషనరేట్‌లో 60 శాంతిభద్రతల విభాగం, మూడు మహిళా ఠాణాలతో పాటు ఓ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఉంది. వీటికి వచ్చిన ప్రతి బాధితుడినీ సంప్రదించి, వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం కష్టం. దీనిని పరిగణలోకి తీసుకున్న కొత్వాల్ మహేందర్‌రెడ్డి ర్యాండమ్ చెకింగ్స్ విధానాన్ని అమలు చేయిస్తున్నారు. పోలీసుస్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదుదారుడి సెల్‌ఫోన్ నెంబర్, చిరునామా తదితర వివరాలను ఫిర్యాదులోనే బాధితుడు పొందుపరుస్తాడు. ఇవన్నీ రిసెప్షన్ నుంచే ఆన్‌లైన్‌లోకి చేరుతాయి. ఈ వివరాలు ప్రతి రోజూ కమిషనరేట్‌లోని థర్డ్‌పార్టీ కాల్ సెంటర్‌కు చేరతాయి. వీటి నుంచి ర్యాండమ్‌గా 10 శాతం మంది వివరాలను ఎంపిక చేసే కంప్యూటర్ కాల్‌సెంటర్ ఉద్యోగులకు అందిస్తుంది. వాటిలో ఉన్న నెంబర్ల ఆధారంగా వారికి ఫోన్లు చేసి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారు.

60 ప్రశ్నలతో ప్రత్యేక ఫార్మాట్...

కాల్ సెంటర్ ఉద్యోగులు ఫిర్యాదుదారుడిని ఐదు కేటగిరీలకు చెందిన ప్రశ్నలు అడుగుతున్నారు. ఈ ప్రశ్నలు సైతం ఒక్కో వ్యక్తికి ఒక్కో తరహావి వచ్చేలా 60 ప్రశ్నల నుంచి కొన్నింటిని కంప్యూటర్ ఎంపిక చేస్తుంది. ఆయా ప్రశ్నలకు కాల్ సెంటర్ సిబ్బంది బాధితుల నుంచి సమాధానాలు సేకరించి, ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఆయా ఠాణాలకు రేటింగ్ ఇస్తారు.

నిత్యం కమిషనర్ పర్యవేక్షణ...

కాల్ సెంటర్ సేకరించే ఈ ఫీడ్‌బ్యాక్ నివేదిక, రేటింగ్స్‌ను నిత్యం పోలీసు కమిషనర్ పర్యవేక్షిస్తుంటారు. ప్రజల మన్నన ఆశించిన స్థాయిలో పొందలేకపోతున్న ఠాణాలు, అధికారులు, సిబ్బందిపై ఆయన ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. అవసరమైన వారికి ఆయా అంశాల్లో కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ప్రజల నుంచి తీవ్ర అసంతృప్తి ఎదుర్కొంటున్న వారికి శ్రీముఖాలు సైతం జారీ చేస్తున్నారు. తీవ్రమైన ఆరోపణలు ఉన్న వారిపై చర్యలు సైతం తీసుకుంటున్నారు. ఈ ఫీడ్‌బ్యాక్ నివేదిక ఆధారంగానే ఆయా అధికారుల రికార్డులు నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో వారిని శాంతిభద్రతల విభాగంలో కొనసాగించడం, పోస్టింగ్స్ ఇవ్వడంలోనూ థర్డ్‌పార్టీ కాల్ సెంటర్ నివేదికను ఉన్నతాధికారులు ప్రామాణికంగా తీసుకుంటున్నారు.

మరికొన్ని మార్గాల్లోనూ..

ప్రస్తుతం ఈ సిటిజన్ ఫీడ్‌బ్యాక్ విధానం కేవలం పోలీసుస్టేషన్లకు వచ్చిన వారి ఫోన్ నెంబర్ల ఆధారంగా 'కాంటాక్ట్' విధానంలో తీసుకుంటున్నారు. అయితే ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు కమ్యూనిటీ పోలీసింగ్ విధానాలనూ అవలంబిస్తున్న నగర పోలీసులు 'నాన్-కాంటాక్ట్' విధానానికీ విస్తరించాలని నిర్ణయించారు. అంటే పోలీసుస్టేషన్‌కు రాని వారి నుంచీ ఫీడ్‌బ్యాక్ తీసుకోనున్నారు.

సేవలు మెరుగుపరిచేందుకే..

'ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసమే థర్డ్‌పార్టీ కాల్ సెంటర్ ద్వారా పోలీసుల పనితీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నాం. దీని ఆధారంగా సర్వీసుల్లోని క్వాలిటీని ఎప్పటికప్పుడు మెరుగుపరచడం కోసం కృషి చేస్తున్నాం. పోలీసు పనితీరు పూర్తి పారదర్శకంగా, ప్రజలకు జవాబుదారీగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నాం'.

– ఎం.మహేందర్‌రెడ్డి, కొత్వాల్

టాప్ టెన్ ఠాణాలివే...

గడిచిన మూడు నెలలకు సంబంధించి కాల్ సెంటర్ పిటిషన్ ఎంక్వైరీ, కేసు నమోదు–దర్యాప్తు అంశాలపై తీసుకున్న ఫీడ్‌బ్యాక్ ఆధారంగా టాప్ టెన్ పోలీసుస్టేషన్లు...

పిటిషన్ ఎంక్వైరీలో...

- టప్పాచబుత్ర
- హబీబ్‌నగర్
- రామ్‌గోపాల్‌పేట
- ముషీరాబాద్
- రెయిన్‌బజార్
- చాదర్‌ఘాట్
- మారేడ్‌పల్లి
- సుల్తాన్‌బజార్
- మలక్‌పేట
- బంజారాహిల్స్

(ఠాణాకు వచ్చిన ప్రతి ఫిర్యాదు కేసుగా మారదు. కొన్ని పిటిషన్లు ఎంక్వైరీలతో ముగుస్తాయి)

కేసు నమోదు, దర్యాప్తులో...

- మీర్‌చౌక్
- లాలాగూడ
- నాంపల్లి
- రెయిన్‌బజార్
- కామాటిపుర
- బొల్లారం
- మారేడ్‌పల్లి
- హబీబ్‌నగర్
- బేగంబజార్
- కార్ఖానా

నిమ్స్‌లో రోగులకు చుక్కలు

'సీ డాట్' విధానంతో తిప్పలు



నిమ్స్‌లో బారులు తీరిన రోగులు

- ఓపీ వద్దే గంటలతరబడి నిరీక్షణ
- వైద్యం చేయించుకోకుండానే ఇంటిముఖం...
- అదనపు కౌంటర్లు ఏర్పాటు చేస్తేనే సమస్యకు పరిష్కారం

పంజగుట్ట: నిమ్స్‌లో పూర్తిస్థాయిలో సి డాట్ విధానం అమలు చేయడంతో బుధవారం రోగులకు చుక్కలు కనిపించాయి. ఉదయం ఓపీకి వచ్చిన రోగులు సుమారు కిలోమీటరు మేర బారులుతీరి కన్పించారు. దీంతో కార్డు తీసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆలస్యంగా ఓపీ కార్డు తీసుకోవడంతో అప్పటికే డాక్టర్లు వెళ్లిపోగా పలువురు రోగులు వైద్యులకు చూపించుకోకుండానే వెళ్లిపోయారు. కొన్ని రోజులుగా...కొన్ని కంప్యూటర్లలో కొన్ని విభాగాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిన సీ డాట్ విధానం బుధవారం నుంచి పూర్తిస్థాయిలో అమలు చేశారు. గతంలో ఓపీ కార్డు తీసుకునేందుకు కేవలం పేషెంట్ పేరు, వయసు, ఏ విభాగమో చెబితే సరిపోయేది. ప్రస్తుతం సీడాట్ విధానంలో ఆధార్ నెంబర్, తండ్రి పేరు, ఫోన్ నెంబర్, ఏం సమస్య, డాక్టర్ పేరు, పేషెంట్ పేరు, వయస్సు, జెండర్, ఫుల్ అడ్రస్ ఇలా 10 నుంచి 15 కాలమ్స్ నింపాల్సి ఉంది. దీంతో ఒక్కో కార్డుకు 10 నిమిషాల సమయం పడుతుండటంతో రోగులు బారులు తీరుతున్నారు. సీ డాట్ విధానం త్వరలో దేశం మొత్తం రాబోతున్న నేపథ్యంలో రోగులకు మేలు చేకూరినప్పటికీ నిమ్స్ ఉన్నతాధికారులు అందుకు తగ్గ కౌంటర్లు ఏర్పాటు చేయకపోవడంతో రోగులకు తిప్పలు తప్పలేదు. కంప్యూటర్లను కూడా అందుకు తగ్గట్టు అప్‌డేట్ చేయాల్సి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

'ఎకరం' ఆదాయం ఏదీ?

- 'ఎకరం లేఅవుట్'కు అనుమతిచ్చినా హెచ్ఎండీఏకు నిరాశే..
- రెండేళ్లలో వచ్చింది రూ.30 కోట్లే..
- పంచాయతీల సహాయ నిరాకరణ వల్లే పథకం విఫలం

hmda Growing Global

సాక్షి, సిటీబ్యూరో: అక్రమ లే అవుట్‌లకు ముకుతాడు వేసేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) 'ఎకరం భూమికి కూడా లే అవుట్' అనుమతులు ఇచ్చేందుకు నిర్ణయించింది. అయితే ఈ అనుమతులు ప్రారంభించి రెండేళ్లయినా ఇప్పటి వరకు కేవలం రూ.30 కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. ఇందుకు గ్రామ పంచాయతీల సహకార లేమి కారణమని తెలుస్తోంది. శివార్లలో, పలు గ్రామ పంచాయతీల పరిధిలో విచ్చల విడిగా లే అవుట్లు వెలుస్తున్నా..ఆ విషయాలను గ్రామ పంచాయతీ అధికారులు హెచ్ఎండీఏ దృష్టికి తీసుకురావడం లేదు. దీంతో హెచ్ఎండీఏ లక్ష్యం నెరవేరడం లేదు. ఈకారణంగా ఇరు విభాగాల ఖజానాకు భారీగానే గండిపడుతోంది. గత రెండేళ్ల నుంచి ఇప్పటివరకు ఎకరం భూమి కలిగిన 65 లేఅవుట్లకు అనుమతుల ద్వారా రూ.30 కోట్ల ఆదాయం వచ్చింది.

అక్రమాలకు ముకుతాడు వేయాలని...

2031 మాస్టర్‌ప్లాన్ నిబంధనల ప్రకారం పది ఎకరాలు ఉంటేనే లేఅవుట్‌కు అనుమతి ఇవ్వాలి. ఈ నిబంధన వల్ల 10 ఎకరాలలోపు స్థలంలోనే అత్యధికంగా అక్రమ లే అవుట్లు వెలిసి ప్రభుత్వానికి రావల్సిన ఆదాయానికి గండిపడుతోంది. దీన్ని గుర్తించిన హెచ్ఎండీఏ కమిషనర్, ప్లానింగ్ విభాగం డైరెక్టర్లు ఎకరం భూమి లే అవుట్‌కు కూడా అనుమతి ఇస్తే ఈ మోసాలు తగ్గుతాయని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వీటన్నింటిని అధ్యయనం చేసిన ప్రభుత్వం జీవో 288,33 ప్రకారం ఎకరం భూమిలో లే అవుట్‌కు అనుమతి మంజూరు చేయొచ్చని హెచ్ఎండీఏకు అధికారాలను కట్టబెట్టింది. కానీ గ్రామపంచాయతీలు ఎకరం నుంచి 9 ఎకరాల లోపు వెలుస్తున్న లే అవుట్ల గురించి హెచ్ఎండీఏకు తెలియజేయడం లేదు. స్థానికంగా వ్యవహారాలు నడుపుతూ అనుమతి లేకుండానే లే అవుట్లు వేస్తున్నారు. దీంతో తగిన ఆదాయం రావడం లేదు. ఇక ఇప్పటి వరకు పటాన్‌చెరు, అబ్దుల్లాపూర్‌మెట్, అమీన్‌పూర్, దుండిగల్, శంకర్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, ఘట్‌కేసర్, కీసర, రామచంద్రపురం, మేడ్చల్, బీబీనగర్, బాలాపూర్, శామీర్‌పేట, కొంపల్లి, ఆదిభట్ల, మేడిపల్లి, సంగారెడ్డి మండలాల పరిధిలో మాత్రమే ఓ మోస్తరు ఆదాయం లభించింది.

మార్కెట్‌ను బట్టి హెచ్ఎండీఏ ఫీజు...

హెచ్ఎండీఏ పరిధిలో ఎకరంకు లే అవుట్ పర్మిషన్ కోసం రూ.ఐదు లక్షల నుంచి రూ.ఎనిమిది లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నామని హెచ్ఎండీఏ అధికారులు చెబుతున్నారు. పుప్పలగూడ, నార్సింగ్, మణికొండ ప్రాంతాల్లో రూ.ఎనిమిది లక్షలు, సంగారెడ్డిలోని మండలాల్లో లే అవుట్ పర్మిషన్‌కు రూ.ఐదు లక్షల వరకు ఉంటుంది.

హెచ్ఎండీఏ అనుమతి ఉంటే 'భూమ్'...

జీవో 288, 33 జీవో ప్రకారం ఎకరంలో 30 ఫీట్ల వెడల్పున్న రోడ్లు, 30 శాతం ల్యాండ్ ఏరియా కింద నిబంధనలు పాటించాలి. 10 శాతం ఓపెన్ స్పేస్ మినిమమ్ వదలాలనే నిబంధనను ఉంది. రోడ్లు, ఫుట్‌పాత్, డ్రైనేజ్, నీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ, కమ్యూనిటీ అవసరాలు, రోడ్ల వెంబడి చెట్లు, పార్కుల అభివృద్ధి ,ఆటస్థలాలు అభివృద్ధి చేసిన తర్వాతనే హెచ్ఎండీఏ ఫైనల్ లే అవుట్‌కు అనుమతి ఇవ్వనుంది. అయితే ఎకరానికి 4,880 గజాలు ఉండగా అన్ని అభివృద్ధి చేయగా మిగిలిన 2,800 గజాల వరకు విక్రయించుకోవచ్చు. తొలి లే అవుట్ ఇచ్చే సమయంలో 15 శాతం భూమిని హెచ్ఎండీఏ మార్టిగేజ్ కింద పెట్టుకొని ఇవ్వనుంది. ఎందుకంటే ఈ లేఅవుట్ చూపించి ప్లాట్లు అమ్ముకొని వెళ్లిపోకుండా ఉండేందుకు ఈ నిబంధన ఉంచారు. అన్ని అభివృద్ధి అయ్యాయి అని నిర్ధారణకు వచ్చాకే ఫైనల్ లే అవుట్ మంజూరును ఇస్తారు. ఆ తర్వాత ఈ లే అవుట్ యజమానులు గ్రామ పంచాయతీకి కూడా రూ.50 వేల వరకు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా హెచ్ఎండీఏ ద్వారా ఆమోదం పొందిన లేఅవుట్‌లో ప్లాట్లను మార్కెట్ ధర కన్నా గజానికి దాదాపు రెండు నుంచి మూడు వేలు అదనంగా విక్రయించుకోవచ్చు. కొనుగోలుదార్లు కూడా హెచ్ఎండీఏ అనుమతి ఉండి మౌలిక వసతులు ఉండటంతో మార్కెట్‌కన్నా ఎక్కువ ధరకు కొనుగోలుకు అవకాశముంది. కానీ దీనిపై తగిన అవగాహన లేకుండా పోయింది.

సాక్షి మేడ్చల్
హైదరాబాద్
గురువారం | ఆగస్టు | 24 | 2017



న్యూస్ బాక్స్

శుభాకాంక్షలు



బీసీ కమిషన్ చైర్మన్‌తో ఎల్ఎస్ఎస్ నాయకులు

మేడ్చల్: రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ రాములు పుట్టిన రోజు సందర్భంగా లంబాడ సంక్షేమ సమితి నాయకులు ఆయనను బుధవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని ఆయన కార్యాలయంలో రాములును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లంబాడ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ధన్‌రాజ్‌నాయక్ నాయకులు ఉన్నారు.

నియామకం



నియామకపత్రం అందజేస్తున్న జగన్‌గౌడ్

మేడ్చల్: బీజేపీ అనుబంధ విభాగం కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా మండలంలోని గిర్మాపూర్‌కు చెందిన బొక్క శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. మండల ఉపాధ్యక్షులుగా చంద్రయ్య, క్రిష్ణ, ప్రధానకార్యదర్శిగా కుమ్మరి జహంగీర్,కార్యదర్శులుగా రమేష్‌రెడ్డి, సాయి నాగరాజులను నియమించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు జగన్‌గౌడ్ ఆయనకు నియమక పత్రం అందజేశారు.

పిల్లలకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న నెటిజన్స్‌ఫోరం సభ్యులు

మేడ్చల్: పట్టణంలోని ప్రత్యేక అవసారల పిల్లల కేంద్రం భవిత సెంటర్‌లో తెలంగాణ నెటిజన్స్ ఫోరం సభ్యులు బుధవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఎన్ఆర్ఐ శివరాచర్ల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఫోరం ఉపాధ్యక్షుడు అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రజిత, అఖిలేశ్, దివ్య, సుమ భవిత కేంద్రం ఐఈఆర్‌టీ థెరిస్నా, ఉపాధ్యాయులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

మేడ్చల్: 98491 37477; మేడ్చల్ రూరల్: 99125 61272
కీసర: 98480 45565; ఘట్‌కేసర్: 92462 08881
ఘట్‌కేసర్ టౌన్: 93900 05133; శామీర్‌పేట్: 98486 20417
జవహర్‌నగర్: 97053 47206;

గ్రామాల బాట పట్టిన జిల్లా యంత్రాంగం

- ఆ మూడు గ్రామాలకు 18 మంది ఉద్యోగులు
- నేడు కలెక్టర్‌కు నివేధికలు అందజేయనున్న అధికారులు

కీసరటౌన్: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, శామీర్‌పేట్ మండలంలోని గ్రామాల ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను సీఎం కేసీఆర్‌కు నివేదించటానికి జిల్లా యంత్రాంగం చురుకుగా పనిచేస్తోంది. త్వరలో సీఎం కేసీఆర్ శామీర్‌పేట్ మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిస్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో అందుకు తగిన విధంగా జిల్లా యంత్రాంగం స్పందించింది. మూడుచింతలపల్లి, లక్ష్మాపూర్, కేశవరం గ్రామాల మినహ మిగిలిన గ్రామాల్లో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల జాబితాను తయారు చేసేందుకు జిల్లా కలెక్టర్ ఎంవి.రెడ్డి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. అందులో భాగంగానే జిల్లా అధికారులను గ్రామాల బాట పట్టించారు.

18 జిల్లా అధికారులకు బాధ్యతల అప్పగింత

ఈ కార్యక్రమంలో భాగంగా శామీర్‌పేట్ మండలంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి, అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని నివేదికలు తయారు చేసి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అందులో భాగంగా, ప్రతి గ్రామాన్ని ఓ జిల్లా అధికారికి కేటాయించారు. ఇలా 18 మంది అధికారులకు గ్రామాలను కేటాయించారు. వీరితో పాటు ఎండీవోలు, ఎమ్మార్వోలకు కూడా మిగిలిన గ్రామాల బాధ్యతలు అప్పగించారు. తక్షణమే గ్రామాలను సందర్శించి, బుధవారం నాటికే తనకు రిపోర్టును సబ్మిట్ చేయాలన్నారు. దీంతో జిల్లా అధికారులు స్థానిక సర్పంచ్‌తో పాటు, పంచాయతీ, రెవెన్యూ అధికారులలు, ప్రజా ప్రతినిధులతో సమావేశమయ్యారు. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

పండగను శాంతియుతంగా జరుపుకోవాలి

జవహర్‌నగర్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జవహర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసే మండపాలను, చెన్నాపురం చెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేష్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: మండలంలోని ఏదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువును బుధవారం సైబరాబాద్ సీపీ సందీప్ శాండిల్య సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ జాయింట్ కమిషనర్ తరుణ్‌జోషి, డీసీపీ ఉమామహేశ్వర శర్మ, ఏసీపీ సందీప్‌గోనే, సీఐ ప్రకాష్, ఎస్సైలు చంద్రశేఖర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



చెరువును పరిశీలిస్తున్న సైబరాబాద్ సీపీ సందీప్ శాండిల్య, పోలీసు అధికారులు

మీజిల్స్ ప్రాణాంతక వ్యాధి

ఘట్‌కేసర్ టౌన్: మీజిల్స్ (తట్టు) వ్యాధి వైరస్ ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని క్లస్టర్ ఆరోగ్య విద్యా బోధకుడు రవికుమార్ అన్నారు. పట్టణంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో మహిళలకు మీజిల్స్-రుబెల్లా టీకాపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీజిల్స్ కారణంగా ప్రపంచం మొత్తంలో చూసుకుంటే 35 శాతం భారతదేశం నుంచి మృత్యువాత పడుతున్నారన్నారు. స్త్రీలల్లో ఈ వ్యాధి సోకితే ఆర్థరైటస్, కీళ్లలో విపరీతమైన నొప్పి వస్తుందన్నారు. గర్భిణీలకు తొలి దశలోనే రుబెల్లా సోకితే పుట్టే బిడ్డకు కంటి, వినికిడి, మెదడు, గుండె సంబంధిత వ్యాధులతో జన్మించే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో సునంద, సత్యనారాయణ, సుజాత, రమణి, ధనపలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



తట్టు టీకాపై అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య బోధకుడు రవికుమార్

మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

శామీర్‌పేట్: మారుమూల గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శామీర్‌పేట్ ఈఓపీఆర్డీ మల్లికార్జున్ అన్నారు. మండలంలోని అనంతారం గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ నిధులతో అండర్‌డ్రైనేజీ నూతన పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు గ్రామస్తులంతా కలిసి కట్టుగా పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సునిత, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజలో పాల్గొన్న ఈఓపీఆర్డీ మల్లికార్జున్

పర్రెబావి కాలువను కాపాడాలి

ఘట్‌కేసర్: పవిత్ర షాహనూర్ బాబా దర్గాకు చెందిన పర్రెబావి కాలువను పూడ్చుతూ కొందరు కబ్జాకు పాల్పడుతున్నారని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మండలంలోని అవుశాపూర్ షాహనూర్ బాబా దర్గా ముతవల్లీ ఖాజనవాబు అన్నారు. గ్రామంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ... వానలు కురిస్తే ఆ కాలువ ద్వారా నీరు పారుతుందన్నారు. గతంలో ఆ నీరు పనాది గుండా పారి రైల్వేట్రాక్ దాటి రాంచెరువులో కలిసేదన్నారు. త్వరలో ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీకి, హోంమంత్రికి వినతి పత్రాలు సమర్పిస్తానని తెలిపారు.

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని వినతి

ఘట్‌కేసర్ టౌన్: సెప్టెంబర్ 17న ప్రభుత్వమే అధికారికంగా విమోచన దినాన్ని నిర్వహించాలని బీజేపీ మండల శాఖ నాయకులు బుధవారం రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ప్రజలపై అకృత్యాలు పెరగడంతో అప్పటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ తీసుకొని సైనిక చర్య చేపట్టి హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో విలీనం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కంభం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బాల్‌రాజ్, శ్రీరాములు, రమేష్ పాల్గొన్నారు.



రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

కారు ఢీ కొని వ్యాన్ డ్రైవర్ దుర్మరణం

నేరేడ్‌మెట్: కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన నేరేడ్‌మెట్ ఠాణా పరిధిలో జరిగింది. ఎస్ఐ నాగరాజు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి...వినాయక్‌నగర్ డివిజన్ కాకతీయ నగర్‌కు చెందిన ఆరోగ్యనాథన్(47) తన ఒమిని వ్యాన్‌లో విద్యార్థులను కళాశాలకు చేరవేసేవాడు. బుధవారం ఉద యం అతను ఓల్డ్ నేరేడ్‌మెట్ సమీపంలో రోడ్డు పక్కన వ్యాన్ నిలిపి టీ తాగుతుండగా వేగంగా వచ్చిన టాటా వింగర్ అతడి వ్యాన్‌ను ఢీ కొంది. దీంతో ఆరోగ్యనాథన్‌కు కారు డ్రైవర్‌కు మధ్య గొడవ జరిగింది. వ్యాన్ రిపేరు చేయించాలని ఆరోగ్యనాథన్ పట్టుబట్టడంతో కారు డ్రైవర్ అంగీకరించాడు. అయితే ఆ తరువాత అతను కారులో పరారయ్యేందుకు ప్రయత్నించగా ఆరోగ్యనాథన్ అతడిని అడ్డుకునే ప్రయత్నం చేయగా అతను కారుతో ఢీ కొట్టి వెళ్లి పోయాడు. తలకు తీవ్ర గాయాలైన ఆరోగ్యనాథన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి లల్లీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సైబరాబాద్‌లో ఇన్‌స్పెక్టర్ల బదిలీ

• 11 మందికి స్థాన చలనం

సాక్షి, సిటీబ్యూరో: సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 11 మంది ఇన్‌స్పెక్టర్లు బదిలీ అయ్యారు. సైబరాబాద్ సీపీ కార్యాలయంలో పని చేస్తున్న కె.పురుషోత్తంను మాదాపూర్ ఎస్‌వోటీకి, టి.ఆనంద్ రెడ్డిని సీఐ సెల్‌కు, ఏ.సత్తయ్యను కూకట్‌పల్లి ట్రాఫిక్ ఠాణాకు, ఎస్.శ్రీనివాసచారిని పోలీసు కంట్రోల్ రూమ్‌కు, డి.దుర్గాప్రసాద్‌ను పేట్‌బషీరాబాద్ డివిజన్ డీఐగా, పీసీఆర్‌లో పనిచేస్తున్న వి.రామకృష్ణను సీపీవో ఐటీ సెల్‌కు, ఎం.రాంబాబును మాదాపూర్ సీసీఎస్‌కు, మాదాపూర్ సీసీఎస్‌లో పనిచేస్తున్న డీవీ రంగారెడ్డిని ఆర్‌జీఐ ఎయిర్‌పోర్టు ట్రాఫిక్ ఠాణాకు, సీసీఆర్‌బీలో పనిచేస్తున్న ఐటీవల ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన షఫీయుద్దీన్‌ను శంషాబాద్ డివిజన్ డీఐగా, మైలార్‌దేవ్‌పల్లిలో పనిచేస్తూ ఇటీవల ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన జి.సత్యనారాయణను పోలీసు కంట్రోల్ రూమ్‌కు, ఐటీ సెల్‌లో పని చేస్తున్న పి.రాంచందర్ రావును ట్రాఫిక్ అడ్మిన్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీపీ సందీప్ శాండిల్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

'విశ్వబ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతీయడం తగదు'

హిమాయత్‌నగర్: విశ్వబ్రాహ్మణుల మనోభావాలను దెబ్బతీసేలా ఓ ఛానల్ ప్రసారాలు చేయడం దారుణమని 'మాతాశ్రీ ఈశ్వరీదేవి ఆత్మగౌరవ పోరాట సమితి' నేతలు అన్నారు. ఈ నెల 12న వెలిప్రేమ పేరుతో ఓ టీవీ ఛానల్‌లో ప్రసారమైన కథనాలకు బాధ్యులైన టీవీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సమితి ఆధ్వర్యంలో బుధవారం హిమాయత్‌నగర్‌లోని బీసీ సాధికారిత సంస్థ కార్యాలయంలో మాతాశ్రీ ఈశ్వరీదేవి చరిత్రను వక్రీకరించి, ముద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిని కించపరుస్తూ రూపొందించిన సన్నివేశాలను వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఆత్మగౌరవ సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిటీ నాయకులు దాసోజు లలిత, దాసోజు క్రిష్ణమాచారి, విశ్వనాధుల పుష్పగిరి మాట్లాడుతూ.. సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన ఈశ్వరీదేవిని హీనంగా చూపించారని ఆరోపించారు. దీనిపై గ్రామస్థాయి నుంచి ఆందోళన చేపడతామన్నారు. చార్మినార్ నుంచి ట్యాంక్‌బండ్‌పై ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించాలని తీర్మానించినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో రామబ్రహ్మం, రామోజు బాలనర్సింహాచారి, మధుచారి, విజయమోహన్, బి.బాబు, శోభనచారి, మూర్తి, పాండు, వెంకన్న, పార్వతి, కనకచారి, మధుసూధనాచారి పాల్గొన్నారు.

పాత టెండర్ పనులకు జీఎస్‌టీ విధించొద్దు

అడ్డగుట్ట: జీఎస్‌టీ అమలులోకి వచ్చేనాటికి ముందున్న కాంట్రాక్టు పనులు, వాటికి సంబంధించిన బిల్లులకు జీఎస్‌టీ అమలు చేయడాన్ని తాము తీవ్రంగా నిరసిస్తున్నట్లు ఇండియన్ రైల్వే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రొవైడర్ అసోసియేషన్ (ఐఆర్ఐపీఏ) ఉపాధ్యక్షుడు అఫ్సర్ రియాజ్, కార్యదర్శి కె. సురేందర్‌రావు పేర్కొన్నారు. ఇందుకు నిరసనగా ఈ నెల 20 నుంచి నుంచి టూల్ డౌన్ (పనులు నిలిపివేయడం) చేసి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. బుధవారం సికింద్రాబాద్‌లోని హైదరాబాద్ భవన్ ముందు దక్షిణ మధ్య రైల్వే సివిల్ కాంట్రాక్టర్లు ప్లకార్డులతో నిరసన తెలిపారు.దక్షిణ మధ్య రైల్వే కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు పీవీజీఎస్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విదేశీ ఉద్యోగాల పేరుతో మోసం

• ఒక్కొక్కరి నుంచి రూ.50 వేల నుంచి రూ.1.5లక్షలు వసూలు
• సన్‌రైజ్ టూర్స్ అండ్ కన్సల్టెన్సీ నిర్వాకం


ఆందోళన చేస్తున్న బాధితులు

సనత్‌నగర్: విదేశాల్లో ఉద్యోగం...ఆకర్షణీయమైన జీతం...వీసా నుంచి ఉద్యోగంలో చేరే వరకు మాదే బాధ్యత అంటూ ఓ కన్సల్టెన్సీ సంస్థ సప'రేటు' ప్యాకేజీని ప్రకటించింది. వారి మాటలు నమ్మి వందలాది నిరుద్యోగులు పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించారు. డబ్బులు వసూలు చేసిన తర్వాత సంస్థ నిర్వాహకులు బోర్డు తిప్పేయడంతో బాధితులు బుధవారం సంస్థ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సనత్‌నగర్ జెక్‌కాలనీలో సన్‌రైజ్ టూర్స్ అండ్ కన్సల్టెన్సీ పేరిట కడప జిల్లాకు చెందిన శేఖర్‌రెడ్డి కార్యాలయం ఏర్పాటు చేశాడు. స్టడీ, ట్రావెల్, ఫ్లైట్ టికెట్స్, వీసా అసిస్టెన్స్ సేవలు అందిస్తామని ప్రచారం చేసుకున్నాడు. కెనడా, జార్జియా దేశాల్లో భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, ఉద్యోగాన్ని బట్టి రూ.50 వేల నుంచి రూ.1.5లక్షల వరకు వేతనాలు ఇస్తామని నిరుద్యోగులకు ఎర వేశారు. దీనిని నమ్మిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన నిరుద్యోగులు పెద్దసంఖ్యలో వారిని ఆశ్రయించారు. ఇందులో ఎక్కువ శాతం కార్మికులే కావడం గమనార్హం. వీసా, ఉద్యోగం, ఫ్లైట్ టికెట్ సహా కెనడాకు పంపేందుకు రూ. 2.5 లక్షల నుంచి రూ.3.5 లక్షలు, జార్జియాకు వెళ్లేవారికి రూ.85 వేల నుంచి 1.5 లక్షల వరకు వసూలు చేశారు. వీసా, ఉద్యోగం చూపించిన తరువాతనే మొత్తం చెల్లించాలని చెప్పడంతో నమ్మకం ఏర్పడిన యువకులు వారు కోరిన మొత్తాన్ని చెల్లించారు. తిమ్మాయిపల్లె గ్రామానికి చెందిన 22 మంది కెనడాకు వెళ్లేందుకు రూ.లక్షన్నర చొప్పున చెల్లించారు. వైజాగ్‌కు చెందిన 11 మంది జార్జియాకు వెళ్లేందుకు రూ.లక్ష చొప్పున ముట్టజెప్పారు. కరీంనగర్‌కు చెందిన నలుగురు రూ. లక్ష చొప్పున కట్టారు. ఈ నేపథ్యంలో కొందరికి వీసాలు కూడా వచ్చాయని, స్టాంపింగ్‌కు ఢిల్లీ వెళ్ళాలని వీసా పత్రాలను అందజేశారు. మరికొందరికి నకిలీ ఆఫర్ లెటర్లను అందజేశారు. వీసా స్టాంపింగ్ కోసం ఢిల్లీలోని కెనడా ఎంబసీకి వెళ్లిన అభ్యర్థులకు టూరిస్టు వీసా మాత్రమేనని, ఉద్యోగం చేసేందుకు అవకాశం లేదని చెప్పడంతో తాము మోసపోయినట్లు గుర్తించారు. దీనిపై ఇతరులకు సమాచారం అందించడంతో బాధితులు గత కొన్ని రోజులుగా జెక్‌కాలనీలోని సదరు సంస్థ కార్యాలయానికి వెళ్లగా అక్కడ ఎవరూ అందుబాటులో ఉండడం లేదు. దీంతో బుధవారం 70 మంది బాధితులు కార్యాలయం ఎదుట ఆందోళన చేయడంతో ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి అక్కడికి చేరుకుని వారి శాంతింపజేసే ప్రయత్నం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. పరారీలో ఉన్న కన్సల్టెన్సీ నిర్వాహకుడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

తక్కువ ధరకే సెల్‌ఫోన్‌ల పేరుతో టోకరా

నైజీరియన్‌తో పాటు మరో వ్యక్తిని ఢిల్లీలో అరెస్టు చేసిన సైబరాబాద్ పోలీసులు


రొరెల్లిన్ హమార్


గొడ్విన్ ఇబే

సాక్షి, సిటీబ్యూరో: అతి తక్కువ ధరకే 'ఎస్ 7 ఎడ్జ్ స్మార్ట్‌ఫోన్లు అంటూ ఇండియా మార్ట్ వెబ్‌సైట్‌లో ప్రకటన ఇచ్చి నగరవాసి నుంచి దాదాపు రూ. 4 లక్షల వరకు మోసగించిన ఓ నైజీరియన్‌తో పాటు అతడి సహచరుడిని ఢిల్లీలో సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నైజీరియాకు చెందిన గొడ్విన్ ఇబే, అతని సహచరుడు మణిపూర్‌కు చెందిన రొరెల్లిన్ హమార్‌లను ట్రాన్సిట్ వారంట్‌పై బుధవారం నగరానికి తీసుకొచ్చి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ జానకి షర్మిల కథనం ప్రకారం...కొండాపూర్‌కు చెందిన వ్యక్తి ఆన్‌లైన్‌లో సెల్‌ఫోన్‌ల వివరాలను పరిశీలిస్తుండగా ఇండియన్ మార్ట్ వెబ్‌సైట్‌లో 'ఎస్ 7 ఎడ్జ్ స్మార్ట్‌ఫోన్లు తక్కువ ధరకే అంటూ ఉన్న ప్రకటనను చూసి వాట్సాప్ ద్వారా ఆ నంబర్‌లో సంప్రదించాడు. ఆ తర్వాత వారు అడిగిన రూ.15వేల వారిచ్చిన బ్యాంక్ ఖాతాలో జమచేశాడు. ఆ తర్వాత కస్టమ్స్, ఇన్‌కమ్ ట్యాక్స్, స్టాంపింగ్, డెలివరీ చార్జీల పేరుతో ఇలా వివిధ రూపేణా వారిచ్చిన బ్యాంక్ ఖాతాల్లో దాదాపు రూ.3,56,000 బదిలీ చేశాడు. సొమ్ము ముట్టిన తర్వాత రొడరక్ సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ కె.విజయవర్ధన్ నేతృత్వంలోని బృందం కాల్‌డాటా, బ్యాంక్ స్టేట్‌మెంట్‌ల ఆధారంగా ఢిల్లీలో గొడ్విన్ ఇబే, రొరెల్లిన్ హమార్ స్థానిక పోలీసుల సహకారంతో అరెస్టు చేశారు.

ముగ్గురు డాక్టర్లపై కేసు నమోదు

తన సంతకం ఫోర్జరీ చేశారని మరో డాక్టర్ ఫిర్యాదు

గచ్చిబౌలి: అవయవమార్పిడికి సంబంధించి ముగ్గురు డాక్టర్లపై కేసు నమోదు చేసిన సంఘటన గచ్చిబౌలి పరిధిలో చోటుచేసుకుంది. సీఐ చంద్రకాంత్ కథనం మేరకు.. స్థానిక కాంటినెంటల్ హాస్పిటల్‌లో అవయవమార్పిడి చేసేందుకు సంతకాన్ని ఫోర్జరీ చేశారని డాక్టర్ ప్రవీణ్‌కుమార్ గత నెల 16న గచ్చిబౌలి పీఎస్ ఫిర్యాదు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ అక్తర్ జమాన్ (45) కిడ్నీ మార్పిడి కోసం గత ఏడాది ఆగస్టులో కాంటినెంటల్ హాస్పిటల్‌లో చేరాడు. తన బంధువు కిడ్నీ దానం చేస్తున్నట్లు చెప్పడంతో హాస్పిటల్‌కు చెందిన ఎథిక్స్ కమిటీ సభ్యులు డాక్టర్ హరీష్ మీనన్, డాక్టర్ గోకుల్ ప్రేమ్‌కుమార్, డాక్టర్ రమేష్‌కృష్ణ, డాక్టర్ ఎస్.ప్రవీణ్ కిడ్నీ మార్పిడిపై చర్చించగా, కిడ్నీ దానం చేసే వ్యక్తి అతని బంధువు కాదని ప్రవీణ్ వారితో విభేదించారు. అనంతరం వారు తన సంతకాన్ని ఫోర్జరీ చేసి గత దాది సెప్టెంబర్‌లో కిడ్నీ మార్పిడి చేసినట్లు ఫిర్యాదులోపేర్కొన్నట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు లేఖ రాశామని, ఫోర్జరీకి సంబంధించిన డాక్యుమెంట్లను ఎఫ్ఎస్ఎల్‌కు పంపినట్లు తెలిపారు. ఫోర్జరీ చేసినట్లు రుజువైతే సదరు డాక్టర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

షాపింగ్‌మాల్‌లో కింద పడి బాలుడికి గాయాలు


గాయపడిన అభిరామ్

సుల్తాన్‌బజార్: షాపింగ్ మాల్‌లోని రెండో అంతస్తులో ఉన్న ఎస్కలేటర్‌పై నుంచి కింద పడడంతో బాలుడికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు, పోలీసుల కథనం మేరకు. ఎస్‌రావు నగర్‌కు చెందిన సుధాకర్, సౌజన్య దంపతులు తమ కుమారుడు అభిరామ్(3) తో కలిసి మంగళవారం సాయంత్రం కాచిగూడ క్రాస్ రోడ్స్‌లోని బిగ్‌బజార్ షాపింగ్ మాల్‌కు వెళ్లారు. వారు అక్కడ షాపింగ్ చేస్తుండగా అభిరామ్ సైకిల్‌తో ఆడుకుంటూ రెండవ అంతస్తులో ఉన్న ఎస్కలేటర్‌పై నుంచి కింద పడటంతో తీవ్రగాయాలయ్యాయి. తల్లిదండ్రులు అతడిని లక్డీకాపూల్‌లోని లోటస్ ఆసుపత్రికి తరలించారు. అభిరామ్ చిన్నాన్న కరుణాకర్ బిగ్‌బజార్ యజమాన్యంపై బుధవారం సుల్తాన్‌బజార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బిగ్‌బజార్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

బిగ్‌బజార్ యాజమాన్యం, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే అభిరామ్ గాయపడ్డాడని బాలల హక్కుల సంఘం అధ్యక్షురాలు అనురాధారావు అన్నారు. మాల్ యాజమాన్యం, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల ఇళ్లపై ఏసీబీ దాడులు


సోదాలు నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులు

సోమాజీగూడ: ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల నివాసాల్లో ఏసీబీ అధికారులు మూకుమ్మడి దాడులు నిర్వహించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న అదిలాబాద్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎడం బాపూజీకి చెందిన సోమాజీగూడ శాంతి శిఖర అపార్ట్‌మెంట్, బంజ్జగూడ, అదిలాబాద్ కార్యాలయాల్లో బుధవారం ఏసీబీ డీఎస్పీ సాయిబాబ నేతృత్వంలో అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. బాపూజీ సతీమణి మేడ్చల్ ఎస్ఐగా పనిచేస్తున్నట్లు తెలుసుకుని ఆమె కార్యాలయంలోనూ సోదాలు చేశారు. ఈ సందర్భంగా 168 గ్రాముల బంగారం, 100 గ్రాముల బంగారు నాణేలు, 1 కిలో వెండి, రూ.2 లక్షల నగదు, ఇతర పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు మొత్తం ఆరు అకౌంట్లు ఉన్నాయని గుర్తించామని, మరో బ్యాంక్ లాకర్ ఉందని నిర్ధారించామన్నారు. బండ్లగూడలో విల్లా, పలు వ్యవసాయ భూములు ఉన్నట్లు తనిఖీల్లో వెల్లడైనట్లు అధికారులు పేర్కొన్నారు.

దొంగల అరెస్టు

• నిందితుల్లో ఇద్దరు మైనర్లు

మల్కాజిగిరి: ద్విచక్రవాహనదారుడిని బెదిరించి దోపిడీకి పాల్పడిన కేసులో ఒకరిని అరెస్ట్ చేసిన పోలీసులు, ఇద్దరు మైనర్లను హోంకు తరలించారు. మల్కాజిగిరి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ యాదయ్య కథనం ప్రకారం..నర్సింహారెడ్డినగర్‌కు చెందిన సామెన్ ఎలక్ట్రీషియన్‌గా పని చేసేవాడు. అతని వద్ద ఇద్దరు మైనర్లు పనిచేస్తున్నారు. ఈ నెల 17న మౌలాలి ఫ్లైవోవర్ బ్రిడ్జి పై నాగారంకు చెందిన వృధ్వీరాజ్ అనే వ్యక్తి బైక్‌పై వెళుతుండగా అతడిపై దాడి చేసి, రూ.12 వేల నగదు, బైక్ ఎత్తుకెళ్లారు. బుధవారం మల్కాజిగిరి పోలీసులు మీర్జాలగూడ వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి నగదు, వాహనాన్ని స్వాధీనం చేసుకొని సామెన్‌ను అరెస్ట్ చేసి, ఇద్దరు మైనర్లను జువైనల్‌హోంకు తరలించారు.

ఈవ్ టీజర్లపై షీటీమ్స్ ఉక్కుపాదం



సాక్షి, సిటీబ్యూరో: అమ్మాయిలను వేధిస్తున్న ఈవ్‌టీజర్లపై సైబరాబాద్ షీటీమ్స్ ఉక్కుపాదం మోపుతున్నాయి. గత మూడు వారాల్లో 30 మందిపై కేసులు నమోదు చేశాయి. వీటిలో 13 ఈవ్‌టీజింగ్, ఏడు సెల్‌ఫోన్ వేధింపులు, 10 పబ్లిక్ న్యూసెన్స్ కేసులు ఉన్నాయి. వీరికి సైబరాబాద్‌లోని క్రైమ్ ఆగనెస్ట్ ఉమెన్ సెల్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. మరోమారు ఈవ్‌టీజింగ్ చేస్తూ దొరికితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌన్సెలింగ్‌కు ఈవ్‌టీజర్లతో పాటు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

ఏమి చూస్తున్నారు.. చేస్తున్నారు..!



• విద్యార్థుల ఇంటర్నెట్ వినియోగంపై పాఠశాలల నజర్..!
• సీబీఎస్‌ఈ తాజా నిబంధనల అమలుపై పాఠశాలల కసరత్తు...
• పాఠశాలల ఆవరణలో నెట్, స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాల వినియోగంపై ఆంక్షలు..

సాక్షి,సిటీబ్యూరో: పాఠశాలల్లో ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్ల వినియోగంపై దృష్టి పెట్టాలని, పెడ ధోరణులకు చెక్‌పెట్టాలని ఇటీవల సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేయడంతో గ్రేటర్ పరిధిలో పలు పాఠశాలల యాజమాన్యాలు ఇప్పుడిప్పుడే ఈ అంశంపై దృష్టి సారించాయి. మహానగరం పరిధిలో సుమారు 200 వరకు ఉన్న సీబీఎస్‌ఈ పాఠశాలల్లో సుమారు 50 వేలమంది విద్యార్థినీ, విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో పలువురు తాము వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, స్మార్ట్‌ఫోన్లలో వారి చదువులు, మానసిక వికాసం, వ్యక్తిత్వంపై దుష్ప్రభావం చూపే అశ్లీల సైట్లు, అవాంఛనీయ సమాచారాన్ని వీక్షిస్తుండడం, డ్రగ్స్ బారిన పడుతుండడంతో వారి భవిష్యత్ తీవ్రంగా దెబ్బతింటున్న నేపథ్యంలో ఈ మార్గదర్శకాలు జారీచేసిన విషయం విదితమే. తాజాగా నగరంలోని పలు పాఠశాలలు పాఠశాల ఆవరణ, ప్లేగ్రౌండ్లు, ఆడిటోరియం, బస్సుల్లో సురక్షిత ఇంటర్నెట్ వినియోగం, డిజిటల్ మాధ్యమాలను వినియోగిస్తోన్న విద్యార్థులను ఒక కంట కనిపెట్టే యంత్రాగాన్ని ఏర్పాటు చేసుకునే దిశగా కసరత్తు ప్రారంభించినట్లు తెలిసింది. ప్రధానంగా లీజర్ పీరియెడ్స్ ,ఆట సమయాలు, కంప్యూటర్ ల్యాబ్‌లలో విద్యార్థులు గడుపుతున్నప్పుడు వారిపై సరైన పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పాఠశాలల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. పాఠశాలల ఆవరణలోకి స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్లెట్స్‌ను తీసుకురావద్దని ఇప్పటికే విద్యార్థులకు స్పష్టం చేసినట్లు తెలిపాయి.

అమలుకు చర్యలు షురూ...!

• విద్యార్థులు తమ వెంట తీసుకొచ్చే ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, మొబైల్స్, ట్యాబ్స్‌లలో అవాంఛనీయ సమాచారాన్ని నిక్షిప్తం చేసుకోవడం, రికార్డు చేయడం, అశ్లీల ఆడియో, విజువల్ దృశ్యాలను వీక్షించడం, దృశ్యాలు చూడడం వంటి పరిణామాలను నిరోధించడం.
• ఐప్యాడ్స్, డీవీడీ,సీ డీప్లేయర్లు, గేమింగ్ యాప్‌లు, ట్యాబ్లెట్స్, పీసీ, వినియోగంపై పాఠశాల యాజమాన్యం లేదా ప్రిన్సిపాల్ అనుమతితో మాత్రమే వీటిని వినియోగించుకునేలా చర్యలు తీసుకునేందుకు పలు పాఠశాలలు సన్నద్ధమౌతున్నాయి.
• విద్యార్థులు పాఠశాల బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్నప్పుడు వారు వినియోగించే స్మార్ట్ ఫోన్లలో ఎలాంటి సమాచారాన్ని వీక్షిస్తున్నారో ఇటు పాఠశాలల ప్రిన్సిపాల్స్, అటు ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లు పర్యవేక్షణ ఉండేలా చర్యలు.
• విద్యార్థులు వ్యక్తిగతంగా వినియోగిస్తున్న కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లలో అవాంఛనీయ సమాచారం ఉండకుండా ఫిల్టర్ చేసే విషయంలో ఇటు తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు దృష్టిసారించాలి.
• పలు పాఠశాలల యాజమాన్యాలు ఇక నుంచి తమ పాఠశాలల్లో లైసెన్స్‌డ్ వర్షన్ గల సాఫ్ట్‌వేర్ వినియోగంపై దృష్టిసారించాయి.
• పాఠశాలల్లో వినియోగించే కంప్యూటర్లు, ఇంటర్నెట్ మాధ్యమాల్లో అశ్లీల సైట్లను నిషేధించే అంశంపై దృష్టిపెట్టాయి.
• పై సీబీఎస్‌ఈ నిబంధనలను అమలుచేయని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని సీబీఎస్‌ఈ బోర్డు స్పష్టంచేసిన నేపథ్యంలో నగరంలో పలు పాఠశాలలు ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టిసారించడం విశేషం.

అయ్యో..ఎంత కష్టం

• నాన్న వదిలేశాడు
• అమ్మ అనారోగ్యంతో మృతి
• అనాథలైన చిన్నారులు

అల్వాల్: భర్త వదిలేయడంతో బిడ్డలను తీసుకుని నగరానికి వలసవచ్చిన ఓ తల్లి మృతి చెందడంతో ఇద్దరు చిన్నారులు అనాథలుగా మారారు. వివరాల్లోకి వెలితే... నిజామాబాద్‌జిల్లా బికనూర్‌కు చెందిన బండారి వెంకటేశ్వర్లు, లక్ష్మి దంపతులకు ఇద్దరు సంతానం. కొంతకాలం క్రితం భర్త లక్ష్మిని వదిలివేయడంతో ఆమె పిల్లలను తీసుకుని నగరానికి వలస వచ్చింది. అల్వాల్ మచ్చ బొల్లారంలో ఉంటూ కూలీగా పని చేస్తూ బిడ్డలను పోషించుకునేది. బుధవారం ఉదయం లక్ష్మి నిద్ర లేవకపోవడంతో చిన్నారులు పక్కింటికి వెళ్లి తమ తల్లి నిద్రలేవడం లేదని చెప్పారు. దీంతో స్థానికులు అక్కడికి వెళ్లి చూడగా లక్ష్మి మృతి చెందింది.కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పిల్లలు రాణీ(8) లోకేష్(6)లను ఆశ్రమానికి తరలించారు. తండ్రి వదిలేయడం, తల్లి మృతిచెందడంతో అనాథలుగా మారిన చిన్నారుల రోధన స్థానికులను కలచివేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు బికనూర్ పోలీసులకు సమాచారం అందించారు.



అనాథలైన చిన్నారులు



లక్ష్మి మృతదేహం

చెలామణిలో లేని టర్కీ కరెన్సీ స్వాధీనం

• ఇద్దరి అరెస్టు



సాక్షి, సిటీబ్యూరో: చెలామణిలో లేని టర్కీ కరెన్సీ లీరాసీలను అంటగట్టేందుకు యత్నించిన ఇద్దరు నిందితులను మధ్య మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వీరి నుంచి రూ. 10 కోట్ల విలువైన కాలం చెల్లిన లీరాసీలను స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ బి.లింబారెడ్డి బుధవారం వెల్లడించారు. ప్రకాశం జిల్లా, పేరాలలోని జాన్‌పేటకు చెందిన సుబ్బారావు గతంలో బేగంపేట ప్రకాష్‌నగర్‌లో ఉండేవాడు. మేస్త్రీగా వస్తున్న ఆదాయంతో జీవనం కష్టం కావడంతో తన స్వస్థలానికి వెళ్లిపోయాడు. పేరాలలోని ఓ ప్రార్థన స్థలంలో పని చేస్తున్న అతడి స్నేహితుడు నాగేశ్వరరావు తన వద్ద టర్కీ కరెన్సీ ఉందని, దానిని మార్పిడి చేస్తే కమీషన్ ఇస్తానని చెప్పడంతో సుబ్బారావు అందుకు అంగీకరించాడు. అతను రూ.10 లక్షల డినామినేషన్‌తో ఉన్న 100 లీరాసీలను ఇచ్చాడు. దీని హైదరాబాద్‌లో మార్పిడి చేయాలని భావించిన సుబ్బారావు తనకు పరిచయస్తుడైన భోలక్‌పూర్ వాసి, కారు డ్రైవర్ ఎండీ జహంగీర్‌ను సంప్రదించాడు. రూ.10 కోట్ల విలువైన లీరాసీలను రూ.23 లక్షలకు మార్పిడి చేస్తే రూ.3 లక్షలు కమీషన్‌గా ఇస్తానని చెప్పడంతో జహంగీర్ అంగీకరించాడు. దీంతో లీరాసీలను తీసుకుని సుబ్బారావు నగరానికి చేరుకున్నాడు. ప్రస్తుతం అవి చెలామణిలో లేవని తెలిసినా ఎవరో ఒకరికి అంటగట్టి మోసం చేయాలని పథకం వేశారు. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం న్యూ బోయగూడలోని ఓ హోటల్ వద్ద ఉండగా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సాయిని శ్రీనివాసరావు నేతృత్వంలోని బృందం దాడి చేసి వారిని అదుపులోకి తీసుకుంది. వీరి నుంచి 100 లీరాసీలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసును తదుపరి చర్యల నిమిత్తం గాంధీనగర్ పోలీసులకు అప్పగించింది.

పుష్పమిత్ర భార్గవ సేవలు ఎనలేనివి

సంస్మరణ సభలో పలువురి నివాళి



మాట్లాడుతున్న వరప్రసాద రెడ్డి



హాజరైన ప్రముఖులు


సాక్షి, సిటీబ్యూరో: సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) వ్యవస్థాపకులు డాక్టర్ పుష్పమిత్ర భార్గవ్ సమాజానికి అందించిన సేవలు ఎనలేనివని పలువురు వక్తలు కొనియాడారు. మూఢనమ్మకాలను ప్రారదోలేందుకు ఆయన ఎంతో శ్రమించారన్నారు. బంజారాహిల్స్‌లోని లామకాన్‌లో బుధవారం సాయంత్రం అప్నా-వతన్, లామకాన్, మంథన్, సోల్ సంస్థలు సంయుక్తంగా భార్గవ సంస్మరణ సభ నిర్వహించాయి. ఈ సందర్భంగా హాజరైన 'శాంతా బయోటెక్' వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ

బయాలజీ చదవకపోయిన బయోటెక్ రంగంలో పరిశ్రమ ప్రారంభించాలనుకున్నప్పుడు తనకు భార్గవ అందించిన సపోర్ట్ మరువలేనిదన్నారు. మేధావి, పట్టుదల, సేవాదృక్పథం ఉన్న వ్యక్తి భార్గవ అని కొనియాడారు. మంథన్ వ్యవస్థాపకులు అజయ్ గాంధీ మాట్లాడుతూ ప్రతి జిల్లాలోనూ తిరిగి అక్కడి ప్రజల్లో ఉన్న మూఢ విశ్వాసాలను తొలగించడానికి భార్గవ ఎంతో శ్రమించారని, సామాన్యులలో శాస్త్రీయ దృక్కోణాన్ని పెంచేందుకు నిర్విరామంగా కృషిచేశారన్నారు. చందన చక్రవర్తి మాట్లాడుతూ మూఢనమ్మకాలను తిప్పికొట్టడంలో భార్గవ చూపిన చొరవ గొప్పదన్నారు. తాను సీసీఎంబీలో ఆయనతో పాటు 10 ఏళ్లు పనిచేశానన్నారు. మార్చ్ సంస్థ ద్వారా ప్రజల్లో మూఢ విశ్వాసాలను నిర్మూలించేందుకు ఆయన కృషిచేశారన్నారు. భార్గవ ఎంత బిజీగా ఉన్నా ప్రతి ఆదివారం డాక్టర్లు, సైంటిస్టులతో సమావేశమయ్యేవారని చెప్పారు. భార్గవ్ జీవిత కాలంలో సైన్సుతో పాటు కళలు, మూఢ విశ్వాసాల నిర్మూలన, శాస్త్రీయ దృక్పథాలు అలవర్చటంలో కృషి చేశారని, ఆయన చూపిన మార్గం అందరికీ మార్గదర్శమని అప్నావతన్ సునీతారెడ్డి అన్నారు. ఈ సభలో ప్రభుత్వ సలహాదారు పాపారావు, జగదీశ్ మిట్టల్, బి.నరసింగరావ్, సీసీఎంబీ ప్రస్తుత డైరెక్టర్ రాకేశ్ మిశ్రా, మాజీ డైరెక్టర్ మోహన్‌రావ్, సోల్ సంస్థ వ్యవస్థాపకులు జస్వీన్ జయ్‌రత్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఓం గణేశాయ నమః

మహానగరం ఆధ్యాత్మిక హంగులను పులుముకొంది. గణపతి నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమైంది. ఇప్పటికే విగ్రహాల తరలింపు ప్రక్రియ పూర్తవడంతో సిటీ మండపాలు నిండుగా కనిపిస్తున్నాయి. పండగకు ఒక్కరోజే సమయం ఉండడంతో ప్రతి గల్లీలోను మండపాలు ముస్తాబై శోభాయమానంగా దర్శనమిస్తున్నాయి. ఈసారి నగర ప్రజలు గాలి, నీరు, నేలను కలుషితం చేయని రీతిలో పర్యావరణ హిత ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారు.

– సాక్షి, సిటీబ్యూరో









సిటీపై పోలీసుల డేగకన్ను

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో గణేష్ ఉత్సవాల సందడి శుక్రవారం నుంచి ప్రారంభంకానుంది. వచ్చే నెల 5న ప్రధాన నిమజ్జనం జరిగే వరకు కోలాహలం కొనసాగుతుంది. ఈ ఏడాది హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండల్లో కలిపి దాదాపు 60 వేల మండపాలు ఏర్పాటయ్యే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు. మండపాల ఏర్పాటుకు శుక్రవారం వరకు రిజిస్ట్రేషన్ కొనసాగనుంది. గతానుభవాల, తాజా పరిణామాల నేపథ్యంలో సిటీ పోలీసులు ఈ ఉత్సవాలకు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏ దశలోనూ అసాంఘికశక్తులు రెచ్చిపోకుండా అడ్డుకట్ట వేయడం కోసం ప్రత్యేకంగా సీసీ కెమెరాలతో నిఘా, రూఫ్ టాప్ వాచ్, ఎక్కడికక్కడ కార్డన్ ఏరియాలతో పాటు నగర వ్యాప్తంగా 250 ప్రాంతాల్లో వాచ్‌టవర్లను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. మూడు కమిషనరేట్లలోని అందరు సిబ్బందికి 'స్టాండ్ టు' ప్రకటించి కచ్చితంగా విధుల్లో ఉండేలా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

సిద్ధమవుతున్న హుస్సేన్‌సాగర్..

ప్రధాన నిమజ్జన ఘట్టం జరిగే హుస్సేన్‌సాగర్ వద్ద, ఖైరతాబాద్ గణేశుడి వద్ద ఏర్పాట్లను మధ్య మండల డీసీపీ జోయల్ డెవిస్ పర్యవేక్షిస్తున్నారు. ఈ ఏడాది సాగర్‌లో 25 వేల నుంచి 30 వేల విగ్రహాలు నిమజ్జనం అవుతాయని అంచనా వేస్తున్నారు. ఈసారి ప్రతి క్రేన్ వద్దా నిమజ్జనం అవుతున్న విగ్రహాల వివరాలు, సమయాలు తెలుసుకోవడానికి క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానం ప్రవేశ పెడుతున్నారు.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి...

- మండపం వద్ద నిర్వాహకులు వలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలి. వారి ద్వారా చుట్టు పక్కల ప్రాంతాలపై నిఘా వేసి ఉంచాలి.
- గుర్తుతెలియని వ్యక్తులు ఇచ్చే వస్తువులను తీసుకోకూడదు. నిత్యం పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వస్తువులు ఉన్నాయా అనేది గమనించాలి.
- రాత్రి 10 ఉదయం 6 గంటల మధ్య లౌడ్ స్పీకర్లు వాడకూడదు.
- మండపం పై నుంచి వెళ్లే కరెంట్ తీగలు, హైటెన్షన్ వైర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.
- రాత్రి వేళ మండపంలో ఒకరు కాపలా ఉండాలి.
- మండపం దాదాపుగా మండే స్వభావం ఉన్న థర్మకోల్, చెక్క తదితర వస్తువులతో నిర్మితమవుతుంది. ఈ నేపథ్యంలో అక్కడ వెలిగించే దీపాలు, అగరబత్తీల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి.

ట్రాఫిక్ ఆంక్షలు..

ఉత్సవాలు పూర్తయ్యే వరకు ఖైరతాబాద్ మహా గణేషుడి మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ కొత్వాల్ ఎం.మహేందర్‌రెడ్డి బుధవారం ఉత్తుర్వులు జారీ చేశారు. శుక్రవారం నుంచి వచ్చేనెల 4 వరకు అమలులో ఉంటాయి.

- మింట్ కాంపౌండ్ నుంచి నెక్లెస్ రోటరీ వైపు వచ్చే ట్రాఫిక్‌ను ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ నుంచి మళ్లిస్తారు.
- రాజీవ్‌గాంధీ విగ్రహం వైపు నుంచి వచ్చే వాహనాలను నిరంకారి మీదుగా పంపిస్తారు.
- రాజ్‌దూత్ హోటల్ లైన్, ఖైరతాబాద్ మార్కెట్ వైపు నుంచి వచ్చే వాహనాలను జీహెచ్ఎంసీ వార్డ్ కార్యాలయం వరకే అనుమతిస్తారు.



మట్టి గణేశ్.. ఫుల్ జోష్..!



సిద్ధమవుతున్న నెక్నాంపూర్ నిమజ్జన చెరువు

సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ సిటీ గణపతి ఉత్సవాలను సన్నద్ధమవుతోంది. గతేడాదితో పోలిస్తే ఈసారి పాఠశాలలు, కళాశాలల్లో పీసీబీ, ఇతర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మట్టి గణపతుల ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రచారం చేశారు. పర్యావరణానికి కలిగే మేలుపై విస్తృత ప్రచారం నిర్వహించారు. దీంతో ఇంటి చిన్నారులు, మహిళలతో పాటు యువకులు, యూత్ అసోసియేషన్లు సహా కమ్యూనిటీ హాళ్లలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే కాలనీ సంఘాలు సైతం మట్టి గణేషులను ప్రతిష్ఠించనున్నాయి. గ్రేటర్ పరిధిలో ఈసారి ఇళ్లలో పూజలందుకునే 2 లక్షల చిన్న గణపతులను పంపిణీ చేసేందుకు వివిధ విభాగాలు ఏర్పాట్లు చేశాయి. పీసీబీ ఆధ్వర్యంలో 1.20 లక్షలు, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో 50 వేలు, హెచ్ఎండీఏ సుమారు 30 వేల మట్టి ప్రతిమల పంపిణీ చేయనున్నాయి. కాగా గ్రేటర్ పరిధిలో ఈసారి సుమారు 60 వేల వరకు భారీ గణనాథులను ప్రతిష్ఠించే అవకాశమున్నట్లు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి వర్గాలు తెలిపాయి. ఇందులో సుమారు 25 నుంచి 30 వేల వరకు మట్టి విగ్రహాలు ఉండవచ్చన్నారు. గతేడాది 50 వేల భారీ గణనాథులను ప్రతిష్ఠించగా.. ఇందులో 15 వేల వరకు మట్టి విగ్రహాలున్నాయన్నారు.

జీహెచ్ఎంసీ నూతనంగా నిర్మిస్తున్న 15 నిమజ్జన కొలనులివే...

కొలను	ప్రాంతం
పెద్దచెరువు	నెక్నాంపూర్
లింగం చెరువు	సూరారం
ముండ్ల కత్వ	మూసాపేట్
పత్తికుంట	రాజేంద్రనగర్
బోయిన్‌చెర్వు	హస్మత్‌పేట్
నాగోల్ చెర్వు	నాగోల్
కొత్తచెర్వు	అల్వాల్
నల్లచెర్వు	ఉప్పల్
పటాన్ చెర్వు	పటాన్‌చెరు
రాయిసముద్రం	రామచంద్రాపురం
కాయిదమ్మకుంట	హాఫీజ్‌పేట్
గురునాథ్‌చెర్వు	మియాపూర్
గోపిచెర్వు	లింగంపల్లి
దుర్గం చెర్వు	రాయదుర్గం
హుస్సేన్‌సాగర్ లేక్	అంబేద్కర్‌నగర్

నిమజ్జన ఏర్పాట్లపై మేయర్ సమీక్ష..

వేలాది వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వీలుగా గ్రేటర్ పరిధిలో ప్రస్తుతం ఉన్న పది కొలనులకు అదనంగా మరో 15 కొలనులను నిర్మించే ప్రక్రియ పూర్తికావచ్చిందని నగర మేయర్ బొంతు రామ్మోహన్ పేర్కొన్నారు. నిమజ్జన కొలనుల పనుల పురోగతిపై జీహెచ్ఎంసీ లేక్స్ విభాగం ఇంజినీరింగ్ అధికారులతో బుధవారం సమీక్షించారు. పొరుగునే ఉన్న బెంగళూరు తరహాలో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేకంగా నిమజ్జన కొలనులను (బేబీ పాండ్స్) నిర్మిస్తున్నామన్నారు. ఈ పనులన్నీ నిమజ్జనానికి రెండు రోజుల ముందే పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నగరంలో దాదాపు రూ.95 కోట్లతో 63 చెరువుల అభివృద్ధి పనులను చేపట్టగా 50 చెరువుల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.

ధూల్‌పేట్.. విగ్రహాల అడ్డా



సాక్షి, సిటీబ్యూరో: ప్రతి ప్రతిమలోనూ వైవిధ్యం.. ఆకట్టుకొనే రంగులు.. కొట్టొచ్చినట్టు కనబడే అద్భుతమైన మూర్తిమత్వం. రకరకాల భంగిమలు.. అనేక అవతారాలు.. ధూల్‌పేట్ వినాయక విగ్రహాలకు మాత్రమే ఉండే హంగులివి. ఏటా వినాయక ఉత్సవాల సందర్భంగా భారీ విగ్రహాలను విక్రయించే ఈ ప్రాంతం ఇప్పుడు సందడిగా మారింది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల నుంచి విగ్రహాల కోసం భక్త సంఘాలు తరలి వస్తున్నాయి. 3 ఇంచుల చిన్న చిన్న విగ్రహాలు మొదలుకొని 20 అడుగులకు పైగా ఉండే భారీ విగ్రహాలు సైతం ఇక్కడ సిద్ధంగా ఉన్నాయి. వినాయక విగ్రహాలకు కేరాఫ్ అయిన ధూల్‌పేట్‌లో ఈసారి అమ్మకాలపై జీఎస్టీ ప్రభావం పడింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కొబ్బరి పీచు, రంగులు, తదితర ముడి సరుకు ధరలు పెరిగాయి. రవాణా ఖర్చులు కూడా భారీగా పెరిగాయి. దీంతో విగ్రహాల ధరలకు సైతం రెక్కలొచ్చాయి.

వైవిధ్య మూర్తులు కనువిందు..

ఒకవైపు మట్టి విగ్రహాల పట్ల ప్రజల్లో ఆదరణ, అవగాహన పెరుగుతున్నప్పటికీ ధూల్‌పేట్ పెద్ద విగ్రహాలకు ఉన్న ఆదరణ మాత్రం తగ్గలేదు. 10 ఫీట్‌ల నుంచి 15 ఫీట్‌ల విగ్రహాలను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. ధూల్‌పేట్ నుంచే కాకుండా వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతిభావంతులైన కళాకారులు సైతం ఇక్కడికి వచ్చి అద్భుతమైన విగ్రహాలను రూపొందించారు. ఈ ఏడాది రాముడు, సీతలతో కలిసి కూర్చున్న గణనాథుడు, గౌతమ బుద్ధుడి ఆకృతిలో రూపొందించిన మూర్తి, నటరాజ నమూనా, రథంపై ఊరేగుతున్న గణపయ్య, సింహవాహనుడు కొలువుదీరారు. అలాగే శివాజీగా, శ్రీకృష్ణుడిగా, రాధా సమేతుడైన గోపాలుడిగా కట్టిపడేస్తున్నాడు. అర్ధనారీశ్వరుడి ఒడిలో కొలువైన బొజ్జ గణపయ్య ఆకర్షిస్తున్నాడు.

భారీగా పెరిగిన ధరలు

ధూల్‌పేట్‌లో సుమారు 200 కార్ఖానాల్లో విగ్రహాలను తయారు చేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. 30 అడుగుల భారీ విగ్రహాల నుంచి నుంచి 5 అడుగుల విగ్రహాలు వరకు ఉన్నాయి. మరోవైపు రూ.300 నుంచి రూ.500 వరకు లభించే 4 ఇంచులు, 5 ఇంచుల విగ్రహాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ధరలు భారీగా పెరగడంతో గణనాథులు నింగిలోనే విహరించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కిందటేడాది 18 అడుగుల విగ్రహం రూ.65 వేలు ఉంటే ఈసారి దాని ధర రూ.70 వేలకు పెరిగింది. 16 అడుగుల విగ్రహాలు రూ.60 వేల వరకు చెబుతున్నారు. పెరిగిన ధరలను చూసి కొనుగోలుదారులు బిత్తరపోతున్నారు. 15 అడుగుల విగ్రహాన్ని కొనేందుకు వచ్చిన వారు 10 అడుగులతో సరిపెట్టుకుంటున్నారు.



బ్రహ్మాండమైన ఆదరణ

ఎన్నో ఏళ్లుగా వినాయక విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నాం. ప్రతి ఏటా ఆదరణ పెరుగుతునే ఉంది. మట్టి విగ్రహాల సంఖ్య పెరిగినప్పటికీ మండపాల్లో మాత్రం మా విగ్రహాలనే పెడుతున్నారు.

– సుందర్ కళాకార్



ధరలు పెంచక తప్పలేదు

జీఎస్టీ వల్ల ముడిసరుకు ధరలు పెరిగాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ధర, రవాణా ఖర్చులు భారీగా ఉన్నాయి. గోడౌన్ లీజులు, అద్దె కూడా ఎక్కువయ్యాయి. దీంతో విగ్రహాల ధరలు పెంచకతప్పలేదు.

– ధన్‌రాజ్‌సింగ్, విగ్రహాల వ్యాపారి



ధూల్‌పేట్‌లో విగ్రహాలు


శతాబ్దాల చారిత్రక ఉత్సవం

సాక్షి ,సిటీబ్యూరో: వినాయక నవరాత్రి ఉత్సవాలు శతాబ్దాల సాంస్కృతిక వేడుక. విభిన్న ఆకృతుల్లో భక్తకోటిని మంత్రముగ్ధులను చేసే గణనాథుడు శతాబ్దాల క్రితమే నగరంలో కొలువుదీరాడు. 1818 నుంచి 1892 వరకు వినాయక నవరాత్రి ఉత్సవాలు కేవలం ఇళ్లకే పరిమితమయ్యాయి. 1893 తరువాతే సామూహిక ఉత్సవమైంది. స్వాతంత్రోద్యమాన్ని బలోపేతం చేసేందుకు లోకమాన్య బాల గంగాధర తిలక్ లాల్‌బాగ్‌లో మొదటిసారి నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఇలా మహారాష్ట్రలో ప్రారంభమైన ఈ వేడుక అనతి కాలంలోనే హైదరాబాద్‌లో మొదలయ్యాయి. నిజాం నిరంకుశత్వానికి ఎదురు నిలిచిన ఆర్య సమాజ్ నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించింది. ఆరో నిజాం మహబూబ్ అలీఖాన్ హయాంలో హిందువుల పండుగలకు, సంస్కృతులకు సముచితమైన స్థానం లభించింది. కానీ ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ హయాంలో బహదూర్‌యార్ జంగ్, ఖాసిం రజ్వీ నేతృత్వంలో జరిగిన అకృత్యాలను తిప్పికొట్టేందుకు ఆర్యసమాజ్ వాడ వాడలా వినాయక మండపాలను నెలకొల్పి విగ్రహాలను ఏర్పాటు చేసింది. పండిత్ నరేంద్రజీ నేతృత్వంలో వేలాది మంది కార్యకర్తలు నగరంలో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. 1950 తరువాత ఈ వేడుకలు అన్ని చోట్ల జరిగాయి. బాలాపూర్, లాల్‌దర్వాజ, మీరాలంట్యాంక్ , ఖైరతాబాద్ తదితర ప్రాంతాల్లో అందమైన బొజ్జగణపయ్యలు కొలువుదీరారు. పాతబస్తీలోని బారాగల్లి కబూతర్‌ఖానాలో 109 ఏళ్లుగా వినాయకుడు పూజలు అందుకుంటున్నాడు. నిజాం కాలంలో లక్ష్మయ్య, ఎంకమయ్య హుస్సేనీ ఆలం బారాగల్లీలో చిన్న వినాయకుడిని ప్రతిష్ఠించారు. ఇప్పుడు అక్కడ బలివీర్ భక్తసమాజ్ వేడుకలను నిర్వహిస్తోంది. మీరాలంమండి వినాయకుడికి 141 సంవత్సరాల చరిత్ర ఉన్నట్లు స్థానికులు చెబుతారు. ఇక 1953లో అప్పటి స్వాంతంత్ర్య సమరయోధుడు శంకర్ ఖైరతాబాద్‌లో ఒక్క అడుగు ఎత్తు వినాయకుడితో వేడుకలను ప్రారంభించారు. ఇప్పటి వరకు ఖైరతాబాద్ గణపయ్య భక్తకోటి నీరాజనాలనందుకుంటూనే ఉన్నాడు.



గత ఏడాది ఖబూతర్ ఖానా గణేశుడు

నేత్రాలంకరణ..




ఖైరతాబాద్: మూడు నెలల పాటు అద్భుతంగా 57 అడుగుల ఎత్తులో రూపుదిద్దుకున్న శ్రీ చండీ కుమార అనంత మహాగణపతికి బుధవారం సాయంత్రం శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ కన్నులు అమర్చారు. నేత్రోత్సవంతో మహాగణపతి తయారీ పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. గురువారం మధ్యాహ్నం వరకు కర్రలు పూర్తిగా తొలగించి మహాగణపతి భక్తులకు దర్శనమిచ్చేలా చేస్తామని ఉత్సవ కమిటి అధ్యక్షుడు సింగరి సుదర్శన్ తెలిపారు.




మహా గణపతికి భారీ కండువా..


ఖైరతాబాద్ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో 75 అడుగుల భారీ చేనేత కండువా, జంధ్యాన్ని వినాయకచవితి రోజు ఉదయం 7 గంటలకు మహాగణపతికి సమర్పిస్తామని పద్మశాలీ సంఘం ఖైరతాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు కడారి శ్రీధర్ తెలిపారు. మహాకాల సదాశివుడికి 10 అడుగుల కండువా, జంధ్యం, చండీమాతకు పట్టువస్త్రాలు, మహిశాసుర మర్దినికి పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ సమర్పిస్తామన్నారు. ఈ వస్త్రాలను బుధవారం ప్రదర్శించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఖైరతాబాద్ నియోజకవర్గం గౌరవ అధ్యక్షుడు కొండయ్య, ప్రధాన కార్యదర్శి ఏలె స్వామి తదితరులున్నారు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగు తుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాల లోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?







జవహర్‌నగర్ ప్రధాన రహదారిలో రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న వృద్ధులు



యాతన

నడిచేందుకు కాళ్లలో సత్తువలేక వృద్ధులు, అంగవైకల్యంతో అడుగు వేయలేని స్థితిలో ఉన్న వికలాంగులు పింఛన్ డబ్బులు అందక వారు పడుతున్న బాధలు వర్ణనాతీతం. జవహర్‌నగర్‌లో గత 15 రోజులుగా ఫించన్ తీసుకోవడం కోసం వృద్ధులు ప్రతీ రోజు ప్రభుత్వ కార్యాలయానికి వస్తున్నారు. కానీ అక్కడ అధికారులు ఎవరూ ఉండటంలేరు. కార్యాలయం వద్ద నిలువ నీడ ఉండదు. తాగేందుకు నీళ్లు లేవు. చేసేదేమి లేకా ఎండలోనే పింఛన్ డబ్బుల కోసం వేచి చూస్తూ నీరసించి సొమ్మసిల్లిపోతున్నారు. జాప్యం చేస్తున్న వారికి వీరిలో వాళ్ల అమ్మమ్మలు, తాతలు కనిపించడం లేదా అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– జవహర్‌నగర్



పింఛన్ కోసం వచ్చి నీరసించిన వృద్ధులు

- పింఛన్ కోసం వృద్ధుల, వికలాంగుల అవస్థలు
- 15 రోజులుగా పంచాయితీ కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు
- చేసేది లేక నిరసనకు దిగిన పింఛన్‌దారులు

చేసేది లేక నిరసనకు దిగిన పింఛన్‌దారులు...

వందలాది మంది వృద్ధులు, వికలాంగులు బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం వరకు పింఛన్ కోసం ఎదురు చూశారు. ప్రభుత్వ కార్యాలయం వద్ద కనీస సౌకర్యాలు లేవు. 12 గంటలైనా ఏ అధికారి రాక పోడంతో అలసి విసిగిపోయిన వృద్ధులు చేసేదేమి లేక జవహర్‌నగర్ ప్రధాన రహదారిపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. దీంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయ్యింది. విషయం తెలుసుకున్న జవహర్‌నగర్ సీఐ ఉమా మహేశ్వరరావు సంఘటనా స్థలానికి సిబ్బందిని పంపించారు. దీంతో సర్పంచ్ మల్లేశ్, పోలీసు సిబ్బంది ఉన్నతాధికారులతో మాట్లాడి ఈనెల 26న పింఛన్లు అందజేస్తారని హామీ ఇవ్వడంతో వృద్ధులు ధీనంగా వెనుదిరిగారు.

ముసలోళ్లని ఇదేం తిప్పడయ్యా.....

ఈ వయస్సులో మమ్మల్ని ఈ విధంగా తిప్పుడం సరికాదు. కండ్లు సరిగా కనబడతలేవు. వారం రోజులుగా ఫించన్ కోసం వచ్చి పోతున్నా. పైసలు ఇస్తాలేరు. రేపు మాపు అంటూ తిప్పుతున్నారు. మా పైసలను బ్యాంకుల్లో జమ చేయండి.

జయమ్మ, వృద్ధురాలు, జవహర్‌నగర్



పింఛన్ ఎప్పుడిస్తరో...

నేను వికలాంగుడిని నన్ను పట్టుకునేవారు లేరు. ఫించన్ కోసం ప్రతీ నెల ఆటోలో వచ్చి పోతున్నా. వచ్చిన ఫించన్ ఆటోలో రానుపోనుకే సరిపోతుంది. పింఛన్ ఎప్పుడిస్తరో ఎవరు చెప్పడంలేదు.

అంజయ్య,
అంబేద్కర్‌నగర్

గొర్రెల పంపిణీపై కలెక్టర్ అసంతృప్తి

కీసరటౌన్: జిల్లాలో గొర్రెల పంపిణీ లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంవీ రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో పశుసంవర్ధక శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గొర్రెల పంపిణీలో మేడ్చల్ జిల్లా చివరి స్థానంలో ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పంపిణీలో ఏదైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా లక్ష్యం 2,945 యూనిట్ల పంపిణీ కాగా, ఇప్పటి వరకు 1,020 యూనిట్లు మాత్రమే పంపిణీ చేయటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజు 50 నుంచి 100 యూనిట్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాంతారావు

సాక్షి, మేడ్చల్ జిల్లా: వచ్చే నెల 8న నిర్వహించ తలపెట్టిన మేడ్చల్ కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు కార్యకర్తలకు పిలునిచ్చారు. బుధవారం బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ జిల్లా పదాధికారుల సమావేశంలో ఆయన మట్లాడుతూ.. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్యం సిద్ధిస్తే... తెలంగాణలో మాత్రం నిజాం నిరంకుశ పాలనకు 1948 సెప్టెంబర్ 17న ఇక్కడి ప్రజలు చరమగీతం పాడటంతో స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అందుకే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ డిమాండ్ చేస్తోందన్నారు. అయినా.. కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని దుయ్యపట్టారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంఐఎంకు తలొగ్గి విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించనందుకు నిరసనగా సెప్టెంబర్ 8న కలెక్టరేట్ ముట్టడి చేపడుతున్నామన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు ఆనంద్, మోహన్‌రెడ్డి, సత్తిరెడ్డి, రాజ్యలక్ష్మి, సుజాత, రామకృష్ణ, వెంకటేశ్, హరినాయక్, శ్రీనివాస్, రజినీరెడ్డి, సులోచన పాల్గొన్నారు.

నవరాత్రులకు పటిష్ట బందోబస్తు

- సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్యా

కీసర: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలో పటిష్ట బందోబస్తు నిర్వహించనున్నట్టు సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్యా అన్నారు. బుధ వారం మండలంలోని రాంపల్లి పాతచెరువును ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ప్రతీ సంవత్సరం రాంపల్లి పాత చెరువు వద్ద వినాయక నిమజ్జనోత్సవం జరుగుతుందన్నారు. ఈసీఐఎల్, చర్లపల్లి, నాచారం, కుషాయిగూడ, కీసర మండలంలోని వివిధ గ్రామాల నుంచి వినాయక విగ్రహాలను ఇక్కడకు తరలించి నిమజ్జనం చేస్తారన్నారు. గ్రామాల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారు స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలు నిషేధమన్నారు. సీపీ వెంట డీసీపీ తరుణ్‌జోషి, ఆర్‌డీఓ హనుమంత రెడ్డి, తహసీల్దార్ ఉపేందర్‌రెడ్డి, ఏసీపీ రఫీక్, సీఐ సురేందర్‌గౌడ్ ఆయా శాఖల అధికారులు, సర్పంచ్ జ్యోతిసురేష్ ఉన్నారు.

'ఓటర్ల జాబితా సవరణ వేగవంతం చేయండి'

కీసరటౌన్: జిల్లాలోని అర్బన్ ప్రాంతంలోని కుత్బుల్లాపూర్, ఉప్పల్, కూకట్‌పల్లి, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో ఓటర్ల జాబి తా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఓటర్ల జా బితా పరిశీలకుడు విష్ణు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్‌ఓలతో ఓటర్ల జాబితా సవరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణను గూగుల్ మ్యాప్ ద్వారా పరిశీలిం చటం జరుగుతుందన్నారు. ఒకే కుంటుంబంలోని సభ్యులు వేర్వేరు పోలింగ్ స్టేషన్లలో ఓటు వేయడాన్ని నివారించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ట్యాబుల్ ద్వారా ఇంటింటికీ వెళ్లి ఓటర్ లిస్టుల సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందని, దీన్ని త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో డీఆర్‌ఓ సురేందర్‌రావు, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎన్నికల తహసీల్దార్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి బాధ్యత సర్పంచ్‌లదే..



సమావేశంలో పాల్గొన్న ఎంపీ మల్లారెడ్డి, కలెక్టర్ ఎంవీ రెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్: గ్రామాల అభివృద్ధి బాధ్యత పూర్తిగా సర్పంచులదేనని, మంచి పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోవాలని జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలపై కుత్బుల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో వంద శాతం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. పదిహేను రోజుల లోపు ప్రతి గ్రామంలో 40 వేల మొక్కలు నాటే టార్గెట్‌ను అధిగమించాలన్నారు.

దేశంలోనే మేడ్చల్ జిల్లాను బహిరంగ మల మూల మూత్ర విసర్జన రహిత జిల్లాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. గ్రామాల్లో ముఖ్యంగా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇళ్ల వద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి రిక్షాల్లో వేసేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. ఇది రోగాల సీజన్ అని, గ్రామాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లా అభివృద్ధి కోసం కలెక్టర్ ఎంవీ రెడ్డి ఎంతో శ్రమిస్తున్నారని, దేశంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా ఓడీఎఫ్ జిల్లాగా ప్రకటించడం ఆయన పనితనానికి నిదర్శనమన్నారు. ఎంపీపీ సన్న కవిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీపీఓ సురేష్‌మోహన్, జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఆర్డీఓ మధుసూదన్, ఎంపీడీఓ కె.అరుణ, తహసీల్దార్ మల్లయ్య, ఈఓఆర్డీ జ్యోతిరెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, మాసాని రవీందర్ యాదవ్, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లే కీలకం..

గ్రామాల్లో సర్పంచ్‌లకు సర్వాధికారాలు ఉన్నాయని, ముఖ్యంగా ఆదాయ వనరులను పెంచుకోవడంతో పాటు వ్యయాలు తగ్గించుకుని అభివృద్ధి పనులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గుతాయని, మండల పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. పారిశుధ్య పనులు చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు మానవతా దృక్పథంతో రూ.12 వేలకు మించి జీతాలు అందించాలన్నారు.

నలుగురు సర్పంచ్‌లకు షోకాజ్ నోటీసులు..

కలెక్టర్ నిర్వహించిన సమీక్ష సమావేశానికి గైర్హాజరైన దూలపల్లి సర్పంచ్ చింతలక్ష్మి, డీపోచంపల్లి సర్పంచ్ రాముగౌడ్, గాగిల్లాపూర్ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, ప్రగతినగర్ సర్పంచ్ శాంతాకుమారిలకు షోకాజ్ నోటీసులు అందించాలని కలెక్టర్ డీపీఓ సురేష్‌మోహన్‌ను ఆదేశించారు.

వినాయకుడి కోసం ధర్నా

రామంతపూర్: గణేష్ విగ్రహం ఏర్పాటు విషయంలో రెండు గ్రూప్‌ల మధ్య చోటు చేసుకున్న వివాదం ముదిరి గందరగోళానికి దారితీసింది. వివరాల్లోకి వెళితే..రామంతపూర్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా ఎస్సామ్మార్ స్కైసిటీ అపార్ట్‌మెంట్‌లో బుధవారం రాత్రి గణేష్ విగ్రహం ఏర్పాటు విషయంలో అపార్ట్‌మెంట్‌లోని రెండు గ్రూపుల మధ్య వివాదం నెలకొంది. దీంతో ఒక గ్రూప్ సభ్యులు ప్రధాన రహదారిపై ధర్నాకు పూనుకోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ నర్సింగ్‌రావు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలతో చర్చించారు. ఓ గ్రూప్‌నకు చెందిన గణేషుడిని అపార్ట్‌మెంట్ బయటకు తరలించడంతో సమస్య సద్దుమణిగింది.

మట్టి గణపతులనే పూజించాలి


మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న కమిషనర్ రాంరెడ్డి

ఘట్‌కేసర్ టౌన్: పర్యావరణాన్ని పరిరక్షించాలంటే రసాయన విగ్రహాలకు స్వస్తి పలకాలని ఫెస్టివ్ ఫోక్స్ కల్చరల్ ఆర్ట్స్ అసోసియేషన్ చైర్‌పర్సన్ ఎడ్లపాటి ఉమ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పీఓపీ విగ్రహాల తయారీలో సీసం, ట్రామ్, అర్సినిక్ కాపర్, కార్బోనియం, జింక్, క్రోమియం వంటి విషరసాయనాలను వినియోగించడంతో సహజ సిద్ధమైన భూమి, గాలి, నీరు కలుషితమై మానవులకు శ్వాసకోస, చర్మ, రక్త సంబంధ వ్యాధులు ప్రబలుతాయన్నారు. వినాయక చవితి సందర్భంగా సంస్కృతి టౌన్‌షిప్‌లో మట్టివిగ్రహాలను ఉచితంగా అందజేస్తామన్నారు.

మట్టి విగ్రహాలను పంపిణీ..

మేడ్చల్: నగర పంచాయతీ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు మట్టి వినాయకులను నగరపంచాయతీ కమిషనర్ రాంరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకట్‌గోపాల్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంచందర్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఏసీబీ సోదాలు


మేడ్చల్ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సోదాలు చేస్తున్న ఏసీబీ అధికారులు

మేడ్చల్: అదిలాబాద్ జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ బాబురావుపై ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని కేసు నమోదు కావడంతో బుధవారం జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సోదాలు చేశారు. బాబురావు భార్య విజయలక్ష్మి మేడ్చల్ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఎస్‌టీఓగా పని చేస్తున్నారు. కార్యాలయ సిబ్బంది మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఎస్‌టీఓ విజయలక్ష్మి చాంబర్‌లో అధికారులు క్షుణంగా తనిఖీ చేశారు. సాయంత్రం 4 గంటల వరకు ఏసీబీ సోదాలు కొనసాగాయి. ఎస్‌టీఓ విజయలక్ష్మి బుధవారం విధులకు రాకపోవడంతో ఏసీబీ అధికారులు ఇన్‌చార్జ్ డీటీఓ శ్రీనివాస్, ఎస్‌టీఓ కరుణాకర్ రెడ్డిల సమక్షంలో వివరాలు నమోదు చేసుకున్నారు.

గ్రామ ఆదాయాన్ని పెంచేందుకు ఆస్తిపన్ను పెంపు


నాగారం గ్రామపంచాయతీ సమావేశం

కీసర: నాగారం గ్రామపంచాయతీ పరిధిలోని గృహ, వాణిజ్య సముదాయాల ఆస్తి పన్నును పెంచేందుకు బుధవారం పాలకవర్గం తీర్మాణించింది. సర్పంచ్ కౌకుట్ల చంద్రారెడ్డి అధ్యక్షతననిర్వహించిన సమావేశంలో గ్రామ పంచాయతీలకు ఆదాయాన్ని పెంపొందించేందుకు కొత్తగా జీఓను విడుదల చేసిందన్నారు. గ్రామ కంఠంలోని ఇళ్లకు కూడా పెంచిన పన్ను పెంపుపై కొందరు వార్డు సభ్యులు అభ్యంతరం తెలియజేశారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ బిజ్జశ్రీనివాస్, నర్సింగ్‌రావు, జగన్‌మోహన్‌రెడ్డి, అర్చన, వెంకట్‌రెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

మూడో వార్డు సభ్యుడిపై చర్యలు తీసుకోవాలి


కార్యాలయం ఎదట ధర్నాకు దిగిన స్వప్న, మద్దతు తెలుపుతున్న కాలనీవాసులు

కీసర: తనను కించ పరిచే విధంగా మాట్లాడిన వార్డు సభ్యుడిపై చర్యలు తీసుకోవాలని బుధవారం నాగారం 7వ వార్డు సభ్యురాలు స్వప్న పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. తారపూరికాలనీల్లో కాలనీ రోడ్డును కొంత మేర ఆక్రమించి ఓ గృహ నిర్మాణం జరుగుతోందని కాలనీవాసుల ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో గృహ నిర్మాణాన్ని పరిశీలించి ఆ పనులు నిలిపేయాలని గ్రామ కార్యదర్శి వెంకట్‌రెడ్డికి ఫిర్యాదు చేశానన్నారు. దీంతో గృహ నిర్మాణదారుడి తరపున 3వ వార్డు సభ్యుడు కౌకుట్ల శ్రీనివాస్‌రెడ్డి తనను కించపరిచే విధంగా మాట్లాడారని ఆరోపించింది. ఇదే విషయమై సర్పంచ్ చంద్రారెడ్డి, ఉపసర్పంచ్ బిజ్జశ్రీనివాస్‌లు కౌకుట్ల శ్రీనివాస్‌రెడ్డి చేత క్షమాపణ చెప్పిస్తామని హామీ ఇవ్వడంతో స్వప్న ధర్నాను విరమించుకున్నారు.

కీసర ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

కీసర: తెలంగాణ సర్వశిక్ష అభియాన్ కింద గతంలో కీసర మండలం నందు క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌గా పని చేసిన యెర్ర నర్సింహ(39) బుధవారం గుండె పోటుతో మరణించారు. కీసర ఎంఈఓ శశిధర్ వేధింపుల వల్లే నర్సింహకు గుండె పోటు వచ్చిందని రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ తెలిపింది. వెంటనే కీసర ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా నర్సింహ కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని, ఆయన భార్యకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. లేకుంటే తమ సంఘం తరపున పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామని హెచ్చరించారు. టీఎస్‌ఎస్‌ఏ, జేఏసీ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, రవికుమార్, గిరిష్ తదితరలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కేంద్ర అధికారులు


సరుకుల నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

ఘట్‌కేసర్ టౌన్: ఘట్‌కేసర్ పట్టణంలోని జెడ్పీ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సీనియర్ కన్సల్టెన్సీ రూటెన్ ఆధ్వర్యంలోని కేంద్ర అధికారుల బృందం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన వడ్డింపుపై విద్యార్థులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వంట తయారు చేసే ప్రదేశం, వినియోగిస్తున్న నీరు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, విద్యాశాఖాధికారి ప్రసాద్, మండల విద్యాధికారి నర్సింహరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ వీధుల్లో విక్రయాలు జరపొద్దు

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలోని రైతు బజారులోనే అన్ని రకాల విక్రయాలు సాగించాలని నగర పంచాయతీ కమిషనర్ రాంరెడ్డి, తహసీల్దార్ విష్ణువర్ధన్ రెడ్డి , సీఐ వెంకట్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ అంశాలపై పట్టణ ప్రముఖులతో సమావేశం నిర్వహించారు. వీధుల్లో విక్రయాలు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా వినాయక నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక మండపాలు ఇతరులకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఎస్సై కిషోర్, నగరపంచాయతీ సిబ్బంది, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మా స్థలాలు లాక్కుంటామంటే ఊరుకోం


జేసీబీతో కంచె తొలగిస్తుండగా అడ్డుకుంటున్న రైతులు

శామీర్‌పేట్: గత 70 ఏళ్లుగా సాగు చేసుకుంటూ ఉన్న స్థలాన్ని ప్రభుత్వం భూమి అని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని చూస్తే సహించేది లేదని తూంకుంట రైతులు హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు తూంకుంట పరిధిలోని సర్వే నంబర్ 132/1,132/2లో బుధవారం వ్యవసాయ పొలానికి ఉన్న కంచెతో పాటు బోరు మోటారు తీసుకెళ్లారు. ఈ భూమి విషయమై హైకోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు ఇష్టానుసారంగా బోరు మోటర్లు తీసుకెళ్లడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, పెంటయ్య, రమేశ్, మహేశ్, రాంచందర్, వినోద్, శ్రీరాములు, శివ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం


సమావేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

బాలాజీనగర్ (జవహర్‌నగర్): బాలాజీనగర్‌లోని నవరసాగార్డెన్‌లో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ జవహర్‌నగర్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అనంతరం జవహర్‌నగర్ ఫేస్–1 అధ్యక్షునిగా బండకింది ప్రసాద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ రఫిక్, కోశాధికారిగా నరసింహరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో వారం రోజుల్లో పూర్తి కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజిత, చిరంజి రవీందర్‌గుప్త, శోభారెడ్డి, గండి నర్సయ్య, కేతమ్మ, శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలిలో యాంటీ డ్రగ్స్‌పై సదస్సు


మాట్లాడుతున్న డీసీపీ

కీసర: చెడు వ్యసనాలకు బానిసై విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మల్కాజ్‌గిరి డీసీపీ ఉమామహేశ్వర శర్మ అన్నారు. బుధవారం మండలంలోని గీతాంజలి కళాశాల్లో మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే అనార్థలకు సంబంధించి (యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ ప్రొగ్రామ్)నిర్వహించారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాలను సరఫరా చేసే వారి వివరాలను తమకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ రఫీక్, సి.ఐ సురేందర్‌గౌడ్, కళాశాల చైర్మన్ రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్ తదితరలు పాల్గొన్నారు.

పండ్ల మొక్కల పంపిణీ

కీసర: హరితహారం పథకంలో భాగంగా బుధవారం మండలంలోని దమ్మాయిగూడా, తిమ్మాయిపల్లి గ్రామాల్లో ఇంటింటికీ పండ్ల, ఔషధ మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల సర్పంచ్‌లు అనురాధ, రాజలింగంగౌడ్‌లు మాట్లాడుతూ.. ప్రభుత్వ సూచన మేరకు గ్రామాల్లో 40 వేల మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టామన్నారు.

నేడు వాహనాల వేలం

ఘట్‌కేసర్ టౌన్: ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ నేరాలలో స్వాధీనం చేసుకున్న వాహనాలను గురువారం బహిరంగ వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ మల్లయ్య తెలిపారు. ఆసక్తిగల వారు ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో గురువారం ఉదయం 11 ప్రారంభం కానున్న వేలంలో పాల్గొనాలని సూచించారు.

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం – 50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలోరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమినియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

  ఉ. 8 గం., జివాటి ఆర్గానిక్ వెజ్ రెస్టారెంట్, జూబ్లీహిల్స్



- **గ్రూప్ స్ట్రీట్ ఫొటోగ్రఫీ వాక్**
  ఉ. 8 గం., నిమ్రాహ్ కేఫ్, చార్మినార్
- **గ్రూప్ హెరిటేజ్ వాక్ ఇన్ ఓల్డ్ హైదరాబాద్**
  ఉ. 8 గం., చౌమహల్లా ప్యాలెస్, చార్మినార్
- **కళా పర్వ్...**
  ఉ. 10 గం., స్టేట్ ఆర్ట్ గ్యాలరీ, మాదాపూర్
- **గ్రూప్ ఫుడ్ టూర్**
  ఉ. 10 గం., నిమ్రాహ కేఫ్, చార్మినార్



- **హస్తకళల ప్రదర్శన**
  ఉ. 10 గం., వైడబ్ల్యూసీఏ, వెస్ట్ మారేడు పల్లి



- **హై ఓల్ట్ బౌలింగ్ అండ్ గేమింగ్**
  ఉ. 11 గం., మంత్రా మాల్, అత్తాపూర్
- **మట్టి వినాయకుల తయారీపై వర్క్‌షాప్**
  ఉ. 11 గం., యూఎంఏ చాంబర్స్, నాగార్జున సర్కిల్, పంజగుట్ట
- **పంజాబీ గ్రిల్ మొదటి వార్షిక వేడుకలు**
  మధ్యాహ్నం 12 గంటలు
  పంజాబీ గ్రిల్, జూబ్లీహిల్స్
- **డిమ్సమ్ ఎఫైర్**
  మ. 1 గం., తాజ్‌కృష్ణ, బంజారాహిల్స్



- **రిజెక్టింగ్ విక్టింహుడ్ – రీ క్లెయిమింగ్ డిగ్నిటీ' పై నేషనల్ సెమినార్**
  మధ్యాహ్నం 2 గంటలు
  ఎస్ఎస్‌బీ కాన్ఫరెన్స్ హాల్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్
- **ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ 2017**
  సాయంత్రం 5 గంటలు
  హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్, గచ్చిబౌలి
- **కమలాకర లలిత కళాభారతి ఆధ్వర్యంలో జీవిత సాఫల్య పురస్కార ప్రదానోత్సవం**
  సా. 5.30 గం., కళాసుబ్బారావు కళావేదిక, త్యాగరాయ గానసభ
- **డాక్టర్ దాశరథి రంగాచార్య స్మారక పురస్కారం ప్రదానం**
  సా. 6 గం., సుందరయ్య విజ్ఞాన కేంద్రం
- **డాక్టర్ దేవులపల్లి రామానుజరావు శత జయంతోత్సవం**
  సా. 6 గం., తెలంగాణ సారస్వత పరిషత్, తిలక్ రోడ్, అబిడ్స్
  అతిథి : ఎంపీ కవిత
- **ఆర్ట్ అండ్ ఎగ్జిబిషన్**
  సా. 6.30 గం., గోథె జంత్రం, బంజారాహిల్స్
- **ది హిందూ థియేటర్ ఫెస్ట్**
  రాత్రి 7.30 గం.,రవీంద్ర భారతి, ఏజీ ఆఫీస్ రోడ్



- **కామెడీ షో**
  రా.8 గం., ది పార్క్, రాజ్‌భవన్ రోడ్
- **హైదరాబాద్ ప్రీమియర్ సోషల్ డ్యాన్సింగ్**
  రా. 8 గం., ఐడీపీఎల్ హైదరాబాద్



- **సంగీత కార్యక్రమం**
  రా. 9 గం., హై లైఫ్ బ్రేవింగ్ కంపెనీ, జూబ్లీహిల్స్

మీ కార్యక్రమాల వివరాలను sakshicitydiary@gmail.comకు మెయిల్ చేయండి.







మిర్చి.. రుచుల మస్తీ

మాదాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'మిర్చి' రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, డైరెక్టర్ బోయపాటి శ్రీను బుధవారం ప్రారంభించారు. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ రుచులు అద్భుతంగా ఉన్నాయని ఎమ్మెల్యే కితాబిచ్చారు. నిర్వాహకుడు అనుదీప్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆహ్లాదకర వాతావరణంలో రెస్టారెంట్‌ను తీర్చిదిద్దామన్నారు. శాకాహారం, మాంసాహారం సిద్ధం చేసేందుకు ప్రత్యేకంగా పల్లెటూరు కుక్‌లను నియమిస్తున్నామన్నారు. *– మాదాపూర్*

శునకాలకో పార్క్



శునకాల కోసం ప్రత్యేకంగా నెక్లెస్ రోడ్‌లో త్వరలో పార్క్ ఏర్పాటు చేస్తామని బ్లూక్రాస్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షురాలు, సినీ నటి అక్కినేని అమల తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని సొసైటీ కార్యాలయంలో ఆమె బుధవారం మాట్లాడారు. బ్లూక్రాస్ ఆధ్వర్యంలో గ్రేటర్‌లో యానిమల్ బర్త్ కంట్రోల్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామన్నారు. మియాపూర్‌లోని 108వ వార్డులో ప్రయోగాత్మకంగా 3వేల కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. కేవలం వెస్ట్, నార్త్ జోన్ పరిధిలోనే 1.20 లక్షల శునకాలున్నట్లు తమ సంస్థ గుర్తించిందన్నారు. నగరవ్యాప్తంగా శునకాలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసేందుకు ప్రభుత్వం ఒక ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. *– బంజారాహిల్స్*



కల్చరల్ జోష్..

కేపీహెచ్‌బీకాలనీ ఆరో ఫేజ్‌లోని మెరీడియన్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఇంపల్స్–17' ఉత్సాహంగా సాగుతోంది. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో బుధవారం సందడి చేశారు. కలర్స్ ఆఫ్ లైఫ్, ఫేస్ పెయింటింగ్, వాల్ పెయింటింగ్, స్టోరీ టెల్లింగ్, డ్రామా, స్పెల్–బీలో పోటీపడి ప్రతిభను చాటారు. రాక్ మ్యూజిక్‌తో హోరెత్తించారు. ముఖ్య అతిథిగా సినీ నిర్మాత తమ్మారెడి భరద్వాజ హాజరై మాట్లాడారు. మెరీడియన్ ప్రిన్సిపల్ రోషిణీ విజయన్, హెడ్ మిస్ట్రెస్ అక్రు షాబెలానీ పాల్గొన్నారు. *– కేపీహెచ్‌బీకాలనీ*





జైబోలో ఎకో గణేశ్

నాచారం బాబానగర్‌లోని శ్రీసూర్య శుభకర విఘ్న వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఐస్‌క్రీమ్ స్టిక్స్ గణేశ్ అందర్నీ ఆకట్టుకుంటోంది. పర్యావరణహిత గణేశ్ ప్రతిమను రూపొందించాలనే సంకల్పంతో ఐస్‌క్రీమ్ స్టిక్స్ గణేశ్‌ను తయారు చేశామని అసోసియేషన్ ప్రతినిధి సూర్యప్రకాశ్ తెలిపారు. 14 అడుగుల ఎత్తు, 54 కిలోల బరువు, 12వేల స్టిక్స్, రూ.12వేల వ్యయంతో దీనిని ఏర్పాటు చేశామన్నారు. *– నాచారం*



త్రీ వీలర్... పొల్యూషన్ పరార్

చాదర్‌ఘాట్: రాష్ట్రంలో ఇప్పటి వరకు అందిస్తున్న ట్రై–సైకిల్ స్థానంలో త్వరలో బ్యాటరీతో నడిచే త్రీ వీలర్ రానుంది. ఈ బండిని రూ.30 వేల ఖర్చుతో వికలాంగుల సహకార సంస్థ ఉద్యోగులు తయారు చేశారు. ఈ వాహనాన్ని ముందుకు నడుపుతూనే.. అవసరమైనప్పుడు రివర్స్ చేసుకునే విధంగా రూపొందించారు. దీనిని ప్రపంచ వికలాంగుల డే సందర్భంగా విడుదల చేస్తామని ఉద్యోగులు తెలిపారు. ట్రై–సైకిల్‌ను పూర్తిగా రద్దు చేసి బ్యాటరీ వాహనాన్ని వినియోగంలోకి తెస్తామని, బ్యాటరీని మూడుగంటలు చార్జి చేస్తే 70 కిలోమీటర్లు ప్రయాణించవచ్చన్నారు.



మృణ్మయనాథుడే ముద్దు

ప్రకృతి వనరులు కాపాడాలని, పర్యావరణానికి హాని కలిగించే పద్ధతులను విడనాడాలని ప్రముఖ దర్శకులు కల్యాణ్‌కృష్ణ (సోగ్గాడే చిన్ని నాయనా ఫేమ్) కోరారు. 'సెలబ్రిటీ సీక్రెట్స్' సంస్థ ఆధ్వర్యంలో మాదాపూర్‌లో బుధవారం నిర్వహించిన మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పర్యావరణ హితమైన మట్టి గణపతులను అందరూ పూజించాలని సూచించారు. సంస్థ డైరెక్టర్లు వెంకట్, మాధవి పాల్గొన్నారు.

– సాక్షి, సిటీబ్యూరో



సాక్షి కూకట్‌పల్లి

హైదరాబాద్

గురువారం | ఆగస్టు | 24 | 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

కూకట్‌పల్లి: 97053 48167; బాలానగర్: 92905 93520
మూసాపేట: 90100 14344; కేపీహెచ్‌బీ కాలనీ: 97058 57777
మలేసియా టౌన్‌షిప్: 90101 13337; ఆల్విన్‌కాలనీ: 90102 02317
మోతీనగర్: 99083 62320; భాగ్యనగర్ కాలనీ: 90100 13692
జగద్గిరిగుట్ట 95055 07588; ఓల్డ్ బోయిన్‌పల్లి 97053 47205

న్యూస్ బాక్స్

దళితుల ఐక్యవేదిక కమిటీ ఎన్నిక



మూసాపేట: మూసాపేట డివిజన్ దళితుల ఐక్యవేదిక కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కంచర్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎనుగంటి రాజు, ఉపాధ్యక్షుడిగా ఎ.భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా మైలారం నందు, సంయుక్త కార్యదర్శిగా గజ్జెల శేఖర్, కోశాధికారిగా బలరాం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శివప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా నర్సింగరావు, ఎలమయ్యలను ఎన్నుకున్నారు. కేంద్రకమిటీ అధ్యక్షుడు నపారి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా ఎన్నికైన వారిని సన్మానించారు. కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎన్నికల అధికారి జెల్లా రాము ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నేతలు బోడ నర్సింగరావు, సంతోష్‌కుమార్, గుజ్జల రమేష్ పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన

మోతీనగర్: దోమల నివారణపై రాధాకృష్ణానగర్‌లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం హాజరై మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దరిచేరవన్నారు. దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలవేణి, వార్డు కమిటీ సభ్యులు పార్వతమ్మ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలు



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న రంగారావు, మాధవరం

ఆల్విన్‌కాలనీ: భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వడ్డేపల్లి రంగారావు జన్మదిన వేడుకలను కూకట్‌పల్లి బాగ్‌అమీర్‌లోని లాల్‌బహుదూర్ శాస్త్రి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో ఆయన బుధవారం జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొని రంగారావుతో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో నాయకులు భీమ్‌రావు, రంగారావు, నర్సింగ్, అరుణ్, చారి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో





ఇండియన్ స్ప్రింగ్ స్కూలు వద్ద మట్టిరోడ్లు



న్యూ సెంచరీ స్కూలు చుట్టూ..

అభివృద్ధికి బాటలివేనా..?

రహదారులు అభివృద్ధికి సోపానాలు అంటూ.. రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక నిధులు విడుదల చేస్తుందని ప్రజానిధులు, అధికారులు నిత్యం ఊదరగొడుతారు. వారి మాటలు కేవలం మాటలకే పరిమితం తప్ప.. ఆచరణలో లేవని చెప్పటానికి ఈ రోడ్లే నిదర్శనం. మట్టి రోడ్లపై నిత్యం రాకపోకలు సాగిస్తూ విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. –ఆల్విన్‌కాలనీ

- నిత్యం వందలాది మంది విద్యార్థుల రాకపోకలు
- మట్టిరోడ్లతో తీవ్ర అవస్థలు

రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు రోడ్ల అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసినట్లు ప్రకటనలు గుప్పించినప్పటికి ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కృష్ణానగర్, బాలాకృష్ణానగర్ మధ్య న్యూ సెంచరీ స్కూల్, ఇండియన్ స్ప్రింగ్ స్కూల్ రోడ్లకు మోక్షం కలగడం లేదు. దీంతో అటు వాహనదారులు, ఇటు విద్యార్థులు, స్థానికులు మట్టిరోడ్లపైనే రాకపోకలు సాగిస్తున్నారు. గుంతలతో పాటు రాళ్లు రప్పలు తేలి ఉన్న రోడ్లపై చిన్నారులు సర్కస్ ఫీట్లను తలపించేలా ప్రయాణించటంతో వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు.

వర్షం వస్తే అంతేసంగతులు..

ఇక వర్షం కురిసిన రోజు ఈ రోడ్ల పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. బురదకు తోడు ఎక్కడ ఏ గుంత ఉందో అని భయపడుతూ ప్రయాణించాల్సి వస్తోంది. దాదాపు దశాబ్దన్నర కాలంగా ఇక్కడి రోడ్లు ఇలానే ఉండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనేక మార్లు ఈ కాలనీలోని పాఠశాలలో ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నప్పటికీ రహదారిని చూసి కూడా వారిలో చలనం కలగడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి విద్యార్థులు పడుతున్న అవస్థలు గుర్తించి అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

హస్మత్‌పేట చెరువు పరిశీలన



చెరువును పరిశీలిస్తున్న కార్పొరేటర్ ముద్దం, ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌గౌడ్ తదితరులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: వినాయక నిమజ్జనోత్సవానికి హస్మత్‌పేట చెరువు దగ్గర జరుగుతున్న వివిధ అబివృద్ధి పనులను జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు ముద్దం నర్సింహయాదవ్, అల్వాల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌గౌడ్, ఎస్‌ఐ విక్రమ్‌సింగ్, ఏఈ అరవింద్ బుధవారం పరిశీలించారు. ఆదివారం నుంచి మొదలయ్యే వినాయక నిమజ్జనం కోసం హస్మత్‌పేట చెరువును సందర్శించి అక్కడి ఏర్పాట్లపై చర్చించారు. నిమజ్జనం సమయంలో ఇబ్బందులు కలుగకుండా చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసు బందోబస్తు, పీస్ కమిటీల బాధ్యత వంటి వాటిపై సమీక్షించారు. వారి వెంట జీహెచ్‌ఎంసీ వర్క్‌ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మూసాపేట: వివేక్‌నగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎలక్ట్రికల్ ఏఈ ప్రణవింద్ తెలిపారు. గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు వివేక్‌నగర్, ఐడీఎల్ చెరువు, బాలాజీనగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని తెలిపారు.

హెచ్‌ఎంటిహిల్స్ 11 కేవీ ఫీడర్ పరిధిలో...



భాగ్యనగర్ కాలనీ: హెచ్‌ఎంటిహిల్స్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ రంగారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని ఆదిత్యానగర్, శ్రీరామ్ నగర్, శ్రీరామ్‌నగర్, తులసీనగర్, ఇంద్రా హిల్స్, సాయి ప్రశాంత్‌నగర్, జలవాయు విహార్ కాలనీ, హెచ్‌ఎంటీ శాతవాహన నగర్, అడ్డగుట్ట సొసైటీ, శ్రీనివాస కాలనీ, గౌతమి నగర్‌లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వివేకానందనగర్ కాలనీ పరిధిలో..

విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా వివేకానందనగర్ కాలనీ పరిధిలో గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసరెడ్డి తెలిపారు. వివేకానందనగర్ కాలనీలోని డీఏవీ స్కూలు ప్రాంతం, రిలయన్స్ ఫ్రెష్ ఎదురుగా గల సీనియర్ సిటిజన్స్ పార్కు, వివేకానంద నగర్ ప్రధాన రహదారిలో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన వివరించారు.



'సాక్షి', ఆలివ్ మిఠాయి సంయుక్తాధ్వర్యంలో

మట్టిగణపతి విగ్రహాల పంపిణీ

వినాయక చవితి నేపథ్యంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల్ని పూజించొద్దు. జలవనరుల్ని పాడుచేయొద్దు. 'మట్టిగణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం' అనే నినాదంతో 'సాక్షి' ముందుకు సాగుతోంది. **నేడు** ఆలివ్ మిఠాయి, సాక్షి సంయుక్తాధ్వర్యంలో నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉచితంగా మట్టివిగ్రహాలను పంపిణీ చేస్తారు. అవసరమైన వారు దిగువ చిరునామాలో సంప్రదించవచ్చు.

విగ్రహాలు లభించే ప్రాంతం...

సొసైటీ ఆఫీస్, వసంతనగర్, కేపీహెచ్‌బీ డివిజన్

మట్టిగణపతే మహా గణపతి

నేటి కూరగాయల ధరలు



కేపీహెచ్‌బీ కాలనీ: కేజీ రూపాయల్లో టమాటా 43, వంకాయ 25, బెండకాయ 25, పచ్చిమిరపకాయ 23, బజ్జీమిర్చి 31, కాకరకాయ 18, బీరకాయ 18, క్యాబేజీ 16, ఫ్రెంచిబీన్స్ 38, క్యారెట్ 38, క్యాలీఫ్లవర్ 13, దొండకాయ 26, ఎఫ్.బీన్స్ 48, సీ.బీన్స్ 21, బీట్‌రూట్ 21, క్యాప్సికమ్ 28, బంగాళదుంప 14, కీరా 13, దోస 18, సొరకాయ 13, పొట్లకాయ 13, కందగడ్డ 19, జి.ఆనియన్ 33, డి.ఆనియన్ 25, జి.మ్యాంగో 8–10, అరటి 8–9, చామ 25, ర్యాడిష్ 3–4 ఈ విధంగా ఉన్నాయి.

మట్టి గణపతులనే పూజించండి



కూకట్‌పల్లి: పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషిచేయాలని, వినాయక చవితిని పురస్కరించుకొని మట్టి వినాయకులను పూజించాలని బాలాజీ నగర్ కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి సూచించారు. బుధవారం ఆమె బాలజీనగర్ డివిజన్‌లోని జయభారత్ గార్డెన్స్‌లోని వివేక్‌నగర్‌లోని కమ్యూనిటీ హాలులో వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. వార్డు కమిటీ సభ్యులు సావిత్రి, శోభ, జయభారత్ గార్డెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రవణ్, క్రిష్టయ్య గౌడ్, దిలీప్ కుమార్, రాజారావు, రామారావు, చంద్రకళ, సుజాత, వివేక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్యపాగ శ్రీనివాస్, శోభ, లక్ష్మీ, సరోజ, రమేష్, కృష్ణ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల పంపిణీ



ఆల్విన్‌కాలనీ: సంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 గంటలకు మట్టిగణపతులను పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు శ్రీకాంతాచార్య తెలిపారు. కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్‌కాలనీ జలకన్య సెంటర్‌లోని శ్రీ మాతా ట్రేడర్స్ వద్ద మట్టి గణపతులను ఉచితంగా అందజేస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొంటారన్నారు.

Information



బాలానగర్: రాజు కాలనీ గాంధీ విగ్రహం వద్ద నేడు సంత నిర్వహించనున్నారు. తాజా కూరగాయలు, పండ్లు, నిత్యావసర వస్తువులు లభ్యమవుతాయి. స్వయంగా రైతులే పండించిన కూరగాయలను తీసుకువచ్చి విక్రయిస్తారు. కూరగాయలు తాజాగా ఉండటమే కాకుండా ధరలు అందుబాటులో ఉంటాయి.

చెత్త ఎత్తండయ్యా..






మూసాపేట: భరత్‌నగర్ కాలనీ హరి హర క్షేత్రం దేవస్థానం వెనుక భాగంలో రోడ్డుపై మట్టిపోసి నెలరోజులు గడిచినా తొలగించటం లేదు. ఆ మట్టి కుప్పపై స్థానికులు చెత్తా చెదారం వేస్తున్నారు. చెత్త తొలగించాలని శానిటేషన్ సిబ్బందికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవటం లేదు. ఇప్పటికైనా చెత్త కుప్పలను తొలగించండి.

– వేణు, భరత్‌నగర్

(ఫతేనగర్ డివిజన్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)

మరమ్మతులు చేపట్టండి






ఆల్విన్ కాలనీ: నాలాలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కలవకుండా సీవరేజ్ పైపులైన్‌ను కూకట్‌పల్లి ఎల్లమ్మబండ నుంచి బాలానగర్ వరకు ఏర్పాటు చేశారు. కొంత కాలం క్రితం పైప్‌లైన్ మాధవరం కాలనీ వద్ద పగిలిపోయి ఓపెన్ నాలాలో కలుస్తోంది. దీంతో దుర్వాసన వెదజల్లడం, దోమలు వృద్ధి చెంది ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

– వీరస్వామి, మాధవరం కాలనీ

(వివేకానందనగర్ డివిజన్ వాట్సప్‌లో పోస్ట్ చేశారు)



దుర్వాసన బాబోయ్





మూసాపేట: గూడ్స్‌షెడ్ రోడ్డులోని స్వర్ణ ఎన్‌క్లేవ్ పక్కన ఉన్న డ్రైనేజీ నిత్యం పొంగిపొరుతోంది. పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవటం లేదు. ఈ దారి వెంట నిత్యం వందలాది మంది చిన్నారులు పాఠశాలలకు వెళ్తూ ఉంటారు. మురుగు రోడ్డుపై పొంగడంతో విద్యార్థులు, స్థానిక ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

– బూరుగుపల్లి రామ్మోహన్, ప్రభాకర్‌రెడ్డినగర్

(ఫతేనగర్ డివిజన్ వాట్సప్‌లో పోస్ట్ చేశారు)

పాదచారులకు నడక యాతన





మూసాపేట: హబీబ్‌నగర్‌లో ఆర్నెళ్లుగా రోడ్డు సమస్య నెలకొంది. రోడ్డు సగం వరకే వేసి మిగతా సగం వదిలివేయటంతో వేసిన రోడ్డు ఎత్తు ఉండటం కారణంగా చిన్నపాటి వర్షం కురిసినా రోడ్డుపై నీరు నిలిచిపోతుంది. నెలల తరబడి నీరు నిల్వ ఉండటంతో పాదచారుల రాకపోకలకు ఇబ్బందులు కలగటమే కాకుండా దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించినా పట్టించుకోవటం లేదు.

– సలీం, హబీబ్‌నగర్ నివాసి

(బాలాజీనగర్ డివిజన్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను

మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.

వివరాలకు **97053 48167** నంబర్‌లో సంప్రదించండి.

నిరుపేదలకు ఆపన్నహస్తం సీఎం రిలీఫ్ ఫండ్


చెక్కు అందజేస్తున్న గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

కూకట్‌పల్లి: ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతోమంది లబ్ధి పొందుతున్నారని, ఈ పథకం నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని టీఆర్ఎస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. కూకట్‌పల్లి డివిజన్ టీఆర్ఎస్ ప్రాంత కమిటీ అధ్యక్షుడు సూరువు వెంకట్‌రావు భార్య వసంతకు ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరిగింది. చికిత్స నిమిత్తం 30 వేల రూపాయల ఖర్చును ముఖ్యమంత్రి సహాయనిధికి వారు దరఖాస్తు పెట్టుకోగా బుధవారం ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో వెంకట్‌రావు కుటుంబీకులకు వెంకటేశ్వరరావు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వడ్డేపల్లి రంగారావు, సింగాయపల్లి రాము, మాధవరం శ్రీనివాసరావు, గూడెపు భుజంగరావు, చింతపట్ల శ్రీను, గడిలా శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిరంతర కృషి


శ్రీనివాసరెడ్డిని అభినందిస్తున్న జనప్రియనగర్ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగిళ్ల రాజిరెడ్డి


మోతీనగర్: జనప్రియనగర్ ప్రజల కోరిక మేరకు నిరంతరం అభివృద్ధికి కృషి చేస్తానని సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గెలిచిన కొండం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కచేరి ఆవరణలో జరిగిన ఎన్నికలలో అభ్యర్థులపై కొండం శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు గొట్టె మల్లేష్, మార్నేని ప్రవీణ్‌కుమార్‌లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మద్దతుదారులు బాణసంచాకాల్చి మేళతాళాల మధ్య భారీ ఊరేగింపు నిర్వహించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. జనప్రియనగర్‌లో ఉన్న పాత డ్రైనేజీ స్థానంలో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ, కమ్యూనిటీ హాలు నిర్మాణం, అండర్‌గ్రౌండ్ విద్యుత్తు, పట్టాలు రాని వారికి పట్టాలు, ఇళ్ల రెగ్యులైజేషన్, ఆంజనేయ, శివాలయాల నిర్మాణం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుడతానాని చెప్పారు. తన భారీ విజయానికి సహాయ సహకారాలు అందించిన వ్యవస్థాపక అధ్యక్షుడు నాగిళ్ల రాజిరెడ్డి, జనప్రియనగర్ వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సత్తాపార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడు సి.హెచ్. వంశీప్రసాద్ గౌడ్, అల్లాపూర్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు టి.వీరారెడ్డి, వార్డు కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

అట్లాస్ నూతన షోరూం ప్రారంభం



భాగ్యనగర్ కాలనీ: భాగ్యనగర్ కాలనీలోని మాణిక్ సాయి ట్రేడర్స్ 23వ వార్షికోత్సవం సందర్భంగా అల్లూరి కాంప్లెక్స్‌లో అట్లాస్ సైకిల్స్ నూతన షోరూంను కంపెనీ వైస్‌ప్రెసిడెంట్ అభినవ్‌కపూర్ బుధవారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరు రోజు గంట సమయం కేటాయించి సైకిల్ తొక్కితే ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రమోద్ కుమార్, శ్రీ ఆనంద్, రాజేష్, భరద్వాజ్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



గచ్చిబౌలి: గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఏఎస్ఐ దేవిజానాయక్ వివరాలు.. వినాయక్‌నగర్‌లోని పార్కులో వ్యక్తి 50 నుంచి 55 ఏళ్ల వయస్సు మృతి చెంది ఉన్నాడని సిగ్గీ డెలవరీ బాయ్ భరత్‌కుమార్ సమాచారం అందించాడు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి ఒంటిపై నీలి, తెల్లరంగు చారల టీ షర్ట్, బ్లూ పాయింట్ ధరించి ఉన్నాడు. సంబంధిత వ్యక్తులు ఎవరైనా ఉంటే 93478 15729 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

ఎన్ని నిధులు ఖర్చు పెట్టారో లెక్క చెప్పండి

- కాలనీ వాసులతో ధర్నా చేయించడం సిగ్గుచేటు
- ఎమ్మెల్యే అరెకపూడిపై కార్పొరేటర్ జానకిరామరాజు ఆగ్రహం


మాట్లాడుతున్న కార్పొరేటర్ రుద్రరాజు జానకిరామరాజు

యభాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ అభివృద్ధికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఇప్పటివరకు ఎన్ని నిధులు ఖర్చు పెట్టారో లెక్క చెప్పాలని కార్పొరేటర్ జానకిరామరాజు డిమాండ్ చేశారు. డివిజన్ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తుంటే, తనను బదనాం చేసేందుకు ఎమ్మెల్యే ప్రజలను ఉసిగొల్పుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ.. హైదర్‌నగర్ డివిజన్‌లో అభివృద్ధికి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తోడ్పడకపోగా, కాలనీవాసులతో ధర్నా చేయించడం సిగ్గుచేటు అన్నారు. అభివృద్ధికి ఒక్కపైసా నిధులు మంజూరు చేయకుండా తెరవెనుక రాజకీయాలు ప్రోత్సహించడం ఎంతవరకు సబబని జానకిరామరాజు ప్రశ్నించారు.

టీడీపీ వాసన పోలేదు..

ఎమ్మెల్యే గాంధీ ఇంకా టీడీపీ వాసనను వీడలేదని, అదే ధోరణితో కార్పొరేటర్లపై పెత్తనం చెలాయించేందుకు యత్నిస్తున్నారని కార్పొరేటర్ జానకిరామరాజు విమర్శించారు. ఎమ్మెల్యే పనిచేయపోగా పనిచేసే కార్పొరేటర్లను వేధించడం, బురద జల్లడం మంచి పద్ధతికాదని హితవు పలికారు. తన కార్యాలయం ముందు ధర్నా చేసిన వారు ఏనాడు వచ్చి తమ సమస్యలను చెప్పుకున్న దాఖలాలులేవని, వారు నేరుగా ఎమ్మెల్యే నివాసం నుంచి తన కార్యాలయం వద్దకు వచ్చి ధర్నా చేయడంలో మతలబెంటన్నారు. పార్టీలకు అతీతంగా తనవద్దకు వచ్చిన ప్రతీఒక్కరిని గౌరవించి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషిచేస్తుండగా ఎమ్మెల్యే మాత్రం అక్కసు కక్కుతున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు ఎమ్మెల్యే తీసుకువచ్చిన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలని కార్పొరేటర్ డిమాండ్ చేశారు. వార్డుకమిటీ సభ్యులు భరత్, బోసిరెడ్డి, విజయ, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబిహా బేగం


చెక్కులను పంపిణీ చేస్తున్న శాసన సభ్యుడు అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ లక్ష్మీ బాయి

మోతీనగర్: షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకం నిరుపేద తల్లిదండ్రులకు ఓ వరం లాంటిదని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీలు అన్నారు. షాదీ ముబారక్ కింద మంజూరైన చెక్కులను ఆయా డివిజన్లలో బుధవారం వారు పంపిణీ చేశారు. అల్లాపూర్ డివిజన్‌లోని పద్మావతినగర్, రాజీవ్ గాంధీ నగర్, సఫ్దార్‌నగర్‌లతో పాటు పలు బస్తీల్లో స్థానిక కార్పొరేటర్ సబిహా బేగంతో మాధవరం కృష్ణారావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహ్మద్ గౌసుద్దీన్, టి.వీరారెడ్డి, మహ్మద్ జావిదొద్దీన్, కొండం సంపత్‌రెడ్డి, సీనియర్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కార్పొరేటర్ లక్ష్మీబాయితో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పంపిణీ చేశారు.

బీజేపీ ఎస్సీ మోర్చా సమావేశం


మాట్లాడుతున్న మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి: బీజేపీ ఎస్సీ మోర్చా నియోజకవర్గ స్థాయి సమావేశం కూకట్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో బుధవారం మోర్చా జిల్లా అధ్యక్షుడు డి.ఎన్.వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. డివిజన్ స్థాయిలో మోర్చా కమిటీల నియామకాన్ని వేగవంతం చేయాలని, బూత్ స్థాయిలో పార్టీ బలపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, దళిత పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఎన్నో రాయితీలన ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రామ్‌మోహన్, అధికార ప్రతినిధి సిగ్గెం రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రమేష్, కార్యదర్శి నాగరాజు, అసెంబ్లీ కన్వీనర్ కన్నా రవికుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు యంజాల మల్లేష్, నాయకులు పవన్, నవీన్ పాల్గొన్నారు.

సాక్షి మల్కాజిగిరి

హైదరాబాద్

గురువారం | ఆగస్టు | 24 | 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

అల్వాల్: 95539 55674, మల్కాజిగిరి: 97053 47199
నేరేడ్‌మెట్: 95539 55674, , మౌలాలి: 81213 14143
గౌతంనగర్: 90102 62686, యాప్రాల్: 96034 62713

న్యూస్ బాక్స్

తైబజార్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్‌మెట్ జేజేనగర్, పీవీఎన్ కాలనీలలో గురువారం తైబజార్ (వారాంతపు సంత) జరుగుతుంది.

వైద్యసేవలు

అల్వాల్, మల్కాజిగిరి, జవహర్‌నగర్, మౌలాలి ప్రభుత్వ ఆస్పత్రులలో గురువారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, దంత పరీక్షలు నిర్వహిస్తారు. తాత్కాలిక గర్భనిరోధానికి సలహాలు, సూచనలు అందజేస్తారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



బాలసరస్వతీనగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జగదీష్‌గౌడ్

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ తెలిపారు. బాలసరస్వతీనగర్‌లో లోఓల్టేజి సమస్య పరిష్కారానికి ఐదు లక్షలతో ఏర్పాటు చేసిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం తగ్గిందన్నారు. కాగా అన్ని కాలనీల్లో ఎల్‌ఈడీ లైట్ల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.కార్యక్రమంలో ఏఈ వేణుగోపాల్, ఉపేందర్, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శృంగేరి శంకరమఠంలో గణపతి హోమం


ఉచితంగా మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

యాప్రాల్: సైనిక్‌పురి శృంగేరి శంకరమఠంలో విజయ గణపతి నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు రోజుకొక ప్రత్యేక అలంకరణతో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మాధికారి పండరినాథ్ తెలిపారు. వినాయక చవితి రోజు ఉదయం 6.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు, సాయంత్రం 6.00 నుంచి రాత్రి 9.00 గంటల వరకు గణపతి హోమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు పాల్గొనాలని కోరారు. ప్రతి రోజు ఆలయ ఆవరణలో గోమయంతో తయారుచేసిన మట్టి వినాయక ప్రతిమలను 25వ తేదీ వరకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

ప్రారంభమైన గణేశ్ ఉత్సవ సందడి

- జోరందుకున్న మండపాల ఏర్పాట్లు
- గల్లీల్లో నెలకొన్న సందడి





అల్వాల్‌లో విక్రయానికి ఉంచిన వినాయక విగ్రహాలు

అల్వాల్: గల్లీల్లో గణేశ్ సందడి మొదలైంది. రెండు రోజులలో రానున్న గణనాథుల కోసం ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. మండపాల ఏర్పాట్ల నుంచి మొదలు గణనాథుల అలంకరణ వరకు జరిగే పనులలో నిర్వాహకులు, వ్యాపారులు బిజీగా ఉన్నారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం, మచ్చ బొల్లారం, అల్వాల్ డివిజన్‌లలో గత సంవత్సరం 425 వినాయక మండపాలు ఏర్పాటయ్యాయి. ఈ ఏడాది ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

జోరందుకున్న విక్రయాలు..

వినాయక ఉత్సవాలలో మొదటి ఘట్టం మండపాల ఏర్పాటు. ఇందుకు అవసరమగు కర్రలు, స్టేజీలు ఏర్పాటుకు అవసరమయ్యే వస్తువుల విక్రయాలు ఊపందుకున్నాయి. గత రెండు రోజుల నుండి విగ్రహాలను తీసుకువస్తున్నారు. పూజా సామాగ్రి, టెంట్ హౌస్, కరెంట్, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు తదితర పనుల్లో జనం నిమగ్నమయ్యారు.

భారీ ఏర్పాట్లు...

వినాయక ఉత్సవాల్లో ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా పోలీసులు, జీహెచ్‌ఎంసీ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పోలీసులు గత కొన్ని రోజుల నుంచి శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించారు. మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్పనిసరి చేశారు.

నిమజ్జన ఏర్పాట్లు ప్రారంభం

అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు చోట్ల నిమజ్జన ప్రదేశాలను ఎంపిక చేశారు. హస్మత్‌పేట్ చెరువు, అల్వాల్ కొత్త చెరువుల వద్ద భారీ క్రేన్‌లను ఏర్పాటు చేయనున్నారు. నిమజ్జనం వద్ద విద్యుత్, జీహెచ్‌ఎంసీ, పోలీస్, ట్రాఫిక్, చెరువుల పరిరక్షణ విభాగం, జలమండలి, ఆరోగ్య శాఖల అధికారులతో కలిసి విధులను నిర్వహించేందుకు జాబితాను రూపొందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్‌ఎంసీ, పోలీస్ అధికారులు తెలిపారు.



అల్వాల్ కొత్త చెరువు వద్ద ఏర్పాటవుతున్న నిమజ్జన ఘాట్

ఎస్టీపీ స్థాయిని పెంచుతాం

కార్పొరేటర్ జగదీష్‌గౌడ్



సఫిల్‌గూడ చెరువు వద్ద ఎస్టీపీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, అధికారులు

మల్కాజిగిరి : సఫిల్‌గూడ చెరువు వద్ద ఉన్న ఎస్టీపీ (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్)స్థాయిని పెంచుతామని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ తెలిపారు. బుధవారం ఎస్టీపీ ప్లాంట్‌ను జీహెచ్‌ఎంసీ, మెట్రోవాటర్ బోర్డు అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుపై ప్రాంతంలో కాలనీలు ఎక్కువగా ఉన్నాయని కాలనీల నుంచి వచ్చే మురుగునీరు శుభ్రం చేసి సఫిల్‌గూడ చెరువులో వదలడానికి ప్రస్తుతం ఉన్న ఎస్టీపీ సామర్థ్యం సరిపోవడం లేదన్నారు.స్థాయి పెంచడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని మెట్రో వాటర్‌బోర్డు అధికారులకు సూచించామన్నారు. త్వరలోనే పురపాలకశాఖ మంత్రి కేటీఆర్, మెట్రో వాటర్‌బోర్డు ఎండీ దానకిషోర్‌ను కలిసి సమస్యలను వివరిస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డీఈ నాగేంద్ర,ఏఈ దివ్య జ్యోతి, వాటర్ బోర్డు డీఈ నరహరి తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులు మేలు

అల్వాల్/గౌతంనగర్: వెంకటాపురం డివిజన్ భూదేవినగర్‌లో కార్పొరేటర్ సబితా కిషోర్ బుధవారం కాలనీవాసులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అనిల్ కిషోర్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, రఘునాథ్, శివ, ప్రభాకర్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

గౌతంనగర్‌లో..

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ ఆర్.శిరీషారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గౌతంనగర్ కాలనీలో ఆమె మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. టీఆర్‌ఎస్ మహిళ నాయకురాలు సుజాత ఆధ్వర్యంలో గౌతంనగర్ ప్రధాన రోడ్డులో ఉచితంగా విగ్రహాలు పంపిణీ చేశారు.



గౌతంనగర్ కాలనీలో విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శిరీషారెడ్డి



భూదేవినగర్‌లో.. కార్పొరేటర్ సబిత కిషోర్

ప్రతి ఇంటికీ మంచినీరు

ఎమ్మెల్యే కనకారెడ్డి



మంచినీటి కొళాయిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కనకారెడ్డి

అల్వాల్: మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ మంచినీరు అందించడానికి చర్యలు చేపడుతున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి అన్నారు. అల్వాల్ డివిజన్ గ్రీన్ హుడ్ కౌంటి కాలనీలో హడ్కో వారి సహకారంతో మిషన్ భగీరథలో భాగంగా ఏర్పాటు చేసిన మంచి నీటి కొళాయిలను స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రేటర్ కో ఆప్షన్ సభ్యులు జ్యోతిగౌడ్, జలమండలి అధికారులు రజని, రామకృష్ణ, శ్రీధర్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు శ్రీనివాస్‌రావు, శశికాంత్, అమర్‌నాథ్, హన్మతరావు, టి. శ్రీనివాస్, వేణు తదితరులు పాల్గొన్నారు.

అభినందన



సీఐ శ్రీకాంత్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న గౌడసంఘం నాయకులు

అల్వాల్: అల్వాల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌గౌడ్‌ను వెంకటాపురం డివిజన్ సుభాష్ నగర్ గౌడ సంఘం నాయకులు బుధవారం అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఓంప్రకాశ్‌గౌడ్, శ్యాంగౌడ్, కృష్ణగౌడ్, గణేష్‌గౌడ్, ముత్యాలు, అశోక్, మధు, ధనుంజయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్ ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న విద్యాధికారి శ్రీనివాస్

అల్వాల్: 63వ ఎస్‌జీఎఫ్ మల్కాజిగిరి అల్వాల్ జోన్ టోర్నమెంట్ బుధవారం ప్రారంభమైంది. అల్వాల్‌లోని సెయింట్ అల్ఫాన్స్ పాఠశాలలో మండల విద్యాధికారి శ్రీనివాస్ క్రీడలను ప్రారంభించారు. అల్వాల్‌లోని పాఠశాలల విద్యార్థులు పోటీలలో పాల్గొనున్నారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారిని జిల్లాస్థాయికి ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సఫిల్‌గూడ మినీట్యాంక్ బండ్‌ను పరిశీలించిన సీపీ సందీప్ శాండిల్య



నిమజ్జన ఘాట్‌ను పరిశీలిస్తున్న సీపీ సందీప్ శాండిల్య, ఇతర అధికారులు

మల్కాజిగిరి: సఫిల్‌గూడ మినీట్యాంక్ బండ్ నిమజ్జన ఘాట్‌ను బుధవారం సైబరాబాద్ ఇన్‌చార్జి సీపీ సందీప్ శాండిల్య పరిశీలించారు. కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, సర్కిల్ డీసీ వేణుగోపాల్, డీసీపీ ఉమామహేశ్వరశర్మలను గతేడాది నిమజ్జనం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం వాహనాల పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గణేశ్ ఉత్సవ సమితి మల్కాజిగిరి అధ్యక్షుడు పిట్ల మోహన్‌రాజ్ నిమజ్జన ఘాట్ వద్ద ఏర్పడే ఇబ్బందులను ఆయనకు వివరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, భక్తులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాచకొండ కమిషనరేట్ జాయింట్ సీపీ తరుణ్‌జోషి, అల్వాల్ సబ్ డివిజన్ ఏసీపీ రఫిక్, నేరెడ్‌మెట్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ చంద్ర, ఈఈ అనిల్‌రాజ్, డీఈ నాగేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రవీందర్‌రెడ్డి, నాగరాజు, ఏఈ దివ్యజ్యోతి, ఉత్సవ సమితి సభ్యులు రామకృష్ణ ,శ్రవణ్, నర్సింహగౌడ్, వి.శ్రీనివాస్, ధన్‌రాజ్, నాగరాజు, రుత్విక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏకే. మురుగేష్ జన్మదిన వేడుకలు



మల్కాజిగిరి చౌరస్తాలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మురుగేష్ పుట్టినరోజు వేడుకలు



మిర్జాల్‌గూడలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మురుగేష్

మల్కాజిగిరి: టీఆర్‌ఎస్ గ్రేటర్ నాయకుడు ఎ.కె.మురుగేష్ పుట్టినరోజు వేడుకలు మల్కాజిగిరి చౌరస్తాలో టీఆర్ఎస్ కార్మిక విభాగం అనుబంధ ఆటో యూనియన్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు, కార్యకర్తల సమక్షంలో మురుగేష్ కేక్ కట్ చేశారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

గౌతంనగర్: టీఆర్‌ఎస్ గ్రేటర్ నాయకుడు ఏకే.మురుగేష్ జన్మదిన వేడుకలు బుధవారం మిర్జాల్‌గూడ సాయిపురి కాలనీలోని ఆయన నివాసంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానుల మధ్య కేక్‌ను కట్ చేశారు. అనంతరం సుమారు 500 మందికి చీరలు పంపిణీ చేశారు. టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బద్దం పరుశురాంరెడ్డి, నాయకులు రావుల అంజయ్య, నాగకుమారి, రాంచందర్, కృష్ణ మాదిగ, కుమ్మరి రాజు, రషీద్, యోగి, మైత్రినాథ్, శ్రీను తదితరులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

నందికంటి శ్రీధర్



నియామక పత్రాలను అందజేస్తున్న శ్రీధర్

మౌలాలి: ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మల్కాజిగిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్ నందికంటి శ్రీధర్ అన్నారు. మల్కాజిగిరి పట్టణ ప్రధాన కార్యదర్శిగా మౌలాలి డివిజన్‌కు చెందిన సిలుముల కృష్ణ, మల్కాజిగిరి పట్టణ కార్యదర్శిగా ఏర్పుల విశ్వనాథ్‌లను నియమించారు. ఈ మేరకు నియామక పత్రాలను బుధవారం మల్కాజిగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జీడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నందికంటి శ్రీధర్ వారికి అందజేశారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు వంశీ ముదిరాజ్, నాయకులు కిరణ్, ప్రవీణ్‌గౌడ్, జీవన్‌రెడ్డి, గౌస్, శ్రీనివాస్‌గౌడ్, అశోక్, రోజారాణి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెషర్స్ డే

హెలెన్ కిల్లర్ కళాశాలలో వేడుకలు



నృత్యం చేస్తున్న బాలికలు

నేరెడ్‌మెట్: సామాన్య విద్యార్థులకు తామేమీ తీసిపోమంటూ బధిర విద్యార్థులు నిరూపించుకుంటున్నారని చదువుల్లోనూ, ఆటల్లోనూ రాణిస్తున్నారని హెలెన్ కిల్లర్స్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ ఉమర్‌ఖాన్ అన్నారు. బుధవారం హెలెన్ కిల్లర్ కళాశాల ఇంటర్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ ఉమర్‌ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్ముగం, అంజయ్య, మధుకుమార్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్‌ఎంఎం జాతీయ సదస్సును జయప్రదం చేయండి

మల్కాజిగిరి: దళిత్ శోషణ్ ముక్తి మంచ్ (డీఎస్‌ఎంఎం) జాతీయ సదస్సును జయప్రదం చేయాలని కేవీపీఎస్ మేడ్చెల్ జిల్లా నాయకుడు కృపాసాగర్ పిలుపునిచ్చారు. డీఎస్‌ఎంఎం కరపత్రాలను బుధవారం మల్కాజిగిరిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27, 28వ తేదీల్లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా జాతీయ స్థాయి సదస్సు జరుగుతున్నదన్నారు. రాజ్యాంగం– సామాజిక న్యాయం అనే అంశంపై సదస్సులో కీలకంగా చర్చ జరుగుతుందన్నారు. కేవీపీఎస్ తెలుగు రాష్ట్రాల్లో దళితులు, అణగారిన వర్గాలు, కులవివక్షపై పోరాటం చేస్తున్నదన్నారు. ఈ సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మీనా తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచారం కేసులో ముగ్గురు అరెస్ట్

మల్కాజిగిరి: వ్యభిచారం కేసులో నిర్వాహకురాలు, మరో ఇద్దరిని మల్కాజిగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్‌ఐ జేమ్స్ బాబు కథనం ప్రకారం..మల్కాజిగిరి ఆర్.కె.నగర్ ఆల్బర్ట్ అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్ అద్దెకు తీసుకొని గత కొద్ది కాలంగా కడియాల వసుంధర(45) వ్యభిచారం నిర్వహిస్తున్నది. విశ్వసనీయ సమాచారం మేరకు మల్కాజిగిరి పోలీసులు మంగళవారం రాత్రి ఆమె నివసిస్తున్న ఫ్లాట్ పై దాడి చేశారు.ఆ సమయంలో ఉన్న ఇద్దరు మహిళలను హోంకు తరలించారు. శ్రీనివాసనగర్‌కు చెందిన టైలర్ సంగ భిక్షపతి(42), నల్గొండ జిల్లా రామన్నగూడెంకు చెందిన క్యాటరర్ రమావత్ వెంకట్‌రామ్(39), వసుంధరను అరెస్ట్‌చేశారు.

భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి భగవత్‌రావు

గౌతంనగర్: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకుందామని గ్రేటర్ హైదరాబాద్ భాగ్యనగర గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవత్‌రావు అన్నారు. మల్కాజిగిరిలోని ఐసిఐసిఐ బ్యాంక్ సమీపంలో ఉత్సవ సమితి కార్యాలయాన్ని సమితి మల్కాజిగిరి నియోజకవర్గం అస్లెంబ్లీ కన్వీనర్ పిట్ల మోహన్‌రాజ్‌తో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు నాగరాజు, శ్రవణ్, నవీన్, రిత్విక్, ధన్‌రాజ్, రాజ్యలక్ష్మి, స్వర్ణలత, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి మేడ్చల్
హైదరాబాద్
గురువారం | ఆగస్టు | 24 | 2017



గ్రామాల బాట పట్టిన జిల్లా యంత్రాంగం

- ఆ మూడు గ్రామాలకు 18 మంది ఉద్యోగులు
- నేడు కలెక్టర్‌కు నివేధికలు అందజేయనున్న అధికారులు

కీసరటౌన్:

మేడ్చల్‌–మల్కాజిగిరి జిల్లా, శామీర్‌పేట్ మండలంలోని గ్రామాల ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను సీఎం కేసీఆర్‌కు నివేదించటానికి జిల్లా యంత్రాంగం చురుకుగా పనిచేస్తోంది. త్వరలో సీఎం కేసీఆర్ శామీర్‌పేట్ మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో అందుకు తగిన విధంగా జిల్లా యంత్రాంగం స్పందించింది. మూడుచింతలపల్లి, లక్ష్మాపూర్, కేశవరం గ్రామాల మినహా మిగిలిన గ్రామాల్లో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల జాబితాను తయారు చేసేందుకు జిల్లా కలెక్టర్ ఎంవి.రెడ్డి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. అందులో భాగంగానే జిల్లా అధికారులను గ్రామాల బాట పట్టించారు.

18 జిల్లా అధికారులకు బాధ్యతల అప్పగింత

ఈ కార్యక్రమంలో భాగంగా శామీర్‌పేట్ మండలంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి, అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని నివేదికలు తయారు చేసి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అందులో భాగంగా, ప్రతి గ్రామాన్ని ఓ జిల్లా అధికారికి కేటాయించారు. ఇలా 18 మంది అధికారులకు గ్రామాలను కేటాయించారు. వీరితో పాటు ఎండీవోలు, ఎమ్మార్వోలకు కూడా మిగిలిన గ్రామాల బాధ్యతలు అప్పగించారు. తక్షణమే గ్రామాలను సందర్శించి, బుధవారం నాటికే తనకు రిపోర్టును సబ్మిట్ చేయాలన్నారు. దీంతో జిల్లా అధికారులు స్థానిక సర్పంచ్‌తో పాటు, పంచాయతీ, రెవెన్యూ అధికారులలు, ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

పండగను శాంతియుతంగా జరుపుకోవాలి

జవహర్‌నగర్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జవహర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసే మండపాలను, చెన్నాపురం చెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేష్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



చెరువును పరిశీలిస్తున్న సైబరాబాద్ సీపీ సందీప్ శాండిల్య, పోలీసు అధికారులు

ఘట్‌కేసర్: మండలంలోని ఏదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువును బుధవారం సైబరాబాద్ సీపీ సందీప్ శాండిల్య సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ జాయింట్ కమిషనర్ తరుణ్‌జోషి, డీసీపీ ఉమామహేశ్వర శర్మ, ఏసీపీ సందీప్‌గోనే, సీఐ ప్రకాష్, ఎస్సైలు చంద్రశేఖర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

శామీర్‌పేట్: మారుమూల గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శామీర్‌పేట్ ఈఓపీఆర్డీ మల్లికార్జున్ అన్నారు. మండలంలోని అనంతారం గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ నిధులతో అండర్‌డ్రైనేజీ నూతన పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు గ్రామస్తులంతా కలిసి కట్టుగా పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సునిత, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజలో పాల్గొన్న ఈఓపీఆర్డీ మల్లికార్జున్

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని వినతి

ఘట్‌కేసర్ టౌన్: సెప్టెంబర్ 17న ప్రభుత్వమే అధికారికంగా విమోచన దినాన్ని నిర్వహించాలని బీజేపీ మండల శాఖ నాయకులు బుధవారం రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ప్రజలపై అకృత్యాలు పెరగడంతో అప్పటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ తీసుకొని సైనిక చర్య చేపట్టి హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో విలీనం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కంభం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బాల్‌రాజ్, శ్రీరాములు, రమేష్ పాల్గొన్నారు.



రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మీజిల్స్ ప్రాణాంతక వ్యాధి

ఘట్‌కేసర్ టౌన్: మీజిల్స్ (తట్టు) వ్యాధి వైరస్ ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని క్లస్టర్ ఆరోగ్య విద్యా బోధకుడు రవికుమార్ అన్నారు. పట్టణంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో మహిళలకు మీజిల్స్‌–రుబెల్లా టీకాపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీజిల్స్ కారణంగా ప్రపంచం మొత్తంలో చూసుకుంటే 35 శాతం భారతదేశం నుంచి మృత్యువాత పడుతున్నారన్నారు. స్త్రీలల్లో ఈ వ్యాధి సోకితే ఆర్థరైటస్, కీళ్లలో విపరీతమైన నొప్పి వస్తుందన్నారు. గర్భిణీలకు తొలి దశలోనే రుబెల్లా సోకితే పుట్టే బిడ్డకు కంటి, వినికిడి, మెదడు, గుండె సంబంధిత వ్యాధులతో జన్మించే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో సునంద, సత్యనారాయణ, సుజాత, రమణి, ధనపలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



తట్టు టీకాపై అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య బోధకుడు రవికుమార్

పర్రెబావి కాలువను కాపాడాలి

ఘట్‌కేసర్: పవిత్ర షాహనూర్ బాబా దర్గాకు చెందిన పర్రెబావి కాలువను పూడ్చుతూ కొందరు కబ్జాకు పాల్పడుతున్నారని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మండలంలోని అవుశాపూర్ షాహనూర్ బాబా దర్గా ముతవల్లీ ఖాజనవాబు అన్నారు. గ్రామంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ... వానలు కురిస్తే ఆ కాలువ ద్వారా నీరు పారుతుందన్నారు. గతంలో ఆ నీరు పనాది గుండా పారి రైల్వేట్రాక్ దాటి రాంచెరువులో కలిసేదన్నారు. త్వరలో ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీకి, హోంమంత్రికి వినతి పత్రాలు సమర్పిస్తానని తెలిపారు.

న్యూస్ బాక్స్

శుభాకాంక్షలు



బీసీ కమిషన్ చైర్మన్‌తో ఎల్‌ఎస్‌ఎస్ నాయకులు

మేడ్చల్: రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ రాములు పుట్టిన రోజు సందర్భంగా లంబాడ సంక్షేమ సమితి నాయకులు ఆయనను బుధవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని ఆయన కార్యాలయంలో రాములును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లంబాడ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ధన్‌రాజ్‌నాయక్ నాయకులు ఉన్నారు.

నియామకం



నియమాకపత్రం అందజేస్తున్న జగన్‌గౌడ్

మేడ్చల్: బీజేపీ అనుబంధ విభాగం కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా మండలంలోని గిర్మాపూర్‌కు చెందిన బొక్క శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. మండల ఉపాధ్యక్షులుగా చంద్రయ్య, క్రిష్ణ, ప్రధానకార్యదర్శిగా కుమ్మరి జహంగీర్,కార్యదర్శులుగా రమేష్‌రెడ్డి, సాయి నాగరాజులను నియమించారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు జగన్‌గౌడ్ ఆయనకు నియమక పత్రం అందజేశారు.

పిల్లలకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న నెటిజన్స్‌ఫోరం సభ్యులు

మేడ్చల్: పట్టణంలోని ప్రత్యేక అవసారల పిల్లల కేంద్రం భవిత సెంటర్‌లో తెలంగాణ నెటిజన్స్ ఫోరం సభ్యులు బుధవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఎన్‌ఆర్‌ఐ శివరాచర్ల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఫోరం ఉపాధ్యక్షుడు అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రజిత, అఖిలేశ్, దివ్య, సుమ భవిత కేంద్రం ఐఈఆర్‌టీ థెరిస్సా, ఉపాధ్యాయులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో





జవహర్‌నగర్ ప్రధాన రహదారిలో రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న వృద్ధులు



యాతన

నడిచేందుకు కాళ్లలో సత్తువలేక వృద్ధులు, అంగవైకల్యంతో అడుగు వేయలేని స్థితిలో ఉన్న వికలాంగులు పింఛన్ డబ్బులు అందక వారు పడుతున్న బాధలు వర్ణనాతీతం. జవహర్‌నగర్‌లో గత 15 రోజులుగా ఫించన్ తీసుకోవడం కోసం వృద్ధులు ప్రతీ రోజు ప్రభుత్వ కార్యాలయానికి వస్తున్నారు. కానీ అక్కడ అధికారులు ఎవరూ ఉండటంలేరు. కార్యాలయం వద్ద నిలువ నీడ ఉండదు. తాగేందుకు నీళ్లు లేవు. చేసేదేమి లేకా ఎండలోనే పింఛన్ డబ్బుల కోసం వేచి చూస్తూ నీరసించి సొమ్మసిల్లిపోతున్నారు. జాప్యం చేస్తున్న వారికి వీరిలో వాళ్ల అమ్మమ్మలు, తాతలు కనిపించడం లేదా అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– జవహర్‌నగర్



పింఛన్ కోసం వచ్చి నిరసించిన వృద్ధులు

- పింఛన్ కోసం వృద్ధుల, వికలాంగుల అవస్థలు
- 15 రోజులుగా పంచాయితీ కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు
- చేసేది లేక నిరసనకు దిగిన పింఛన్‌దారులు

చేసేది లేక నిరసనకు దిగిన పింఛన్‌దారులు...

వందలాది మంది వృద్ధులు, వికలాంగులు బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం వరకు పింఛన్ కోసం ఎదురు చూశారు. ప్రభుత్వ కార్యాలయం వద్ద కనీస సౌకర్యాలు లేవు. 12 గంటలైనా ఏ అధికారి రాకపోడంతో అలసి విసిగిపోయిన వృద్ధులు చేసేదేమి లేక జవహర్‌నగర్ ప్రధాన రహదారిపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. దీంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయ్యింది. విషయం తెలుసుకున్న జవహర్‌నగర్ సీఐ ఉమామహేశ్వరరావు సంఘటనా స్థలానికి సిబ్బందిని పంపించారు. దీంతో సర్పంచ్ మల్లేశ్, పోలీసు సిబ్బంది ఉన్నతాధికారులతో మాట్లాడి ఈనెల 26న పింఛన్లు అందజేస్తారని హామీ ఇవ్వడంతో వృద్ధులు ధీనంగా వెనుదిరిగారు.

ముసలోళ్లని ఇదేం తిప్పడయ్యా.....



ఈ వయస్సులో మమ్మల్ని ఈ విధంగా తిప్పుడం సరికాదు. కండ్లు సరిగా కనబడతలేవు. వారం రోజులుగా ఫించన్ కోసం వచ్చి పోతున్నా. పైసలు ఇస్తాలేరు. రేపు మాపు అంటూ తిప్పుతున్నారు. మా పైసలను బ్యాంకుల్లో జమ చేయండి.

జయమ్మ, వృద్ధురాలు, జవహర్‌నగర్

పింఛన్ ఎప్పుడిస్తరో...

నేను వికలాంగుడిని నన్ను పట్టుకునేవారు లేరు. ఫించన్ కోసం ప్రతీ నెల ఆటోలో వచ్చి పోతున్నా. వచ్చిన ఫించన్ ఆటోలో రానుపోనుకే సరిపోతుంది. పింఛన్ ఎప్పుడిస్తరో ఎవరు చెప్పడంలేదు.

అంజయ్య,
అంబేద్కర్‌నగర్

నవరాత్రులకు పటిష్ట బందోబస్తు

- సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్యా

కీసర: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలో పటిష్ట బందోబస్తు నిర్వహించనున్నట్టు సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్యా అన్నారు. బుధ వారం మండలంలోని రాంపల్లి పాతచెరువును ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ప్రతీ సంవత్సరం రాంపల్లి పాత చెరువు వద్ద వినాయక నిమజ్జనోత్సవం జరుగుతుందన్నారు. ఈసీఐఎల్, చర్లపల్లి, నాచారం, కుషాయిగూడ, కీసర మండలంలోని వివిధ గ్రామాల నుంచి వినాయక విగ్రహాలను ఇక్కడకు తరలించి నిమజ్జనం చేస్తారన్నారు. గ్రామాల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారు స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలు నిషేధమన్నారు. సీపీ వెంట డీసీపీ తరుణ్‌జోషి, ఆర్‌డీఓ హనుమంతరెడ్డి, తహసీల్దార్ ఉపేందర్‌రెడ్డి, ఏసీపీ రఫీక్, సీఐ సురేందర్‌గౌడ్ ఆయా శాఖల అధికారులు, సర్పంచ్ జ్యోతిసురేష్ ఉన్నారు.

'ఓటర్ల జాబితా సవరణ వేగవంతం చేయండి'

కీసరటౌన్: జిల్లాలోని అర్బన్ ప్రాంతంలోని కుత్బుల్లాపూర్, ఉప్పల్, కూకట్‌పల్లి, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో ఓటర్ల జాబి తా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఓటర్ల జా బితా పరిశీలకుడు విష్ణు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్‌ఓలతో ఓటర్ల జాబితా సవరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణను గూగుల్ మ్యాప్ ద్వారా పరిశీలిం చటం జరుగుతుందన్నారు. ఒకే కుంటుంబంలోని సభ్యులు వేర్వేరు పోలింగ్ స్టేషన్లలో ఓటు వేయడాన్ని నివారించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ట్యాబుల్ ద్వారా ఇంటింటికీ వెళ్లి ఓటర్ లిస్టుల సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందని, దీన్ని త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో డీఆర్‌ఓ సురేందర్‌రావు, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎన్నికల తహసీల్దార్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి బాధ్యత సర్పంచ్‌లదే..



సమావేశంలో పాల్గొన్న ఎంపీ మల్లారెడ్డి, కలెక్టర్ ఎంవీ రెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్: గ్రామాల అభివృద్ధి బాధ్యత పూర్తిగా సర్పంచులదేనని, మంచి పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోవాలని జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలపై కుత్బుల్లాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో వంద శాతం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. పదిహేను రోజుల లోపు ప్రతి గ్రామంలో 40 వేల మొక్కలు నాటే టార్గెట్‌ను అధిగమించాలన్నారు.

దేశంలోనే మేడ్చల్ జిల్లాను బహిరంగ మల మూల మూత్ర విసర్జన రహిత జిల్లాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. గ్రామాల్లో ముఖ్యంగా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇళ్ల వద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి రిక్షాల్లో వేసేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. ఇది రోగాల సీజన్ అని, గ్రామాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకు ముందు ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లా అభివృద్ధి కోసం కలెక్టర్ ఎంవీ రెడ్డి ఎంతో శ్రమిస్తున్నారని, దేశంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా ఓడీఎఫ్ జిల్లాగా ప్రకటించడం ఆయన పనితనానికి నిదర్శనమన్నారు. ఎంపీపీ సన్న కవిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీపీఓ సురేష్‌మోహన్, జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఆర్డీఓ మధుసూదన్, ఎంపీడీఓ కె.అరుణ, తహసీల్దార్ మల్లయ్య, ఈఓఆర్డీ జ్యోతిరెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, మాసాని రవీందర్ యాదవ్, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లే కీలకం..

గ్రామాల్లో సర్పంచ్‌లకు సర్వాధికారాలు ఉన్నాయని, ముఖ్యంగా ఆదాయ వనరులను పెంచుకోవడంతో పాటు వ్యయాలు తగ్గించుకుని అభివృద్ధి పనులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎల్‌ఈడీ లైట్లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గుతాయని, మండల పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. పారిశుధ్య పనులు చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు మానవతా దృక్పథంతో రూ.12 వేలకు మించి జీతాలు అందించాలన్నారు.

నలుగురు సర్పంచ్‌లకు షోకాజ్ నోటీసులు..

కలెక్టర్ నిర్వహించిన సమీక్ష సమావేశానికి గైర్హాజరైన దూలపల్లి సర్పంచ్ చింతలక్ష్మి, డీపోచంపల్లి సర్పంచ్ రాముగౌడ్, గాగిల్లాపూర్ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, ప్రగతినగర్ సర్పంచ్ శాంతాకుమారిలకు షోకాజ్ నోటీసులు అందించాలని కలెక్టర్ డీపీఓ సురేష్‌మోహన్‌ను ఆదేశించారు.

గొర్రెల పంపిణీపై కలెక్టర్ అసంతృప్తి

కీసరటౌన్: జిల్లాలో గొర్రెల పంపిణీ లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంవీ రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో పశుసంవర్ధక శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గొర్రెల పంపిణీలో మేడ్చల్ జిల్లా చివరి స్థానంలో ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పంపిణీలో ఏదైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా లక్ష్యం 2,945 యూనిట్ల పంపిణీ కాగా, ఇప్పటి వరకు 1,020 యూనిట్లు మాత్రమే పంపిణీ చేయటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజు 50 నుంచి 100 యూనిట్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాంతారావు

సాక్షి, మేడ్చల్ జిల్లా: వచ్చే నెల 8న నిర్వహించతలపెట్టిన మేడ్చల్ కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు కార్యకర్తలకు పిలునిచ్చారు. బుధవారం బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ జిల్లా పదాధికారుల సమావేశంలో ఆయన మట్లాడుతూ.. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్య్రం సిద్ధిస్తే... తెలంగాణలో మాత్రం నిజాం నిరంకుశ పాలనకు 1948 సెప్టెంబర్ 17న ఇక్కడి ప్రజలు చరమగీతం పాడటంతో స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అందుకే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ డిమాండ్ చేస్తోందన్నారు. అయినా.. కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని దుయ్యపట్టారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంఐఎంకు తలొగ్గి విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించనందుకు నిరసనగా సెప్టెంబర్ 8న కలెక్టరేట్ ముట్టడి చేపడుతున్నామన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు ఆనంద్, మోహన్‌రెడ్డి, సత్తిరెడ్డి, రాజ్యలక్ష్మి, సుజాత, రామకృష్ణ, వెంకటేశ్, హరినాయక్, శ్రీనివాస్, రజినీరెడ్డి, సులోచన పాల్గొన్నారు.

వినాయకుడి కోసం ధర్నా

రామంతపూర్: గణేష్ విగ్రహం ఏర్పాటు విషయంలో రెండు గ్రూప్‌ల మధ్య చోటు చేసుకున్న వివాదం ముదిరి గందరగోళానికి దారితీసింది. వివరాల్లోకి వెళితే..రామంతపూర్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా ఎస్సామ్మార్ స్కైసిటీ అపార్ట్‌మెంట్‌లో బుధవారం రాత్రి గణేష్ విగ్రహం ఏర్పాటు విషయంలో అపార్ట్‌మెంట్‌లోని రెండు గ్రూపుల మధ్య వివాదం నెలకొంది. దీంతో ఒక గ్రూప్ సభ్యులు ప్రధాన రహదారిపై ధర్నాకు పూనుకోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ నర్సింగ్‌రావు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలతో చర్చించారు. ఓ గ్రూప్‌నకు చెందిన గణేషుడిని అపార్ట్‌మెంట్ బయటకు తరలించడంతో సమస్య సద్దుమణిగింది.

మట్టి గణపతులనే పూజించాలి


మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న కమిషనర్ రాంరెడ్డి

ఘట్‌కేసర్ టౌన్: పర్యావరణాన్ని పరిరక్షించాలంటే రసాయన విగ్రహాలకు స్వస్తి పలకాలని ఫెస్టివ్ ఫోక్స్ కల్చరల్ ఆర్ట్స్ అసోసియేషన్ చైర్‌పర్సన్ ఎడ్లపాటి ఉమ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పీఓపీ విగ్రహాల తయారీలో సీసం, ట్రామ్, అర్సినిక్ కాపర్, కార్బోనియం, జింక్, క్రోమియం వంటి విషరసాయనాలను వినియోగించడంతో సహజ సిద్ధమైన భూమి, గాలి, నీరు కలుషితమై మానవులకు శ్వాసకోస, చర్మ, రక్త సంబంధ వ్యాధులు ప్రబలుతాయన్నారు. వినాయక చవితి సందర్భంగా సంస్కృతి టౌన్‌షిప్‌లో మట్టివిగ్రహాలను ఉచితంగా అందజేస్తామన్నారు.

మట్టి విగ్రహాలను పంపిణీ..

మేడ్చల్: నగర పంచాయతీ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు మట్టి వినాయకులను నగరపంచాయతీ కమిషనర్ రాంరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకట్‌గోపాల్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంచందర్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఏసీబీ సోదాలు


మేడ్చల్ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సోదాలు చేస్తున్న ఏసీబీ అధికారులు

మేడ్చల్: అదిలాబాద్ జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ బాబురావుపై ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని కేసు నమోదు కావడంతో బుధవారం జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సోదాలు చేశారు. బాబురావు భార్య విజయలక్ష్మి మేడ్చల్ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఎస్‌టీఓగా పని చేస్తున్నారు. కార్యాలయ సిబ్బంది మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఎస్‌టీఓ విజయలక్ష్మి చాంబర్‌లో అధికారులు క్షుణంగా తనిఖీ చేశారు. సాయంత్రం 4 గంటల వరకు ఏసీబీ సోదాలు కొనసాగాయి. ఎస్‌టీఓ విజయలక్ష్మి బుధవారం విధులకు రాకపోవడంతో ఏసీబీ అధికారులు ఇన్‌చార్జ్ డీటీఓ శ్రీనివాస్, ఎస్‌టీఓ కరుణాకర్ రెడ్డిల సమక్షంలో వివరాలు నమోదు చేసుకున్నారు.

గ్రామ ఆదాయాన్ని పెంచేందుకు ఆస్తిపన్ను పెంపు


నాగారం గ్రామపంచాయతీ సమావేశం

కీసర: నాగారం గ్రామపంచాయతీ పరిధిలోని గృహ, వాణిజ్య సముదాయాల ఆస్తి పన్నును పెంచేందుకు బుధవారం పాలకవర్గం తీర్మాణించింది. సర్పంచ్ కౌకుట్ల చంద్రారెడ్డి అధ్యక్షతననిర్వహించిన సమావేశంలో గ్రామ పంచాయతీలకు ఆదాయాన్ని పెంపొందించేందుకు కొత్తగా జీఓను విడుదల చేసిందన్నారు. గ్రామ కంఠంలోని ఇళ్లకు కూడా పెంచిన పన్ను పెంపుపై కొందరు వార్డు సభ్యులు అభ్యంతరం తెలియజేశారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ బిజ్జశ్రీనివాస్, నర్సింగ్‌రావు, జగన్‌మోహన్‌రెడ్డి, అర్చన, వెంకట్‌రెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

మూడో వార్డు సభ్యుడిపై చర్యలు తీసుకోవాలి


కార్యాలయం ఎదట ధర్నాకు దిగిన స్వప్న, మద్దతు తెలుపుతున్న కాలనీవాసులు

కీసర: తనను కించ పరిచే విధంగా మాట్లాడిన వార్డు సభ్యుడిపై చర్యలు తీసుకోవాలని బుధవారం నాగారం 7వ వార్డు సభ్యురాలు స్వప్న పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. తారపూరికాలనీల్లో కాలనీ రోడ్డును కొంత మేర ఆక్రమించి ఓ గృహ నిర్మాణం జరుగుతోందని కాలనీవాసుల ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో గృహ నిర్మాణాన్ని పరిశీలించి ఆ పనులు నిలిపేయాలని గ్రామ కార్యదర్శి వెంకట్‌రెడ్డికి ఫిర్యాదు చేశానన్నారు. దీంతో గృహ నిర్మాణదారుడి తరపున 3వ వార్డు సభ్యుడు కౌకుట్ల శ్రీనివాస్‌రెడ్డి తనను కించపరిచే విధంగా మాట్లాడారని ఆరోపించింది. ఇదే విషయమై సర్పంచ్ చంద్రారెడ్డి, ఉపసర్పంచ్ బిజ్జశ్రీనివాస్‌లు కౌకుట్ల శ్రీనివాస్‌రెడ్డి చేత క్షమాపణ చెప్పిస్తామని హామీ ఇవ్వడంతో స్వప్న ధర్నాను విరమించుకున్నారు.

కీసర ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

కీసర: తెలంగాణ సర్వశిక్ష అభియాన్ కింద గతంలో కీసర మండలం నందు క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌గా పని చేసిన యెర్ర నర్సింహ(39) బుధవారం గుండె పోటుతో మరణించారు. కీసర ఎంఈఓ శశిధర్ వేధింపుల వల్లే నర్సింహకు గుండె పోటు వచ్చిందని రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ తెలిపింది. వెంటనే కీసర ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా నర్సింహ కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని, ఆయన భార్యకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. లేకుంటే తమ సంఘం తరపున పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామని హెచ్చరించారు. టీఎస్ఎస్‌ఏ, జేఏసీ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, రవికుమార్, గిరిష్ తదితరలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కేంద్ర అధికారులు


సరుకుల నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

ఘట్‌కేసర్ టౌన్: ఘట్‌కేసర్ పట్టణంలోని జెడ్పీ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సీనియర్ కన్సల్టెన్సీ రూటెన్ ఆధ్వర్యంలోని కేంద్ర అధికారుల బృందం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన వడ్డింపుపై విద్యార్థులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వంట తయారు చేసే ప్రదేశం, వినియోగిస్తున్న నీరు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, విద్యాశాఖాధికారి ప్రసాద్, మండల విద్యాధికారి నర్సింహరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ వీధుల్లో విక్రయాలు జరపొద్దు

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలోని రైతు బజారులోనే అన్ని రకాల విక్రయాలు సాగించాలని నగర పంచాయతీ కమిషనర్ రాంరెడ్డి, తహసీల్దార్ విష్ణువర్ధన్ రెడ్డి , సీఐ వెంకట్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ అంశాలపై పట్టణ ప్రముఖులతో సమావేశం నిర్వహించారు. వీధుల్లో విక్రయాలు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా వినాయక నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక మండపాలు ఇతరులకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఎస్సై కిషోర్, నగరపంచాయతీ సిబ్బంది, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మా స్థలాలు లాక్కుంటామంటే ఊరుకోం


జేసీబీతో కంచె తొలగిస్తుండగా అడ్డుకుంటున్న రైతులు

శామీర్‌పేట్: గత 70 ఏళ్లుగా సాగు చేసుకుంటూ ఉన్న స్థలాన్ని ప్రభుత్వం భూమి అని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని చూస్తే సహించేది లేదని తూంకుంట రైతులు హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు తూంకుంట పరిధిలోని సర్వే నంబర్ 132/1,132/2లో బుధవారం వ్యవసాయ పొలానికి ఉన్న కంచెతో పాటు బోరు మోటారు తీసుకెళ్లారు. ఈ భూమి విషయమై హైకోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు ఇష్టానుసారంగా బోరు మోటర్లు తీసుకెళ్లడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, పెంటయ్య, రమేశ్, మహేశ్, రాంచందర్, వినోద్, శ్రీరాములు, శివ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం


సమావేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

బాలాజీనగర్ (జవహర్‌నగర్): బాలాజీనగర్‌లోని నవరసాగార్డెన్‌లో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ జవహర్‌నగర్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అనంతరం జవహర్‌నగర్ ఫేస్–1 అధ్యక్షునిగా బండకింది ప్రసాద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ రఫిక్, కోశాధికారిగా నరసింహరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో వారం రోజుల్లో పూర్తి కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజిత, చిరంజి రవీందర్‌గుప్త, శోభారెడ్డి, గండి నర్సయ్య, కేతమ్మ, శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలిలో యాంటీ డ్రగ్స్‌పై సదస్సు


మాట్లాడుతున్న డీసీపీ

కీసర: చెడు వ్యసనాలకు బానిసై విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మల్కాజ్‌గిరి డీసీపీ ఉమామహేశ్వర శర్మ అన్నారు. బుధవారం మండలంలోని గీతాంజలి కళాశాల్లో మారద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే అనార్ధలకు సంబంధించి (యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ ప్రొగ్రామ్)నిర్వహించారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాలను సరఫరా చేసే వారి వివరాలను తమకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ రఫీక్, సి.ఐ సురేందర్‌గౌడ్, కళాశాల చైర్మన్ రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్ తదితరలు పాల్గొన్నారు.

పండ్ల మొక్కల పంపిణీ

కీసర: హరితహారం పథకంలో భాగంగా బుధవారం మండలంలోని దమ్మాయిగూడా, తిమ్మాయిపల్లి గ్రామాల్లో ఇంటింటికీ పండ్ల, ఔషధ మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల సర్పంచ్‌లు అనురాధ, రాజలింగంగౌడ్‌లు మాట్లాడుతూ.. ప్రభుత్వ సూచన మేరకు గ్రామాల్లో 40 వేల మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టామన్నారు.

నేడు వాహనాల వేలం

ఘట్‌కేసర్ టౌన్: ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ నేరాలలో స్వాధీనం చేసుకున్న వాహనాలను గురువారం బహిరంగ వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ మల్లయ్య తెలిపారు. ఆసక్తిగల వారు ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో గురువారం ఉదయం 11 ప్రారంభం కానున్న వేలంలో పాల్గొనాలని సూచించారు.

సాక్షి కుత్బుల్లాపూర్



హైదరాబాద్
గురువారం । ఆగస్టు । 24 । 2017

సాక్షి మీ సేవలో... మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

చింతల్ సాక్షి కార్యాలయం: 23081086, కుత్బుల్లాపూర్: 97053 47192, జగద్గిరిగుట్ట: 95530 22224, సుభాష్‌నగర్: 7989383158 దుండిగల్: 93908 40390, సూరారం: 98493 50144, గాజులరామారం: 99516 16081, చింతల్: 98666 59286, జీడిమెట్ల: 99085 05819, రంగారెడ్డినగర్: 9346431550, నిజాంపేట్: 97053 48167

నేడు ప్రగతినగర్‌లో గణేశ్ విగ్రహాల పంపిణీ

జగద్గిరిగుట్ట: ప్రగతినగర్‌లో గురువారం సాయంత్రం ఉచితంగా మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు శ్రీ పట్టాభి సీతారామాంజనేయ స్వామి ఆలయ చైర్మన్, ఉప సర్పంచ్ చల్లా సుధీర్‌రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలు, భక్తులు వచ్చి విగ్రహాలను పొందాలన్నారు. కార్యక్రమానికి బాచుపల్లి సీఐ బాలకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాల పంపిణీ చేపడతారన్నారు. స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



పూజల్లో పాల్గొన్న శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల: సుభాష్‌నగర్‌లోని ఆయిమాత దేవాలయ 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జరిగిన పూజల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు. సిర్వి సమాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్‌ను ఆలయ కమిటీ ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమంలో చైర్మన్ చెన్నారామ్ చౌదరి, కార్యదర్శి నేహన్ లాల్ చౌదరి, బాబులాల్, మున్నాలాల్, రామ్‌దేవ్, కూన రవీందర్‌గౌడ్, చిత్తారమ్మ ఆలయ కమిటీ చైర్మన్ అంతయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

పేద యువతులకు ప్రభుత్వ అండ

సూరారం: కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేద యువతల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటున్నాయని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని మారుతీనగర్, వెంకట్రామిరెడ్డినగర్, నెహ్రూనగర్, చెన్నారెడ్డినగర్, గురుమూర్తినగర్, సుమిత్రనగర్ లలో బుధవారం ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్‌లు 20 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద యువతులకు అండగా ఉంటోందని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు భాస్కర్‌రెడ్డి, ఖాదర్, చెరుకు లావణ్య, హన్మరెడ్డి, తిరుపతయ్య, లక్ష్మినాథ్, గణేశ్, పుష్పలత తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సుభాష్‌నగర్‌లోని ఆయిమాత ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

రోడ్డు బాగుచేయరూ..



దూలపల్లి పారిశ్రామికవాడలో ఫేజ్-5లో..

సుభాష్‌నగర్: దూలపల్లి పారిశ్రామికవాడలో గుంతల మయంగా మారిన రోడ్లతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లు మొత్తం అస్తవ్యస్తంగా మారాయి. ఈ రోడ్లలో వాహనాలు నడపాలంటే సాహసం చేయకతప్పదు. ప్రతియేటా లక్షల్లో పన్నులు చెల్లిస్తున్నా కనీసం మొరం పోయించిన దాఖలాలు లేవని పలు పరిశ్రమల యజమాన్యాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. జీడిమెట్ల, దూలపల్లి ప్రధాన రహదారి నుండి పారిశ్రామికవాడకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. ఇప్పటికైనా అధికారులు రోడ్డును బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

సెప్టెంబర్ 17ను విమోచన దినంగా ప్రకటించాలి

సుభాష్‌నగర్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏ ర్పడినా సెప్టెంబరు 17ను రా ష్ట్ర ప్రభు త్వం విమోచన దినంగా ప్రకటించకపోవడం దురదృష్టకరమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి అన్నారు. సెప్టెంబరు 17 ను విమోచన దినంగా ప్రకటించాలని కోరుతూ బుధవారం బీజేపీ నాయకులు సూరారంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు నటరాజ్‌గౌడ్, బక్క శంకర్‌రెడ్డి, లక్ష్మిపతిరాజు, రాజాగౌడ్, చండీ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



ఆర్ఐ సుధాకర్‌కు వినతి పత్రం అందిస్తున్న బీజేపీ నేతలు

విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎడ్యుకేషన్ టీమ్

జగద్గిరిగుట్ట: ట్రాఫిక్ ఎడ్యుకేషన్ టీమ్ ఆధ్వర్యంలో బుధవారం బౌరంపేటలోని క్రీక్ ప్లానెట్ హైస్కూల్‌లో విద్యార్థులకు ట్రాఫిక్ పాఠాలు చెప్పారు. రోడ్లపై ప్రయాణం చేసే సమయంలో పాదచారులు, వాహనదారులు పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. అదే విధంగా డ్రైవింగ్ సమంలో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, హెల్మెంట్ పెట్టుకోవడం, కారులో సీటు బెల్టు పెట్టుకోవడం తదితర అంశాలపై వివరించారు. విద్యార్థులతో పాటు స్కూల్ వ్యాన్ డ్రైవర్లకు సైతం ట్రాఫిక్ నిబంధలను వివరించారు. స్కూల్ వ్యాన్‌లు తీసుకువెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండి డ్రైవింగ్ చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా నడిపితే జరిగే ప్రమాదాలను వీడియో క్లిప్పింగ్‌ల ద్వారా చూపించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎడ్యుకేషన్ టీమ్ మెంబర్ నరేష్, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

నేడు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

సూరారం: కుత్బుల్లాపూర్‌లో గురువారం రూ. 64 లక్షలతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే వివేకానంద్ ఓ ప్రకటనలో తెలిపారు. రూ.29 లక్షలతో కుత్బుల్లాపూర్ ప్రధాన రోడ్డు విస్తరణ, ప్యాచ్‌వర్క్ పనులు, కుత్బుల్లాపూర్ పాత పంచాయతీ కార్యాలయ స్థలంలో రూ. 10 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకు స్థాపన, హరిజన బస్తీ, వేణుగోపాలస్వామి ఆలయం సమీపంలో రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన బోర్లు, స్టాటిక్ ట్యాంక్‌ల ప్రారంభం, గార్డెన్ బస్తీలో రూ.10 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు, మూడు గుళ్ల వద్ద రూ. 10 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్డు, పశువుల ఆస్పత్రి వద్ద కుత్బుల్లాపూర్‌కు బస్సు సర్వీసులను ప్రారంభిస్తామని వివరించారు.

కబడ్డీ అండర్-17 విజేత కొంపల్లి ఎస్‌పీఎస్ హైస్కూల్



జోనల్ లెవల్ కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థినులు వీరే..

కుత్బుల్లాపూర్: మేడ్చల్ జిల్లా జోనల్ లెవెల్ కబడ్డీ పోటీల్లో కొంపల్లి ఎస్. ప్రభాకర్ సంపతి హైస్కూల్ (ఎస్‌పీఎస్)జట్టు విజేతగా నిలిచింది. జిల్లా స్థాయిలో జరిగిన ఈ పోటీలు మేడ్చల్ జెడ్పీ హైస్కూల్ ఆవరణలో జరిగాయి. ఆడిన రెండు మ్యాచ్‌లలో ఎస్‌పీఎస్ బాలికలు జట్టు అండర్–17 కబడ్డీ విభాగంలో విజేతగా నిలిచింది. బుధవారం పాఠశాల ఆవరణలో విజేత జట్టును ఘనంగా సత్కరించారు. చైర్మన్ ఆరతి సంపతి, కరస్పాండెంట్ శైలేష్ సంపతి, డైరెక్టర్ దీపిక సంపతి, హెచ్‌ఎం శారద అభినందించిన వారిలో ఉన్నారు.

బస్ బేలలో తుమ్మ మొక్కలు!



జీడిమెట్ల డిపో వద్ద బస్ బేలో పెరిగిన పిచ్చి మొక్కలు

సూరారం: బస్‌బేలలో తుమ్మ మొక్కలు మొలిచి ప్రయాణికులకు ఆటంకంగా మారుతున్నాయి. జీడిమెట్ల బస్ డిపో వద్ద ఉన్న బస్ బే నిర్వహణ లోపించింది. దీంతో తుమ్మ, పిచ్చి మొక్కలు మొలిచాయి. ప్రయాణికులు డిపో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే తొలగించాలని కోరుతున్నారు.

కమిషనర్ ఆదేశాలు బేఖాతరు..



రాజీవ్‌గాంధీనగర్ నుంచి మెట్‌కానిగూడకు వెళ్లే దారిని తవ్వేసిన దృశ్యం

సూరారం: జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆదేశాలు కూడా అమలుకు నోచుకోవడం లేదు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరు నెలల పాటు రోడ్లు తవ్వకూడదని ఇటీవల కమిషనర్ జనార్ధన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. కానీ గాజులరామారం సర్కిల్‌లో అవేమీ పట్టించుకోవడం లేదు. రాజీవ్ గాంధీనగర్ నుంచి మెట్‌కానీగూడకు వెళ్లే ప్రధాన రహదారిని భూగర్భ డ్రైనేజీ లైన్ కోసం 20 రోజుల క్రితం తవ్వి అలాగే వదిలేశారు. ఇప్పటికైనా కమిషనర్ ఆదేశాలను అమలు పరిచి ఇటువంటి రోడ్ల తవ్వకాలకు సర్కిల్ అధికారులు ఫుల్‌స్టాప్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా సురేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు



మొక్కలు నాటుతున్న సురేష్‌రెడ్డి



జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నర్సింహారెడ్డి

సుభాష్‌నగర్: మాజీ కార్పొరేటర్, టీఆర్ఎస్ నేత గుడిమెట్ల సురేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సూరారం పార్టీ కార్యాలయంలో అభిమానుల సమక్షంలో సురేష్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణలతో పాటు అభిమానులు, స్నేహితులు కేక్‌లు తీసుకువచ్చి, శాలువతో సత్కరించారు. విర్గిన్ యాసిడ్స్ అండ్ సాల్వెంట్స్ ప్రై లిమిటెడ్ అధినేత పి.కేశవరెడ్డి, ఎ.సోమిరెడ్డి, జనప్రియ ప్రెసిడెంట్ ఎన్.నరేందర్‌రెడ్డి, జీఎస్ఆర్ యువసేన ప్రతినిధులు ఇన్నారెడ్డి, శివాజీ, విజయ్, తిరుపతి, డి.పి.కాలనీ టి.వి. రాజు, ఇ.చంద్రశేఖర్‌గౌడ్, స్నేహలత, క్రేన్ సరీ్వసెస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.వి.రమణారెడ్డి, మహిళా నేతలు సునీత, పద్మ, శ్యామల, లక్ష్మి, రాంబాబు, ప్రభాకర్, శోభమణి శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్లపైకి రసాయనాలు.. జనం ఉక్కిరిబిక్కిరి



రోడ్డుపై పారుతున్న రసాయన వ్యర్థాలు

సుభాష్‌నగర్: జీడిమెట్ల నుంచి దూలపల్లి పారిశ్రామిక వాడకు వెళ్లే దారిలో ఓ పరిశ్రమ యాజమాన్యం ఘన వ్యర్థాలను కుప్పలుగా పోసి వాటిని నీటితో శుభ్రం చేస్తుండడంతో రసాయనాలతో కూడిన నీరు రోడ్డుపైకి వస్తోంది. దీంతో బుధవారం మధ్యాహ్నం అక్కడ ఘాటైన వాసనలు వ్యాపించాయి. ఆ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో స్థానికులు సంబంధిత యజమానిని నిలదీయగా పండుగ వస్తున్న నేపథ్యంలో పరిశ్రమను శుభ్ర పరుస్తున్నామని బుకాయించాడు. రోడ్డుపై రసాయనాలు వదిలిన పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పగలే విద్యుత్ వెలుగులు!



చింతల్ శ్రీనివాస్‌నగర్‌లో..

సూరారం: ఒక వైపు సర్కిల్ అధికారులు కరెంట్ ఖర్చులు తగ్గించుకునేందుకు పాత వీధి దీపాల స్థానే కొత్తగా ఎల్ఈడీ బల్బులు బిగించినా.. సిబ్బంది నిర్లక్ష్యంతో కరెంట్ వృథా అవుతోంది. జీడిమెట్ల డివిజన్ శ్రీనివాస్‌నగర్‌లో మూడు రోజులుగా 24 గంటలూ దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. ఈ విషయమై స్థానికులు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. దీంతో అధికారుల తీరుపై ప్రజలు పెదవి విరస్తున్నారు.

కేవీపీఎస్ జెండా ఆవిష్కరణ



జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

జగద్గిరిగుట్ట: కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బాచుపల్లి మండలం రాజీవ్‌గృహకల్పలో బుధవారం జెండా ఆవిష్కరణ చేశారు. ఆగస్టు 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జాతీయ సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కేవీపీఎస్ అధ్యక్షుడు బాలు, మండల గౌరవాధ్యక్షుడు మల్లికార్జున్, స్వామి, ప్రసాద్, ప్రకాశ్ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

జగద్గిరిగుట్ట: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కార్పొరేటర్ జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్యనగర్, సీసాల బస్తీ, మగ్దూమ్ నగర్, సోమయ్యనగర్, శివనగర్, రింగ్ బస్తీల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బుధవారం స్కూల్ యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ జగన్ హాజరై విద్యార్థులకు దుస్తులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. కేజీ టు పీజీ విద్య కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. గణేశ్, మహేందర్, పాపులుగౌడ్, ఇందిరగౌడ్, సువర్ణ, నాయకులు మహంకాళి పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం.. ప్రజల ఇబ్బందులు



రాజీవ్‌గాంధీనగర్‌లో...

సూరారం: అభివృద్ధి పనులపై అధికారుల నిఘా కొరవడడంతో కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. సూరారం డివిజన్ రాజీవ్‌గాంధీనగర్‌లో ఇటీవల భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేశారు. అయితే ప్యాచ్ వర్క్‌లకు రూ. 24 లక్షలు మంజూరు కాగా సదరు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ వారం రోజుల క్రితం రోడ్డును తవ్వి కంకర పోసి ఆపై కనిపించకుండా పోయాడు. దీంతో ఇళ్ల ముందే రోడ్డు అధ్వానంగా మారడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. తమ వాహనాలను రోడ్లపైనే నిలపాల్సి వస్తోందని, అత్యవసర సమయాల్లో ఆటోలు, ఇతర వాహనాలు రాలేని పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. తక్షణం మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి



బాధిత కుటుంబీకులకు సహాయం అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

సూరారం: ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సెంట్రింగ్ అసోసియేషన్ ముందుకు రావడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఇటీవల వెంకట్రావ్ అనే సెంట్రింగ్ కాంట్రాక్టర్ అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉంది. ఈ విషయం తెలుసుకున్న సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చాంద్‌పాషా పలువురి వద్ద విరాళాలు సేకరించి రూ.25 వేల నగదును బుధవారం షాపూర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మక్బూల్, పద్మారావ్ సాగర్, కుమ్మరి నర్సింహులు ఉన్నారు.

ల్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



యాదగిరిని సన్మానిస్తున్న స్కూల్ యాజమాన్యం

సూరారం: పాఠశాలల్లో ఏర్పాటు చేసే ల్యాబ్‌లను విద్యార్థులు ఉపయోగించుకుని తమ మేథస్సుకు పదును పెట్టాలని మేడ్చల్ జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి అన్నారు. పద్మానగర్ ఫేజ్–2 లో ఉన్న నిర్భయ హైస్కూల్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన మ్యాథ్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్, బయాలజీ ల్యాబ్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం యాదగిరిని సన్మానించింది. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ విజయలక్ష్మి, పవన్‌కుమార్, గురుమూర్తి, మధుకుమార్, మహిపాల్‌రెడ్డి, బాల్‌రాజు పాల్గొన్నారు.

సాక్షి ఉప్పల్

హైదరాబాద్

గురువారం । ఆగస్టు । 24 । 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

ఉప్పల్: 97053 48172, ఏఎస్‌రావునగర్: 99511 36595
కాప్రా: 97053 47198, బోడుప్పల్: 97053 47203
రామంతాపూర్: 90102 00203, నాచారం: 97054 44097
కుషాయిగూడ: 98482 67088, మల్లాపూర్: 90100 15503
హబ్సిగూడ: 9849460939, మేడిపల్లి: 90100 15963

న్యూస్ బాక్స్

మట్టి విగ్రహాల పంపిణీ



విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య

కుషాయిగూడ: పర్యావరణ పరిరక్షణకై జీహెచ్ఎంసీ అందజేసిన వినాయక మట్టి విగ్రహాలను బుధవారం కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య వార్డు కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రవీణ్ కరిపె, భాగ్యమ్మ, కృష్ణవేణి, అలివేలు మంగ, పోచయ్య, యాదగిరి, సుశీల్ పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఎస్సైలు అశోక్, చంద్రశేఖర్‌లు హాజరై విగ్రహాలను అందజేశారు. కార్యక్రమంలో సత్యప్రసాద్, సతీష్, విశాల్ పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కుషాయిగూడ: దేశంలో పెరిగిపోతున్న అవినీతీ, ఉగ్రవాదం, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా బుధవారం ఈసీఐఎల్‌లోని శ్రీ చైతన్య టెక్నోస్కూల్ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్‌ప్రభు మాట్లాడుతూ.. దేశంలో చోటుచేసుకుంటున్న సంఘవిద్రోహ చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీన్ యాదగిరిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఉషా పాల్గొన్నారు.

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న శ్రీదేవి

కుషాయిగూడ: యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని ఆల్ యాదవ్ ఉమెన్ ఫ్రంట్ కన్వీనర్ బొంతు శ్రీదేవి పిలుపునిచ్చారు. బుధవారం ఈసీఓఏ భవనంలో ఆల్ యాదవ్ ఉమెన్ ఫ్రంట్ ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఆమె హాజరై విగ్రహాలను అందజేశారు. వార్డు కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, లక్ష్మినారాయణ, యాదవసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

పెరిగిన వినాయక విగ్రహాల ధరలు

- ముడిసరుకు ధర పెరగడంతో..
- వెనుకాముందాడుతున్న కొనుగోలు దారులు

ఉప్పల్: లక్షలాది రూపాయల పెట్టుబడి పెట్టి అందమైన విగ్రహాలను తయారుచేస్తే కొనుగోలుదారులు లేక విక్రయదారులు, విక్రేతలు తల్లడిల్లుతున్నారు. ముడిసరుకు రేట్లు 50 శాతం పెరగడంతో విగ్రహాల ధరలు పెరిగిపోయాయి. గత సంవత్సరంలో పోలిస్తే ఈ ఏడాది 30 శాతం అధికంగా రేట్లు ఉండటంతో విగ్రహాలను కొనుగోలు చేయడానికి మండప నిర్వాహకులు వెనుకాముందాడుతున్నారు. గత నాలుగు రోజులుగా ఉప్పల్ నుంచి నాగోల్ రహదారికి ఇరువైపులా పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను అమ్మకానికి ఉంచారు. రెండు ఫీట్ల ఎత్తు నుంచి మొదలుకొని 12 ఫీట్ల ఎత్తు వరకు విగ్రహాలు అందుబాటులో ఉన్నాయి. గతేడాది 3 ఫీట్ల విగ్రహం రూ.2వేల నుంచి రూ.2,500 వరకు ధర పలకగా ఈ సంవత్సరం అదే విగ్రహం రూ.5 వేల వరకు విక్రయానికి ఉంచారు. 12 ఫీట్ల విగ్రహం రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నాయి. విగ్రహాల ధరలు గత సంవత్సరానికి ఈ సంవత్సనానికి భారీగా తేడా ఉండటంతో గత మూడు రోజులుగా మండప నిర్వాహకులు, భక్తులు వచ్చి చూసి పోతున్నారే కానీ కొనుగోలు చేయడం లేదని నిర్వాహకులు బోరుమంటున్నారు. ఇప్పటివరకు 10శాతం విగ్రహాలు కూడా విక్రయించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 100 కుటుంబాలు ఇక్కడ దుకాణాలు ఏర్పాటుచేసుకొని విగ్రహాలను విక్రయించడానికి పెట్టారు. దాదాపు 20 వేల వరకు విగ్రహాలు నాగోల్ రోడ్డులో కొలువైనట్లు విక్రేతలు తెలిపారు. ఈ రెండు రోజులు కీలకమని సాధ్యమైనంతవరకు తక్కువ మార్జిన్ చూసుకొని ఉన్నంతవరకు అమ్ముకొని వెళ్లిపోతామంటూ విగ్రహ తయారీదారులు చెబుతున్నారు.



ఉప్పల్ నుంచి నాగోల్ రోడ్డులో కొలువైన గణనాథులు

పైసల దెబ్బ బాగా పడింది



గత సంవత్సరానికి..ఈ సంవత్సరానికి పోలిస్తే ముడిసరుకు ధరలు పెరగడంతో విగ్రహాల ధరలు పెంచవల్సి వచ్చింది. లేకపోతే గిట్టుబాటు అవడంలేదు. వచ్చి చూసి పోతున్నారు. సగం ధరకే అడుగుతున్నారు. ఏమీ చేయాలో తోయడం లేదు. రోజుకు 15 మంది కుటుంబ సభ్యులం నెలల తరబడి కష్టపడ్డాం. ఈ రెండు రోజుల్లో అయ్యే వ్యాపారమే తమ జీవితాలను మార్చేస్తుంది.

–కిరణ్, విగ్రహాల విక్రేత

సమన్వయంతో పనిచేయాలి

కుషాయిగూడ: వినాయక ఉత్సవాల నేపథ్యంలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని రాచకొండ సీపీ సందీప్ శాండిల్య అన్నారు. బుధవారం ఆయన కాప్రా సర్కిల్ డీసీ పంకజ, వివిధ విభాగాల అధికారులతో కలిసి చర్లపల్లి చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. స్థానిక నేతలు, యువజన సంఘాలు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు ఉత్సవాల విజయవంతానికి సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ సీపీ తరుణ్‌జోషి, మల్కాజిగిరి డీసీపీ ఉమామహేశ్వరశర్మ, కుషాయిగూడ ఏసీపీ సయ్యద్ రఫీక్, ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, వివిధ శాఖల బాధ్యులు బాలకృష్ణ, రవీందర్, స్థానిక నేతలు రుద్రగోని రాంచందర్‌గౌడ్, జౌండ్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న సందీప్ శాండిల్య

ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే



ఫ్రెషర్స్‌డేలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభాకర్

రామంతాపూర్: రామంతాపూర్ షిప్స్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే ను బుధవారం లింగారెడ్డి గార్డెన్‌లో ఉత్సాహంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ..విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ఒక ధ్యేయాన్ని ఏర్పర్చుకొని అది నెరవేరడానికి క్రమశిక్షణతో కష్టపడాలన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించి ఆహుతులను ఆకట్టుకున్నారు. కళాశాల ఛైర్మన్ శ్రీనివాస్‌రావు, డైరెక్టర్ దుర్గాప్రసాద్, ప్రిన్సిపల్ రాజిరెడ్డితో పాటు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి



ఏఎస్‌రావునగర్: గణేష్ ఉత్సవాల సందర్భంగా నవరాత్రుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ తూర్పు జోనల్ కమిషనర్ (జెడ్‌సీ) గంగాధర్‌రెడ్డి సూచించారు. బుధవారం కాప్రా సర్కిల్ కార్యాయలంలో డిప్యూటీ కమిషనర్ పంకజ అధ్యక్షతన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జెడ్‌సీ సమీక్ష నిర్వహించారు. చెరువుల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని, ప్రతి అధికారి ఫోన్ కాల్‌కు అందుబాటులో ఉండాలని కోరారు. నీటి పారుదల శాఖ ఎస్‌ఈ శేఖర్, సర్కిల్ ఈఈ కోటేశ్వర్‌రావు, డీఈ కేపీ బాలకృష్ణ, డీఈఈ మాతృనాయక్, ఏఎంఅండ్‌హెచ్ఓ మంజులవాణి, ఏసీపీ సంతోష్‌కుమార్, నీటిపారుదల శాఖ (క్రేన్స్) డీఈఈ వినోద్‌కుమార్, డీఈఈ వెంకటప్రసిద, ఎలక్ట్రికల్ డీఈ రవీందర్, ఎంటమాలజీ ఏఈ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచితంగా మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ



ఏఎస్‌రావునగర్: మహేష్‌నగర్‌లోని ఏఎస్‌రావునగర్ వార్డు కార్యాలయంలో గురువారం ఉదయం 9.30 గంటలకు మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు కార్పొరేటర్ పజ్జూరి పావనిరెడ్డి తెలిపారు.

ఏఎస్‌రావునగర్ సొసైటీ కార్యాలయంలో..

ఏఎస్‌రావునగర్ సొసైటీ కార్యాలయంలో గురువారం ఉదయం మట్టి విగ్రహాలను ఉదయం 10 గంటల నుంచి పంపిణీ చేయనున్నట్లు కేసీసీ అధ్యక్షులు ఎన్. సంజీవరెడ్డి తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఎస్‌వి.రఘు బుక్క అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.

ఉచితంగా వినాయక విగ్రహాల పంపిణీ

బోడుప్పల్: బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని కాలనీ ప్రజలకు ఉచితంగా వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఆర్. ఉపేందర్ రెడ్డి వెల్లడించారు. హిందూ సంప్రదాయం ప్రకారం మట్టి వినాయకులనే పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడదామని పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయకులను ఉచితంగా అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

27న ఉచిత కంటి వైద్య శిబిరం

మల్లాపూర్: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మల్లాపూర్ ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ వెంకటేష్ ఓ ప్రకటనలో తెలిపారు. అవసరమైన వారికి పరీక్షల అనంతరం మందులు, అద్దాలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అవకాశాన్ని మల్లాపూర్ వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్: 8555974933, 9494987372లలో సంప్రదించాలన్నారు.

రోగాలు రాకుండా జాగ్రత్తలు

మల్లాపూర్: దోమల నివారణ, వాటి ద్వారా వ్యాపించే మలేరియా, చికెన్‌గున్యా, ఫైలేరియా వంటి వ్యాధులపై బుధవారం మల్లాపూర్ ఆరోగ్య పట్టణ కేంద్రంలో ఎంటమాలజీ సూపర్‌వైజర్ కనకరాజు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీవాసులు శశికళ తదితరులు పాల్గొన్నారు.

(శశికళ, మల్లాపూర్ డివిజన్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)





గాయత్రీహిల్స్ నూతన కమిటీ ఎన్నిక

బోడుప్పల్: బోడుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని గాయత్రి హిల్స్ కాలనీ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సుభాష్, కోశాధికారిగా రామకృష్ణ ఎన్నికయ్యారు. అనంతరం మండల జెడ్పీటీసీ సభ్యులు మంద సంజీవ్ రెడ్డిని కలిసి సన్మానించి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఉట్కూరి శారద కిషన్‌చారి పాల్గొన్నారు.

పబ్లిక్ డిమాండ్

మట్టి విగ్రహాలను తీసుకెళ్లండి





బోడుప్పల్: బోడుప్పల్ సంఘమిత్ర వాకింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మట్టి వినాయకులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆ సంఘం సభ్యులు సూర్యనారాయణ తెలిపారు. కేవలం మట్టితో చేసిన విగ్రహాలను అంబేద్కర్ విగ్రహం వద్ద పంపిణీ చేస్తామని ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

– సూర్యనారాయణ, శ్రీసాయినగర్‌కాలనీవాసి

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

ట్రాన్స్'టెర్రర్'





రామంతాపూర్: రామంతాపూర్ శ్రీనివాసపురం వీధి నెంబర్-4లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. ట్రాన్స్‌ఫార్మర్‌కు ఉన్న వైర్లు నేలకుతాకి ఉండటంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో చిన్నారులు ఆడుకుంటారని, ప్రమాదం జరగక ముందే అధికారులు మేల్కొని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

– గాదే సత్యనారాయణ, శ్రీనివాసపురం

(రామంతాపూర్ డివిజన్ వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

రాకపోకలకు కష్టం





బోడుప్పల్: పీర్జాదిగూడ పురపాలక సంఘం పరిధిలోని బుద్ధానగర్ మెయిన్ రోడ్డులో డ్రైనేజీ కాల్వపై ఉన్న పైకప్పు తొలగించడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉప్పల్ డిపో నుంచి వరంగల్ హైవే రోడ్డు పక్కను ఓపెన్ డ్రైనేజీ ఉంది. దానికి పైకప్పు వేసి ఉండేది. ఇటీవల మరమ్మతుల నిమిత్తం దాన్ని తొలగించారు. ప్రస్తుతం ఓపెన్‌గా వదిలివేయడంతో రోడ్డు పక్కన ఉన్న షాపుల యజమానులకు, ఆ పక్కన కాలనీవాసులకు రాకపోకలు సాగించడం కష్టంగా ఉంది. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు.

– వెంకట్‌రెడ్డి, బోడుప్పల్ వాసి

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.

వివరాలకు 97053 48172 నంబర్‌లో సంప్రదించండి.


'మేడిపల్లి వీఆర్వో పై చర్యలేవి'

మేడిపల్లి: మండల పరిధిలోని సర్వే నంబర్ 103లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతం చేస్తున్న వ్యక్తులకు వత్తాసు పలుకుతున్న మేడిపల్లి వీఆర్వో కుమార్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఫీర్జాదీగూడ మున్సిపల్ టీడీపీ అధ్యక్షుడు కూతాడి నర్సింహ డిమాండ్ చేశారు. బుధవారం మేడిపల్లిలోని మాట్లాడుతూ..వీఆర్వో కుమార్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడిపల్లి తహశీల్దార్, మల్కాజిగిరి ఆర్డీవో తో పాటు మేడ్చల్ కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి నెల రోజులవుతున్నా అతనిపై ఇప్పటీ వరకు చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు.

ఈ విషయమై ఎమ్మార్వోను మేడిపల్లి ఎమ్మార్వో సంతోష్ లాల్‌ను వివరణ కోరగా..

వీఆర్వో కుమార్ పై ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని. విచారణ జరిపి తదుపరి చర్యల గురించి ఉన్నత అధికారులకు నివేదిక అందజేస్తామన్నారు.

విద్యార్థి అదృశ్యం


ఆదీల్ (ఫైల్)

కుషాయిగూడ: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ విద్యార్థి కనిపించకుండా పోయిన సంఘటన బుధవారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..మౌలాలి, వెంకటేశ్వరనగర్ కాలనీకి చెందిన ఎం,డీ. ఆదీల్ (13) స్థానిక మధర్‌తేరిస్సా పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. బుధవారం ఉదయం 8 గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిన ఆదీల్ తిరిగి రాలేదు. దీంతో తండ్రి ఇబ్రహిం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

'వినాయక మండపం కూల్చివేత హేయమైన చర్య'

మేడిపల్లి: సాయిఐశ్వర్య రెసిడెన్సీ కాలనీలోని పార్కు స్థలంలో వినాయక మండపాన్ని నిర్మించుకోగా మంగళవారం అర్ధరాత్రి కొంత మంది మండపాన్ని ధ్వంసం చేశారని, ఇలాంటి పనులు మానుకోవాలని సాయి ఐశ్వర్య కాలనీ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ సంఘటనను కాలనీ హిందూలు, నాయకులు తీవ్రంగా ఖండించారు. రాజు, చిత్తరంజన్‌రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, నర్సయ్యగౌడ్, పవన్‌రెడ్డి, బాబురాజు, రాజమణి, గీత, మారెమ్మ, కిష్టమ్మ, వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్ల పంపిణీ

మల్లాపూర్: మల్లాపూర్ దుర్గానగర్‌కు చెందిన సామాజికవేత్త పొన్నాల రాజు జన్మదిన వేడుకలను దుర్గానగర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. హెచ్‌ఆర్ మోహన్, హన్మంతు, బాలరాజు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంకులో కస్టమర్ డే

కుషాయిగూడ: హెచ్‌బీకాలనీలోని ఇండియన్ బ్యాంకులో బుధవారం 23వ కస్టమర్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రవి కష్టమర్లకు బ్యాంకు సేవలను వివరించారు. ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజ్ లేకుండా హోం లోన్స్, అతి తక్కువ వడ్డీకి వాహన, బంగారు ఆభరణాలపై రుణాలపై అవగాహన కల్పించారు. అసిస్టెంట్ మేనేజర్ రామ్మోహన శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

బోడుప్పల్: బోడుప్పల్, ఫీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ జగన్నాథ్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్‌లోని శ్రీ పద్మావతి తిరుమల గార్డెన్‌లో బుధవారం వినాయక మండపాల నిర్వాహకుల నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బలవంతంగా వినాయక చందాలను వసూలు చేయొద్దని, పోలీసులు అనుమతులు లేకుండా వినాయక మండపాలను పెట్టొద్దని సూచించారు.

గ్రంథాలయం ప్రారంభం

ఏఎస్‌రావునగర్: కమలానగర్‌లో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి గ్రంథాలయాన్ని ప్రారంభించారు. రామారావు, మల్లయ్య, డీఎస్. నాయుడు, ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, విశ్వం, రమాదేవి,మణిపాల్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన క్రీడాపోటీలు

కుషాయిగూడ: మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కుషాయిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు రోజులగా జరుగుతున్న కాప్రా, కీసర జోనల్‌స్థాయి క్రీడాపోటీలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో గెలుపొందిన జట్లను అభినందిచారు. గెలుపొందిన జట్లు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటాయని నిర్వాహకులు రమేష్ రెడ్డి తెలిపారు.

కుల వృత్తుల్లో ఉపాధికి ప్రాధాన్యం

ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్


ధోబీఘాట్‌ను పరిశీలిస్తున్న తాడూరి శ్రీనివాస్

రామంతాపూర్: రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కుల వృత్తుల్లో శిక్షణ ఉపాధి కల్పించడానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం రామంతాపూర్‌లోని ధోబీ ఘాట్ ఆధునీకరణకు కార్పొరేటర్ గంధం జ్యోత్స్నతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రజకులకు ఆధునిక మెకానైజ్డ్ లాండ్రీ మిషన్‌లతో పాటు విరివిగా రుణాలు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. విశ్వకర్మీయులకు, నాయీ బ్రాహ్మణులతో పాటు వివిధ ఎంబీసీలకు ఉపాధి శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. కార్పొరేటర్లు గోపు సరస్వతి, మేకల అనలారెడ్డి, టీఆర్ఎస్ నేతలు నాగేశ్వర్‌రావు, సదానంద్, హన్మంత్‌రెడ్డి, రజక సంఘంనేతలు పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో..

ఉప్పల్: కార్పొరేటర్ గోపు సరస్వతి విజ్ఞప్తి మేరకు బుధవారం ఎంబీసీ చైర్మన్ తాడురి శ్రీనివాస్ రజక ఫెడరేషన్ ఇన్‌చార్జి చంద్రశేఖర్‌లు స్థానిక ధోబీఘాట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా చిలుకానగర్‌లోని రజకులకు ఆధునిక సాంకేతికతో కూడిన లాండ్రీలు ఇవ్వాలని అదేవిధంగా వారి వృత్తిని అభివృద్ధి చేసుకోవడానికి విరివిగా రుణాలు అందజేయాలని ఆమె ఎంబీసీ చైర్మన్‌ను కోరారు. అందుకు ఆయన స్పందిస్తూ త్వరలో ఎంబీసీల సంక్షేమానికి, ఉపాధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రజక సంఘం నాయకులతో పాటు ఉప్పల్ కార్పొరేటర్ మేకల అనలారెడ్డి, గోపు సదానంద్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

స్పందించిన అధికారులు


చిలుకానగర్ నుంచి నాచారం పారిశ్రామిక వాడ రోడ్డును పునరుద్ధరిస్తున్న దృశ్యం (నేడు)


నరకాన్ని తలిపిస్తున్న రోడ్డు (నాడు)

సాక్షి ఎఫెక్ట్..

చిలుకానగర్ నుంచి నాచారం రోడ్డును వేయిస్తున్న ఐలా అధికారులు

ఉప్పల్: 'ఈ దురావస్త ఇంకెన్నాళ్లు'... నరకాన్ని తలపిస్తున్న చిలుకానగర్ టు నాచారం రోడ్డు అనే శీర్షికన ఉప్పల్ జోన్‌లో గత నెల 5న 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఎట్టకేలకు నాచారం ఐలా అధికారులు స్పందించారు. కథనం వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఐలా మేనేజర్ స్వప్న సిబ్బందితో సంఘటన స్థలానికి వచ్చి రోడ్డును పరిశీలించారు. స్థానికులు కొందరు అధికారిరాకను తెలుసుకొని రోడ్డుతో వారు పడే బాధలను విన్నవించారు. దీంతో స్పందించిన మేనేజర్ స్వప్న అక్కడికక్కడే ఎస్టిమేషన్‌లు తయారుచేసి ఉన్నతాధికారులకు పంపించారు. గత వారం రోజుల నుంచి రోడ్డు పునరుద్ధరణ కార్యక్రమం కొనసాగుతోంది. దీంతో స్థానికులు ఐలా అధికారులతో పాటు 'సాక్షి' దినపత్రికకు ధన్యవాదాలు తెలిపారు.

అభివృద్ధికి చిరునామా బీజేపీయే



రామంతాపూర్: దేశంలో బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు అభివృద్ధిలో ముందుకు పోతున్నాయని అభివృద్ధికి చిరునామా బీజేపీయేనని ఎమ్మెల్యే ప్రభాకర్ అన్నారు. బుధవారం రామంతాపూర్ నెహ్రూనగర్ క్యాంపు కార్యాలయంలో హబ్సిగూడ డివిజన్ బీజేపీ యువమోర్చా ప్రధాన కార్యదర్శి నియమితులైన గోరేటి రఘుగౌడ్‌ను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉప్పల్ నియోజకవర్గంలో ఇప్పటికీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడమే కాకుండా రికార్డు స్థాయిలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా వివిధ ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకున్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఇప్పించడం జరిగిందన్నారు. శ్రీనివాసచారి, రవీందర్, శేఖర్‌గౌడ్, వెంకటేష్ గుప్తా, దాసు, నర్సింగ్, లింగయ్య, ఏవీచారి, సోమయ్యగౌడ్ పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి సరికొత్త బజాజ్ సీటీ-100 విడుదల


బజాజ్ సీటీ-100ను విడుదల చేస్తున్న కెనరా బ్యాంకు మేనేజర్

ఉప్పల్: ఎలక్ట్రిక్ స్టాటప్ కలిగిన సరికొత్త బజాజ్ సీటీ–100ను బుధవారం మార్కెట్‌లోకి విడుదల చేసినట్లు మేనేజర్ రవిచందర్ తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ శాఖ షోరూమ్‌లో ఈ వాహనాన్ని కెనరా బ్యాంకు మేనేజర్ ఏవీఎస్.విశ్వనాథ్ మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యంత ప్రజాదారణ, నమ్మకమైన బైకు మార్కెట్‌లోకి రావడం అభినందనీయమన్నారు.

గంజాయి విక్రేత అరెస్టు


గంజాయి విక్రేతను పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

ఉప్పల్: గుట్టుగా గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం..అరవిందనగర్ ప్రాంతానికి చెందిన ఉదయ్‌రాజ్ (26) రామంతాపూర్ సాయికృష్ణనగర్ కాలనీలో పొట్లాటు కట్టి గంజాయిని విక్రయిస్తున్నాడు. వీటితో పాటు గంజాయి చెట్లను విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతనిపై నిఘా పెట్టి బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 310 గ్రాముల గంజాయి, 210 గ్రాముల చెట్లు, రూ. 3100 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి రిమాండ్

బోడుప్పల్: అదనపు కట్నం కోసం వేధిస్తున్న ఓ వ్యక్తిని బుధవారం మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం..పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని బుద్ధానగర్‌లో నివసించే సతీష్ (32)కు కరీంనగర్‌కు చెందిన కవిత (28) తో మార్చి 2017న వివాహం జరిగింది. వివాహం అయిన కొద్ది కాలం నుంచి అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడు. దీంతో కవిత మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా విచారణ అనంతరం పోలీసులు బుధవారం సతీష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

కాప్రా చెరువును సందర్శించిన సైబారాబాద్ సీపీ



ఏఎస్‌రావునగర్: గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని శాంతి భద్రతల విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేసేందుకు బుధవారం సైబారాబాద్ సీపీ, రాచకొండ ఇన్‌చార్జి సందీప్ శాండిల్యా కాప్రా చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి, సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పంకజ, కుషాయిగూడ ఏసీపీ సయ్యద్ రఫీక్, సీఐ చంద్రశేఖర్, ట్రాఫిక్ సీఐ ప్రభాకర్‌రెడ్డి, భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.